RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:201 హైదరాబాద్, మంగళవారం, 11 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీం సీరియస్..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ప్రజా ప్రతినిధుల కేసుల విచారణ వేగవంతంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. కొన్ని రాష్ట్రాలలో ఇంకా ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయకపోవడంపైనా అసహనాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేసిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను మార్చి4కు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వాజ్యాన్ని అనుమతించి సుప్రీం కోర్టు ఈరోజు (సోమవారం) విచారణ చేపట్టింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్‌మోహన్‌ల



ధర్మాసనం విచారణ జరిగింది.

అమికస్‌క్యూరీ విజయ్ అన్సారియా దాఖలు చేసిన స్టేటస్ నివేదికను ధర్మాసనం పరిశీలించింది. తన నివేదికలో పేర్కొన్న అనేక విషయాలను కోర్టుకు అమికస్‌క్యూరీ నివేదించింది. “42 మంది ప్రస్తుత లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. కొన్ని చోట్ల 30 ఏళ్ల నుంచి ప్రజా ప్రతినిధులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దేశంలో చాలా రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధుల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఇప్పటికీ లేవు. మిగిలిన కేసులతో కలిపి విచారణ చేస్తున్నారు తప్ప... ప్రాధాన్యత కూడా ఇవ్వడం లేదు. దేశంలో ప్రజా ప్రతినిధుల కేసులు పెండింగ్‌లో ఉండటానికి ప్రత్యేకంగా విచారించే కోర్టులు లేకపోవడం ఒకటి. నిందితులుగా ఉన్న వారు ఏళ్ల తరబడి కోర్టుల్లో విచారణకు హాజరుకావడం లేదు.. ఇది మరో కారణం. సాక్షులకు ఏళ్ల తరబడి సమన్లు జారీ చేయడం లేదు, మరొకొన్ని అందించకపోవడం మరో కారణం. దేశంలో దాదాపు అన్ని చోట్ల ఇదే రకమైన పరిస్థితి ఉంది. ఢిల్లీ లాంటి చోట్ల ప్రత్యేక కోర్టులు ఈ కేసులు విచారిస్తున్నా.... చాలా రాష్ట్రాల్లో పరిస్థితి భిన్నంగా ఉందని” అమికస్‌క్యూరీ తెలిపారు.

హైకోర్టులకు ఈ కేసుల వివరాలపై నివేదిక కోరినా... సరిగా స్పందించక పోవడంతో అందుబాటులోకి వచ్చిన వివరాలతో నివేదిక అందించినట్లు అమికస్‌క్యూరీ పేర్కొన్నారు. క్రిమినల్ కేసులు ఉంటే 4వ తరగతి ఉద్యోగిగా అనర్హులు అవుతారని కానీ ప్రజా ప్రతినిధులుగా ఎలా అని ధర్మాసనం ప్రశ్నించింది. చాలా మంది ప్రజాప్రతినిధులపై డ్రగ్స్, ఆహార కల్తీ, కిడ్నాప్ కేసులు కూడా ఉన్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది వికాస్ సింగ్.. కోర్టుకు చెప్పారు. అలాంటి వారు ప్రజాప్రతినిధులుగా ఉండటానికి వీల్లేదని ప్రజాప్రాతినిధ్య చట్టం స్పష్టంగా చెపుతోందన్నారు. 46, 47 మంది ఎంపీలపై కిడ్నాప్ కేసులు కూడా ఉన్నాయని లాయర్ వికాస్ సింగ్ తెలిపారు. ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నేర చరిత్ర ఉన్న వారిని తమ కార్యవర్గంలో (ఆఫీస్ బేరర్‌గా కూడా) ఉంచకుండా ఈసీ నిబంధనలు విధించాలని అమికస్‌క్యూరీ కోరారు. ఇందుకు సంబంధించి ఈసీ మార్గదర్శకాలు ఉన్నాయని... వాటిని వెంటనే అమల్లోకి తీసుకురావాలని అమికస్‌క్యూరీ అన్నారు. అలా చేస్తే రాజకీయ పార్టీలను రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రించినట్లు అవుతుందని... అమలు చేయడంలో కొన్ని సమస్యలు వస్తాయి కదా అని జస్టిస్ మన్మోహన్ ప్రశ్నించారు.

నేర చరిత్ర గల వారిని నియంత్రించాలి అంటే ఇలాంటి నిబంధనలు కఠినంగా అమలు చేయాలని పలువురు న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ఆఫీస్ బేరర్స్‌పై కూడా నియంత్రణ విధిస్తేనే కోర్టు తీర్పులపై ప్రజలకు గట్టి నమ్మకం ఏర్పడుతుందని న్యాయవాదులు చెప్పుకొచ్చారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను పలు హైకోర్టుల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదులు వివరించారు. కొన్ని కేసుల్లో 200 మంది వరకు సాక్షులు ఉన్నారని... ఒకవేళ నిందితుడు ఎంపీనో, ఎమ్మెల్యేనో అయితే ఒకరే సాక్షి అవుతున్నారని సుప్రీం న్యాయస్థానానికి న్యాయవాదులు తెలిపారు. దోషిగా తేలిన వ్యక్తి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి ఆఫీస్ బేరర్‌గా ఉండగలరా అనేది ప్రశ్న అని ఒక న్యాయవాది అన్నారు. . ఇవాళ చట్టం ప్రకారం వారు హత్య చేయవచ్చు.... కానీ అతను జాతీయ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి ఛైర్మన్‌గా ఉండవచ్చా అనేది కీలకంగా పరిగణించాల్సిన అంశం అన్నారు న్యాయవాది.

ప్రతిఒక్కరి వాదనను తాము పరిగణనలోకి తీసుకుంటామని ఒక న్యాయవాది లేవనెత్తిన్న అభ్యంతరాన్ని ధర్మాసనం తోసిపుచ్చింది. అన్ని రాష్ట్రాల, కేంద్ర ప్రభుత్వ వాదనలు కూడా వినాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. పీఎంఎల్ఎ, ఎన్ఐఎ కేసులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులపై కేసులు కూడా ఆలస్యం చేస్తున్నారని మరో న్యాయవాది.. కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అందరి వాదనలు పరిగణనలోకి తీసుకోవడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ ఆ కారణంగా ఈ వ్యవహారంలో తుది తీర్పు ఆలస్యం కాకుండా ఉండాలన్నదే తమ లక్ష్యం అని పిటిషనర్ తరపు న్యాయవాది వికాస్ సింగ్ తెలిపారు. పోక్సో కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఉన్నాయని.. కానీ ఎంపీ, ఎమ్మెల్యేలపై కొన్ని ఉండటంతో అవి ప్రజాప్రతినిధుల కోర్టుకు వెళుతున్నాయని సుప్రీంకోర్టు దృష్టికి మరో న్యాయవాది తీసుకొచ్చారు. అందరి వాదనల అనంతరం జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌ల ధర్మాసనం మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు.

## కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికకు వెల్లువెత్తిన నామినేషన్లు

కరీంనగర్, ఫిబ్రవరి 10: నేటితో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటి వరకు 60కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ రోజు సాయంత్రంతో నామినేషన్ల దాఖల గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో దాఖలైన నామినేషన్లను మంగళవారం పరిశీలించనున్నారు.




అయితే ఈ నామినేషన్లు ఉప సంహరించుకోనే గడువు 13వ తేదీతో ముగియనుంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను మార్చి 8వ తేదీలోగా పూర్తి చేస్తారు.

తెలుగు రాష్ట్రాల్లో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు గడువు నేటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ, నల్లగొండ - ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీకి ఇప్పటి వరకు మొత్తం 85 నామినేషన్లు దాఖలైనాయి.

ఇక వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకు 17 మంది 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డితోపాటు బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, టీజేఏసీ అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్‌ను వేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉండడం గమనార్హం.

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ రెండు రాష్ట్రాల్లో మూడు, మూడు చొప్పున మొత్తం 6 ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది మార్చి 29వ తేదీన ఈ ఆరు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నిలకు అనివార్యమైనాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ముమ్మరం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి.

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10: హైదరాబాద్ మహానగరంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద రహదారి విస్తరణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో తన ఇంటి స్థలం సేకరణపై పునరాలోచన చేయాలని ప్రభుత్వాధికారులను టాలీవుడ్ ప్రముఖ హీరో అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి కోరారు. అందులోభాగంగా సోమవారం గ్రీన్ లాండ్స్‌లోని మహాత్మ జ్యోతి రావు పూలే భవనంలో నిర్వహిస్తున్నప్రజావాణికి ఆయన ఫిర్యాదు చేశారు.

ఈ రహదారి విస్తరణలో భాగంగా తన ప్లాట్‌లో ఓ వైపు 20 అడుగులు, మరో వైపు 36 అడుగుల భూమి సేకరించే అంశంపై వివరణ ఇవ్వాలంటూ అధికారులను ఆయన కోరారు.



కేబీఆర్ పార్క్ చుట్టూ జంక్షన్ల అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతంలో కీలక నిర్ణయం తీసుకొంది. అందుకోసం రూ. 1,100 కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే.

హైదరాబాద్ మహానగరంలోని రహదారులన్నీ నిత్యం ట్రాఫిక్‌తో సతమతమవుతోన్నాయి. ఈ ట్రాఫిక్ కష్టాలను తొలగించేందుకు నగరంలోని వివిధ కీలక ప్రాంతాల్లో జంక్షన్ల అభివృద్ధికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిఫల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా తొలి దశలో కేబీఆర్ పార్క్ చుట్టూ 6 కూడళ్లను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది.

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ ప్రాజెక్టులో భాగంగా రూ.826 కోట్లతో జంక్షన్ల డిజైన్లకు రేవంత్ సర్కార్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఓ వైపు అండర్ పాస్‌లు, మరో వైపు ఫ్లై ఓవర్లు నిర్మించబోతున్నారు. తొలి దశలో రూ.421 కోట్లతో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. రెండో దశలో రూ.405 కోట్లతో రోడ్ నెంబర్-45 జంక్షన్, ఫిల్మ్‌నగర్, మహారాజా అగ్రసేన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్‌లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటి. జూబ్లీహిల్స్. ఆ ప్రాంతంలో ఎటు వైపు వెళ్లాలన్న గంటల కొద్ది సమయం పడుతుంది. ఈ క్రమంలో కేబీఆర్ పార్క్‌ను కేంద్రంగా చేసుకొని చుట్టూ జంక్షన్లను అభివృద్ధి చేస్తూ అన్ని వైపులా సులువుగా ప్రయాణించేలా ప్రణాళికలు రూపొందించారు. వాటికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

దీంతో మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్ వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చు. కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాలతో పాటు జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి.. పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు.

## ఒక్కో రైతుకు ప్రభుత్వం రూ. 17,500 బాకీ ఉంది.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

నారాయణపేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ (%ఖు=%) రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమీషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో



ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు.

మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు.

ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమీషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, “రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని “దుర్యోధనుడు”గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు.

భారతశక్తి
VOICE OF INDIAN

## ఇక దేశంలో బీజేపీయేనా

దేశంలో ఇక వేరే పార్టీలు పోటీ చేయడం అనవసరం. ఎందుకంటే.. మోదీ దెబ్బకు దేశమంతా కమలం పార్టీనే అధికారంలోకి వస్తుంది. ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? అన్నది పక్కన పెడితే ఇక ఏ ఎన్నికలు జరిగాన మోదీ ముందు ఇతర పార్టీలు మోకరిల్లించాల్సిందే. అనేక విషయాలు బీజేపీ విజయానికి పనిచేస్తాయి. అది బయటకు చెప్పలేనివి కొన్ని అయితే.. మోదీ ఇమేజ్.. పరిపాలన మరికొన్ని కమలం పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. వరసగా కొన్ని దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉంటున్న రాష్ట్రాల్లో సయితం బీజేపీ తన హవాను కొనసాగిస్తుంది. ఒక్కటి కాదు. రెండు కాదు దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడనుంది. ఇక ఇతర పార్టీలు.. అంటే ప్రాంతీయ పార్టీలు కూడా తాము తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీకి తలవంచక తప్పదు. ఒకప్పుడు ఉత్తర భారతానికే పరిమితమయిన బీజేపీ ఇప్పుడు దక్షణాదిన కూడా విస్తరించింది. హర్యానా, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో అధికారంలోకి వచ్చింది. బలహీనంగా ఉన్నచోట్ల పొత్తులతోనూ, బలమైన చోట ఒంటరిగా పోటీ చేస్తూ బీజేపీ స్వీప్ చేసేస్తుంది. ఇక తెలంగాణ, తమిళనాడుపై తర్వాత కమలనాధుల కన్ను పడుతుందని చెప్పాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఒడిశాలో కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీ అధికారంలోకి రాలేదు. అక్కడ నవీన్ పట్నాయక్ పాతుకుపోయినా 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనను ఓడించి ఒడిశా గద్దెనెక్కింది,ఈవీఎంల పై నెపం మోపినా వేస్ట్. ఎందుకంటే మోదీ చరిష్మా బలంగా పనిచేస్తుందని భావించడమే. ఒక రాష్ట్రంలో గెలుపు సాధించాలంటే కొన్నేళ్ల పాటు అక్కడ బీజేపీ ఫోకస్ చేస్తుంది. అక్కడ ప్రత్యర్థులను తనకున్న బలంతో అణిచివేయడం ప్రారంభిస్తుంది. ముందు జనం మైండ్ సెట్ చేస్తుంది. తర్వాత ఎన్నికల సమయానికి తాను ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలహీనం కావడంతో రాష్ట్రాల్లో కూడా బీజేపీ తమ రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్మే పరిస్థితికి వచ్చింది. అందుకే ఇక దేశంలో ఇక ఏ పార్టీలూ మిగలవు. ఒకటే మిగిలే అవకాశాలున్నాయని విశ్లేషకులు సయితం అంటున్నారు. ఉన్న ప్రాంతీయ పార్టీలు బీజేపీ ముందు మోకరిల్లడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి. అందుకే ఎన్నికల్లో ప్రత్యర్థులు గెలిస్తేనే జనం ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ వ్యతిరేకత, పాలనా అలసత్వం, బీజేపీ అలుపులేని పోరాటం ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాయి.దశాబ్దానికి పైగా అధికారంలో ఉన్న తర్వాత, ప్రజల్లో ఆప్ మీద ఆకర్షణ తగ్గిపోయింది. ప్రత్యేకంగా మధ్య తరగతి వర్గాలలో అవినీతి వ్యతిరేక పోరాట యోధుడిగా కేజ్రీవాల్‌కున్న ప్రతిష్ఠ మసకబారింది. ఒకప్పుడు మధ్య తరగతి ప్రజల నాయకత్వంలో మొదలైన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆయన చాంపియన్. అదే ఆయన స్థాపించిన పార్టీని పేదల్లోకి తీసుకెళ్లింది. అయితే పేదలు, కార్మిక వర్గం ఆయనను ఎప్పుడు వదిలేసిందో స్పష్టంగా తెలియదు.అవినీతి ఆరోపణలు, కీలక నేతలు జైలుకు వెళ్లడం, కేజ్రీవాల్ అరెస్ట్ లాంటివి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారాన్ని దెబ్బ తీశాయి. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా తర్వాత ఏర్పడిన శూన్యతను బీజేపీ చాలా త్వరగా తనకు అనుకూలంగా మలుచుకోగలిగింది.భారతీయ జనతాపార్టీకి ఉన్న విస్తృత వనరులు, ప్రభావ వంతమైన ఎన్నికల యంత్రాంగం, డబుల్ ఇంజిన్ అనే ప్రచారాస్త్రంలాంటివి ఢిల్లీ ప్రజలను ఆకర్షించాయి.బీజేపీకి ఇది చరిత్రాత్మక విజయం. 30 ఏళ్లలో బీజేపీ ఇన్ని సీట్లు సాధించడం ఇదే తొలిసారి. మార్పు అనే ఆ పార్టీ సందేశం ప్రజల్లో భావోద్వేగాన్ని రాజేసింది. బీజేపీకున్న రాజకీయ ఆర్థిక బలం ఈ భావోద్వేగానికి కలగలసి విజయాన్ని తీసుకువచ్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 40 ఏళ్లు దేశంలో ఏకచత్రాధిపత్యం సాగించింది కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలోనూ, రాష్ట్రాలోలనూ ఆ పార్టీనే అధికారంలో ఉండేది. అయితే ఎప్పుడూ కాంగ్రెస్ తమది డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకోలేదు. ఎందుకంటే అప్పుడు ప్రత్యర్థి పార్టీలు కూడా బలంగా లేవు. నాడు కాంగ్రెస్‌కు రాజకీయ, సామాజిక సమీకరణలు సహకరించాయి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. బీజేపీ క్రమంగా పుంజుకుని.. కాషాయ భారతంగా మారిపోయింది. వరుసగా రాష్ట్రాలు బీజేపీ ఖాతాలో చేరుతున్నాయి.దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. అందులో 20 రాష్ట్రాల్లో సొంతంగా లేదా మిత్ర పక్షాలతో కలిపి బీజేపీ అధికారంలో ఉంది. ఉత్తరాదితోపాటు పశ్చిమ, మధ్య భారత్‌లోని అనేక రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లోనూ హవా చాటుకుంది. ఇక దక్షిణాన చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో బలమైన ప్రతిపక్షంగా ఉంది. కర్ణాటకలో అధికాం చేపట్టింది. మరో చాన్స కోసం ఎదురు చూస్తోంది. కేరళ, తమిళనాడుమాత్రం బీజేపీకి చిక్కడం లేదు. ఇక విపక్షాలను చూస్తే కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే అధికారంలో ఉంది. కేరళలో వామపక్ష పార్టీలు, తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాళ్‌లో తృణమూల్ కాంగ్రెస్, పంజాబ్లో ఆప్ అధికారంలో ఉన్నాయి. ఇక జమ్మూ కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి వచ్చింది. అంటే ప్రత్యర్థి పార్టీలన్నీ కలిసి కూడా 8 రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ, దాని మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి.ఇక మిగిలిన ఎనిమిది రాష్ట్రాల్లోని పశ్చిమబెంగాల్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌పై బీజేపీ కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్రాలను కూడా తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ఇందుకు ఇప్పటికే ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. తర్వాత మిగిలిన నాలుగు రాష్ట్రాల్లోనూ కాషాయ జెండా ఎగురవేయాలని భావిస్తోంది. మొత్తంగా బీజేపీ దూకుడు చూస్తుంటే దేశం మొత్తం కాషాయ మయం చేయాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈమేరకు విస్తరణకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. ఇక విపక్షాల అనైక్యత బీజేపీకి కలిసి వస్తోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఇతర ఫ్రంటులను కూల్చేది. లేదంటే తమ చెప్పు చేతల్లో పెట్టుకునేది. ఇప్పుడు బీజేపీ ఎన్డీఏ యేతర రాష్ట్రాలను ఇలాగే కబ్జా చేస్తోంది

# ప్రతి ఒక్కరికి డిజీ లాకర్

విజయవాడ, ఫిబ్రవరి 10, (

డిజిటల్ సేవలపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. కేంద్రీకృత డేటా సిస్టమ్ ద్వారా పౌరులకు అత్యుత్తమమైన సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ లోనే ముఖ్యమైన డాక్యుమెంట్లను పొందేలా చర్యలు తీసుకుంటోంది. మరిన్ని ప్రభుత్వ సేవలను డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు డేటా వ్యవస్థను ఏర్పాటు చేయనుంది.పౌరులకు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఏపీ ప్రభుత్వం వేగంగా ముందుకెళ్లే పనిలో పడింది. ఇప్పటికే వాట్సాప్ ద్వారా పౌర సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు అనుబంధంగా మరిన్ని సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ ఫోన్లలోనే ముఖ్యమైన పత్రాలను పొందేలా సరికొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించింది.ముఖ్యమైన ధ్రువపత్రాలు మొబైల్ ఫోన్‌లోనే జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ప్రతి పౌరుడికి డిజిలాకర్ సదుపాయం కల్పించాలని యోచిస్తోంది. ఇందుకోసం అన్ని విభాగాలను ఒకే వేదికపై తీసుకువచ్చేలా కేంద్రీకృత డేటా వ్యవస్థను రూపొందించేలా కసరత్తు మొదలుపెట్టింది.విద్యార్హతలు, కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో సహా అన్ని డాక్యుమెంట్లను మొబైల్ ఫోన్ లోనే అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని ఓ ప్రకటనలో తెలిపారు."సమీప భవిష్యత్తులో పౌరులు తమకు సంబంధించిన ఎలాంటి డాక్యుమెంట్లను భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. బదులుగా, వారి డాక్యుమెంట్లన్నీ వారి మొబైల్ ఫోన్లలో డిజిటల్ రూపంలో లభిస్తాయి" అని కాటమనేని చెప్పారురాష్ట్ర ఐటీ శాఖ పరిధిలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)? ప్రభుత్వంలోని అన్ని శాఖల డేటాను ఏకీకృతం చేయడానికి పెద్ద "డేటా లేక్" ను ఏర్పాటు చేస్తోందని కాటమనేని భాస్కర్ చెప్పారు. "ప్రస్తుతం ప్రభుత్వంలో కేంద్రీకృత డేటా వ్యవస్థ లేదు. అనేక శాఖల వద్ద డేటా ఉన్నప్పటికీ? అది ఇంకా ఏకీకృతం కాలేదు" అని ఆయన పేర్కొన్నారు.పౌరులకు వివిధ సేవలను అందించడంలో మొదటి దశలో? ప్రభుత్వం ఇటీవల మెటా సహాయంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించింది. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 163 సేవలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో పౌరులకు అవసరమైన అన్ని సేవలు, వివిధ ధ్రువీకరణ పత్రాలు వాట్సాప్ ద్వారానే అందుబాటులోకి వస్తాయని భాస్కర్ వివరించారు.తదుపరి దశలో పౌరులు వారి ధృవీకరణ పత్రాలను డిజిలాకర్లలో భద్రపరిచే సదుపాయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని భాస్కర్ తెలిపారు. డాక్యుమెంట్లను పొందడానికి వారు వాట్సాప్ ద్వారా చెల్లింపులు చేయవచ్చున్నారు. సురక్షితంగా వీటిని పొందే అవకాశం ఉంటుందన్నారు.ఈ సేవలను సమర్థవంతంగా అందించడానికి? శాఖల మధ్య వేగవంతమైన డేటా ఇంటిగ్రేషన్ కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. వాట్సాప్ ద్వారా పౌరులకు మూడు ప్రధాన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పుకొచ్చారు.ప్రతి శాఖకు రెండు రోజుల్లో చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీవో)ను నియమించాలని ఐటీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని కోరారు. ఆర్టీజీఎస్ డేటా లేక్ ద్వారా శాఖల వారీగా డేటాను పంచుకునే ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.

# కిరణ్ రాయల్ కు జనసేన షాక్

తిరుపతి, ఫిబ్రవరి 10, ( తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ పై గత కొన్ని రోజులుగా పలు ఆరోపణలు వచ్చాయి. కిరణ్ రాయల్ పై వ్యక్తిగత ఆరోపణల నేపథ్యంలో జనసేన అధిష్టానం స్పందించింది. ఈ ఆరోపణలపై క్షుణ్ణమైన విచారణ జరిపి నిర్ణయం తీసుకునే వరకు కిరణ్ రాయల్ ను పార్టీ కార్యక్రమాల నుంచి దూరం ఉండాలని జనసేన పార్టీ ఆదేశించింది. కొన్ని రోజులుగా కిరణ్ రాయల్ మీద మీడియాలో చోటు చేసుకున్న ఆరోపణలపై క్షుణ్ణమైన పరిశీలన చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ కాన్ ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారు. అందువల్ల పార్టీ ఆదేశాలు వెలువడే వరకు జనసేన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి సారించాలని, సమాజానికి ప్రయోజనంలేని వ్యక్తిగతమైన విషయాలను పక్కకు పెట్టాలని జన సైనికులు, వీర మహిళలు, నాయకులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టం తన పని తాను చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.గతంలో వైసీపీ నేత రోజా ఫిర్యాదుతో కేసులు పెట్టి తనను అరెస్టు చేసి ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని కిరణ్ రాయల్ తెలిపారు. ఆ ఫోన్లలో ఉన్న సమాచారాన్ని చోరీ చేశారని, ఆ డేటాతో ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మహిళను అడ్డం పెట్టుకుని చేస్తున్న రాజకీయానికి భయపడేది లేదని కిరణ్ రాయల్ అన్నారు.తిరుపతిలో జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఇంటి వద్ద వైసీపీ మహిళా విభాగం ఆందోళన చేసింది. కిరణ్ రాయల్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్ల జీవితాలతో పరాచకాలు ఆడుతున్న కిరణ్ రాయల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

అసలేం జరిగిందంటే

తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్‌పై వీడియోలు సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతూ వైరల్ అవుతుంది. తనను బెదిరించి, మోసం చేసి రూ.కోటికి పైగా నగదు, బంగారం కిరణ్ రాయల్ కాజేశాడని, అందుకే తాను ఆత్మహత్య చేసుకుంటానని మహిళ వీడియో విడుదల చేసింది. అనంతరం ఆ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో విడుదల అయింది. అలాగే ఆ మహిళకు కిరణ్ రాయల్ ఫోన్ చేసి బెదిరించిన ఆడియో క్లిప్ కూడా బయటకు వచ్చింది. దీంతో ఈ రెండు వీడియోలు, ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే తనపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని కిరణ్ రాయల్ ఖండించారు.కిరణ్ రాయల్‌ను నమ్మి మోసం పోయానని తిరుపతికి బైరాగపట్టడుగుకు చెందిన ఓ మహిళ వీడియోలో పేర్కొంది. అప్పులు చేసి పలుసార్లు రూ.1.20 కోట్ల వరకు కిరణ్ రాయల్‌కు అప్పు ఇచ్చానని తెలిపింది. అలాగే 25



సవర్ల బంగారం కూడా ఇచ్చానని పేర్కొంది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చినదానికి రెండింతలు ఇస్తానని చెప్పాడని పేర్కొంది. తన పిల్లలను చంపుతానని బెదిరించి, కేవలం రూ.30 లక్షలకు చెక్కులు బాండ్లు రాయించారని మహిళ తెలిపింది. తన వద్ద ఉన్న వీడియో రికార్డు తీసుకున్నాడని, అయితే తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. అప్పులు ఎక్కువైపోయాయని, పిల్లలకు సమాధానం చెప్పలేకపోతున్నానని, ఇక బతకలేనని తెలిపింది.కిరణ్ రాయల్ వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని, తాను చనిపోయిన తరువాత అయినా ఆ డబ్బులు తన పిల్లలకు చెందాలని కోరింది. అయితే కిరణ్ రాయల్‌ను తనకు రావల్సిన డబ్బులు అడిగితే, ఆయన తనపై బెదిరింపులకు దిగాడని తెలిపింది. అందుకే వీడియో విడుదల చేసి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. ఈ వీడియో శనివారం సామాజిక మాధ్యమాల్లోకి వచ్చింది. మహిళా ఆత్మహత్యాయత్నం చేసుకుని వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.వీడియో బయటకు రాగానే కిరణ్ రాయల్ బాధిత మహిళకు ఫోన్ చేసి బెదిరించారని ఆరోపణలు వస్తున్నాయి. ఆమెను నానా బూతులు తిడుతూ నిన్ను ఏం చేస్తానో అని బెదిరించారని ఓ ఆడియో వైరల్ అవుతోంది. మర్డర్ చేసి జైలుకు పోయి 40 రోజుల్లో బెయిల్ తీసుకుని బయటకు వస్తానని బెదిరించారని మహిళ ఆరోపించారు. ఈ బెదిరింపులకు సంబంధించిన ఆడియో క్లిప్‌ను మహిళ విడుదల చేసింది. ఇప్పుడు ఈ ఆడియో క్లిప్ కూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది.ఈ వివాదంపై స్పందించిన జనసేన నేత కిరణ్ రాయల్ తనపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. క్రిమినల్ లేడీతో నిరాధార ఆరోపణలు చేయించారని, తనకు ఆ మహిళ రూ.1.20 కోట్లు ఇచ్చినట్లు ఆధారాలులేవని అన్నారు. వైసీపీ ఆడుతున్న చిల్లర రాజకీయం ఇదని, భూమన అభినయరెడ్డి ఇలా చేయిస్తున్నారని విమర్శించారుఇది ఇలా ఉండగా తాజాగా బాధిత మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో బయటపడింది. దీంతో ఈ అంశంపై చర్చోప చర్చలు జరుగుతున్నాయి. మహిళా సంఘాలు ఎంట్రీ ఇచ్చాయి. ఆయన ఇంటి ముందు ఆందోళనకు దిగాయి. ఐద్వా తిరుపతి జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి మాట్లాడుతూ బాధిత మహిళలకు న్యాయం చేయాలని, పవన్ కల్యాణ్ ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## గ్యాస్ లీకయి అగ్ని ప్రమాదం.. మహిళకు తీవ్ర గాయాలు

కుత్బుల్లాపూర్

జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి పాపి రెడ్డి నగర్ లో సోమవారం ఉదయం ఓ ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించింది. పాపి రెడ్డి నగర్ రోడ్డు నెంబర్ 12లోని ఓ ఇంటిలో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యి మంటలు చెలరేగాయి.ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వంట చేస్తున్న సువర్ణ(65) అనే మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించి, బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మానవత్వం చాటిన హోంమంత్రి అనిత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు

నర్సారావుపేట

రోడ్డు ప్రమాద బాధితురాలికి స్వయంగా సపర్యలు చేసి హోంమంత్రి అనిత మానవత్వం చాటుకున్నారు. హోంమంత్రి అనిత గారు రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం వెళ్తుండగా.. నర్సరావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ వద్ద బైక్ ప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని చూసిన హోంమంత్రి అనిత వెంటనే కాన్వాయ్ ఆపి.. బాధితుల దగ్గరకు వెళ్లారు. గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు చేశారు. హుటాహుటిన వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.

## మహాకుంభ మేళలో పాల్గొన్న రాష్ట్రపతి

ప్రయాగ్ రాజ్

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తరప్రదేశ్లోని మహాకుంభమేళాకు వచ్చారు. ట్లో ఆమె త్రివేణి సంగమం ప్రాంతంలో పుణ్యస్నానం ఆచరించారు. ఈ క్రమంలో రాష్ట్రపతి ముర్ముకు యూపీ సీఎం ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందీబెన్ పటేల్ ఘన స్వాగతం పలికారు. తరువాత ఆమె పడవలో త్రివేణి సంగమం వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు.

====================

# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలోదారి

విశాఖపట్టణం, ఫిబ్రవరి 10, (న

ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల (విశాఖపట్నం, విజయనగం, శ్రీకాకుళం) ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి.. రోజు రోజుకు పెరుగుతోంది. అయితే రాజకీయ పార్టీలు డైరెక్ట్‌గా పోటీ చేయటం లేదు. కానీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాయి. అధికార టీడీపీ, బీజేపీలు అభ్యర్థులకు మద్దతు ప్రకటించగా, వైసీపీ, జనసేన మాత్రం ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు మద్ధతు ప్రకటించడంతో.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ వేడి మొదలైంది.ఈ ఎన్నికల్లో కూటమి నేతల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీలకు సంబంధం లేకుండా జరిగే ఈ ఎన్నికల్లో.. టీడీపీ, బీజేపీ చెరో అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. దీంతో కూటమి శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఏపీటీఎఫ్‌కు చెందిన పాకలపాటి రఘువర్మ నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పాల్గొన్నారు. కూటమి పార్టీలన్నీ రఘువర్మకు మద్దతుగా ఉన్నాయని ఆయన మీడియాకు తెలిపారు. ఆయనను గెలుపించడానికి టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటనకు విరుద్ధంగా.. బీజేపీ మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మరో అభ్యర్థికి మద్దతు ఉంటుందని ప్రకటించారు. పీఆర్‌టీయూకు చెందిన గాదె శ్రీనివాసులనాయుడుకు బీజేపీ మద్దతు ప్రకటించింది. మాధవ్ ఒక అడుగు ముందుకేసి.. ఉపాధ్యాయ సంఘాల నేతలతో, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. తమ మద్దతు గాదె శ్రీనివాసులనాయుడికే ఉంటుందని తేల్చి చెప్పారు. ఆయన విజయానికి ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు.పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీల మద్దతు ఉందని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటించడాన్ని మాధవ్ ఖండించారు. దీనిపై కూటమి ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయలేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో కూటమిలో ఎమ్మెల్సీ ఎన్నికలు చిచ్చు పెట్టాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. టీడీపీ, బీజేపీ తలోదారి ఎంచుకోవడంతో ఎటువైపు ఉండాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో జనసేన ఉందని రాజకీయ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రతిపక్ష వైసీపీ ఎవరికి మద్దతు ఇస్తుందోనని ఉత్కంఠ నెలకొంది. ఎందుకంటే ఇప్పటి వరకు ఆ పార్టీ ప్రత్యక్షంగాని, పరోక్షంగా ఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించలేదు. వైసీపీ ఎవరికీ ప్రత్యక్షంగా ప్రకటించకపోవచ్చని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పరోక్షంగా ఎవరికో ఒకరికి మద్దతు ఇస్తుందని పేర్కొన్నాయి. దీంతో వైసీపీ, జనసేన మద్దతుపై త్వరలో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో పీడీఎఫ్ అభ్యర్థిగా కె.విజయగౌరి పోటీ చేస్తున్నారు. ఆమెకు ఉపాధ్యాయ, లెక్చరర్ సంఘాల నుంచి మద్దతు ఉంది. గత ఎన్నికల్లో పీడీఎఫ్ మద్దతుతో పాకలపాటి రఘువర్మ పోటీ చేసి గెలుపొందారు. ఈసారి పీడీఎఫ్ కె.విజయగౌరిని బరిలోకి దింపింది. ప్రధానంగా కె.విజయగౌరి, పాకలపాటి రఘువర్మ, గాదె శ్రీనివాసుల నాయుడు మధ్యే పోటీ నెలకొంది.ఫిబ్రవరి 10తో నామినేషన్ల దాఖలకు గడువు ముగియనుంది. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన చేస్తారు. ఫిబ్రవరి 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గుడువు ఉంది. ఫిబ్రవరి 27 (గురువారం) ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో అభ్యర్థులు భవితవ్యం తేలనుంది.

## 28మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు - షీ టీమ్ ఇంచార్జ: లావణ్య

పెద్దపల్లి ప్రతినిధి: మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు అండగా ఉంటూ సహకరిస్తాయని షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య అన్నారు. సోమవారం పట్టణంలోని చింతలవాడలో గల రైసింగ్ సన్ స్కూల్ విద్యార్థులకు షీ టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీం మెంబెర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923 700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలుపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు , లోన్ యాప్స్ పేరు తో మోసాలకు గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలన్నారు.

# ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు

సిద్దిపేట ఫిబ్రవరి 10,

గజ్వేల్ (మం) రిమ్మనగూడ గ్రామంలోని ఓ ప్రైవేటు హ్వటల్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియా తో మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హజరయ్యారుఎ.

మహేష్ కుమార్ మాట్లాడుతూ ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాం హౌస్ లో కేసీఆర్ సేద తీరుతున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్ఎస్–బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి బిఆర్ఎస్ పార్టీ మద్దతిస్తుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు ఉంటే బడ్జెట్ లో రాష్ట్రానికి గాడిద గుడ్డు తెచ్చారని అన్నారు.

ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీ. కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడు. బిఆర్ఎస్ లో కేటీఆర్, కవిత , హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోంది. బీసీల గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్ , ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని అన్నారు.

# ఖని లో దూర విద్యను దూరం చేయద్దు

గోదావరిఖని : ఫిబ్రవరి 10

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఎస్డిఎల్సిఈ దూర విద్యా అధ్యయన కేంద్రాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కాకతీయ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు.

అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ అధ్యయన కేంద్రం గత 26 సంవత్సరాల కు పైగా విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన అన్నారు. యూజీసీ నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 21 సెంటర్ల లో పని చేస్తున్న దాదాపు 50 మంది కౌన్సిలర్లు మరియు సిబ్బంది ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన నిబంధనలలో భాగంగా యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల్లో రెగ్యులర్ డిస్టెన్స్ కోర్సులు నిర్వహించాలని ఈ మధ్యకాలంలో ఒక జీఓ తీసుకువచ్చారని, ఈ జీఓతో ఉన్నత విద్య అభ్యసించాలనే కళ పేద విద్యార్థులకు అందని ద్రాక్షలాగ మారిందన్నారు.గతంలో కాకతీయ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ పరిధిలో ఉండేవని, కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీ వచ్చినప్పటికీ డిస్టెన్స్ కోర్సులు మాత్రం కేయూ పరిధిలోనివి నడుస్తున్నాయని,శాతవాహన యూనివర్సిటీలో డిస్టెన్స్ కోర్సులు ఇంకా ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. యూజీసీ నిర్ణయంతో కరీంనగర్ జిల్లాలోని పలు అధ్యయన కేంద్రాలలో డిగ్రీ, పీజీ, కోర్సుల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు లక్షలకు పైగా జనాభా ఉందని, వివిధ కారణాలతో చదువు ఆపేసిన విద్యార్థులకు, నిరుద్యోగులకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కేయూ దూర విద్య అధ్యయన కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతున్నదని ఆయన అన్నారు.సుమారు గత ఇరవై ఆరు సంవత్సరాల కాలం నుండి గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కేయూ దూర విద్యా అధ్యయన కేంద్రం నడుస్తున్నదని, ఎంతో మంది విద్యార్థులు ఈ అధ్యయన కేంద్రంలో డిగ్రీలు పూర్తి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో, ఒక ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని ఆయన అన్నారు.

ముఖ్యంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం సింగరేణి బొగ్గు బావులు, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనేక మంది ఉద్యోగులు ఈ అధ్యయన కేంద్రంలోనే చదివి ప్రమోషన్లు పొందారని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం స్థానిక పాలకులు, ప్రజాప్రతినిధులు, మరియు మాజీ ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడి స్టడీ సెంటర్లో విద్యనభ్యసించారని ఆయన అన్నారు.కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న స్టడీ సెంటర్ల లో విద్యను అభ్యసించాలంటే చాలా దూరం వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల దూరంలో కేయూ పరిధిలో నడుస్తున్న మూడు జిల్లాల్లో దూరవిద్య అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, విద్యార్థులను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లోనే పాత పద్ధతి లాగా ఎస్డిఎల్సిఈ స్టడీ సెంటర్ ను యదావిధిగా కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన మరియు స్థానిక విద్యార్థుల, నిరుద్యోగుల ద్వార వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# పల్నాడులో పొలిటికల్ హీట్

గుంటూరు, ఫిబ్రవరి 10,

పల్నాడు జిల్లాలో రాజకీయం హీటెక్కింది. చిలకలూరిపేటలో ఇద్దరు మాజీ మంత్రుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రోద్బలంతో తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని ఫైర్ అయ్యారు. తాను మరో 30 ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని ప్రత్తిపాటి ఎక్కడ దాక్కున్నా బయటకు లాక్కొస్తానని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.మాజీమంత్రి విడదల రజినిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేశారు పోలీసులు. విడదల రజినికి పీఏలుగా పనిచేసిన జయ ఫణీంద్ర, రామకృష్ణ, చిలకలూరిపేట అర్బన్ సీఐ వి.సూర్యనారాయణపై కూడా కేసు నమోదు చేశారు. చిలకలూరిపేటకు చెందిన టీడీపీ దళిత నాయకుడు పిల్లి కోటి 2019లో విడదల రజినిపై సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. రజిని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పోస్టులు పెట్టారు. అందుకుగాను పిల్లి కోటిని 5 రోజులు పాటు చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై పిల్లి కోటి ఫిర్యాదుతో పోలీసులకు తాజాగా కేసు నమోదు చేశారు.తనపై, తన కుటుంబ సభ్యులపై అక్రమంగా కేసులు పెట్టారని మాజీ మంత్రి విడదల రజిని ఫైర్ అయ్యారు. చిలకలూరిపేటలో శనివారం మీడియాతో మాట్లాడుతూ... ప్రత్తిపాటి పుల్లారావు ఒక అందమైన కట్టు కథ తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారని ఆరోపించారు. 80 ఏళ్ల పైబడిన తన మామగారిపై, ఎక్కడో విదేశాల్లో ఉంటున్న తన మరిదిపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. అక్రమ కేసులు పెట్టించి తన కుటుంబంపై కక్ష సాధిస్తున్నారని మండిపడ్డారు."పుల్లారావు గుర్తుపెట్టుకో, నీకు కూడా కుటుంబం ఉంది. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుంది. నేను ఇంకా 30-40 ఏళ్ల వరకు రాజకీయాల్లో ఉంటా. నువ్వు ఎక్కడికి పారిపోయినా, నువ్వెక్కడ దాక్కున్నా కచ్చితంగా నిన్ను లాక్కురావడం ఖాయం. ఆ రోజు వడ్డీతో సహా చెల్లిస్తాను. నా కుటుంబం జోలికి వచ్చినా, మా కార్యకర్తలు, నాయకులు జోలికి వచ్చినా సహించిలేదు. 2019లో జరిగిన ఘటనకు అందమైన కట్టు కథ అల్లి నాపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించారు. హైకోర్టు నమోదు చేయమన్నదని చెబుతూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు"- విడదల రజిని

పాలనలో అభివృద్ధిపై దృష్టి పెడితే, ఎన్డీయే ప్రభుత్వంలో పుల్లారావు అరాచకంపై దృష్టి పెట్టారని మాజీ మంత్రి రజిని విమర్శించారు. అధికారంలో ఉన్నామని ఎగిరెగిరి పడుతున్న టీడీపీ నాయకులు, అధికారులు గుర్తుపెట్టుకోండని వార్నింగ్ ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టి వైసీపీ నేతలను జైలుకు పంపిస్తే కచ్చితంగా దానికి అదే స్థాయిలో రియాక్షన్ ఉంటుందని హెచ్చరించారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చిలకలూరిపేటలో పేకాట, అక్రమ మైనింగ్, సెటిల్మెంట్లు, అన్యాయాలు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని విడదల రజిని ఆరోపించారు.మాజీ మంత్రి విడదల రజిని వ్యాఖ్యలపై మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కౌంటర్ ఇచ్చారు. విడదల రజిని చిలకలూరిపేటలో అరాచకాలు చేసి ఎన్నికల్లో గుంటూరుకు పారిపోయారన్నారు. ఇప్పుడు మళ్లీ దిక్కుతోచని స్థితిలో చిలకలూరిపేటకి వచ్చారని ఎద్దేవా చేశారు. చిలకలూరిపేటలో తన అనుచరులతో లెక్కలేనన్ని అవినీతి పనులు చేయించి గుంటూరు పారిపోయిన విషయం తెలిసిందే అన్నారు. గత ఎన్నికల్లో నమ్మి ఓటేసిన చిలకలూరిపేట వాసులను పూర్తిగా నాశనం చేశారన్నారు. ఈ 7 నెలలు ఎక్కడ దాక్కున్నారని ప్రశ్ని?ంచారు. విడదల రజిని అరాచకాలు మొత్తం బయటకు తీసి, తిన్నదంతా కక్కిస్తామని పుల్లారావు అన్నారు."చిలకలూరిపేటకు, బీసీలకు రజిని తీరని అన్యాయం చేశారు. ఐదేళ్లకే దిక్కులేని రజినికి 30 ఏళ్ల రాజకీయం సాధ్యమేనా. అన్నేసి ఏళ్లు రజిని అసలు రాజకీయాల్లో ఉంటారా? ఓట్లేసిన చిలకలూరి ప్రజలను మోసం చేశావు. నమ్ముకుని పనిచేసిన నాయకుల్ని నట్టేట ముంచావు. 2019 ఎన్నికల్లో నాన్న, బాబాయ్ అని పిలిచి మోసం చేసి గుంటూరు పారిపోయావు. మళ్లీ ఇప్పుడు ఒక బీసీ, ఒక మహిళను అంటూ మాట్లాడుతున్నావు. నువ్వు అసలు మహిళవేనా?'' అంటూ ప్రత్తిపాటి పుల్లారావు ఘాటు వ్యాఖ్యలుచేశారు.

# జగనన్న కాలనీలపై మళ్లీ సర్వే

నెల్లూరు, ఫిబ్రవరి 10 (

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వైసిపి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పున: సమీక్షిస్తోంది. అందులో భాగంగా సంక్షేమ పథకాల్లో అనర్హులను ఏరివేతకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే పింఛన్లలో అనర్హులను తొలగిస్తూ వస్తోంది. ప్రతి నెల అందించే పింఛన్ లబ్ధిదారులు తగ్గుముఖం పడుతూ వస్తున్నారు. ఇప్పుడు వైసిపి హయాంలో ఇంటి పట్టాల్లో బినామీలను బయటకు తీసే పనిలో పడింది. అటువంటి వారి ఇళ్ల పట్టాలను రద్దు చేసేందుకు నిర్ణయించింది. దీంతో లబ్ధిదారుల్లో ఒక రకమైన ఆందోళన ప్రారంభమైంది. ముఖ్యంగా అనర్హులు భయపడుతున్నారు.గత వైసిపి (ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు అందించారు. జగనన్న కాలనీ లేఅవుట్ల పేరిట లబ్ధిదారులకు సెంటున్నర స్థలం అందించారు. అయితే చాలా చోట్ల నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో పట్టాలు అందించినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. అప్పట్లో ఊరికి దూరంగా, స్మశాన వాటికల వద్ద వైసీపీకి చెందిన వారి భూములను కొనుగోలు చేసి ఇళ్లపట్టాలుగా అందించినట్లు విమర్శలు వచ్చాయి. ఇందులో పెద్ద మొత్తంలో వైసీపీ నేతలకు లబ్ధి చేకూరినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. స్థానిక వైసీపీ నేతలు బినామీలుగా మారి పట్టాలు అందుకున్నట్లు కొన్ని ప్రాంతాల్లో ప్రచారం నడిచింది. అయితే ఇటువంటి చోట్ల చాలామంది లబ్ధిదారులు ఇళ్లు కట్టలేదు. నివాసయోగ్యం కానీ ప్రాంతాలుగా పరిగణించి చాలామంది ముందుకు రాలేదు. దీంతో ఈ కాలనీ లేఅవుట్లు వృధాగా ఉన్నాయి.జగనన్న కాలనీ లేఅవుట్లను( ఇటీవల ప్రభుత్వం పేరు మార్చింది. ఈ నేపథ్యంలో అనర్హులకు సంబంధించి ఇళ్ల పట్టాలను రద్దు చేసింది. దీనిపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఇందుకుగాను నిర్దిష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది. అప్పట్లో చాలామంది అనర్హుల సైతం పట్టాలు పొందారు అన్నది ప్రధాన ఆరోపణ. గ్రామీణ ప్రాంతాల కంటే నగరాలు, పట్టణాల చెంతన భూముల ధరలు ఎక్కువగా ఉన్న చోట్ల అనర్హులు పట్టాలు పొందినట్లు ప్రభుత్వం గుర్తించింది. కూటమి అధికారంలోకి రాగానే దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఫుల్ ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. వాస్తవం అని తేలడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనర్హులను తేల్చే పనిలో పడింది. అందుకే అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అయితే లబ్ధిదారులకు సంబంధించిన సర్వే ప్రారంభం కానుంది. లబ్ధిదారులకు కారు ఉందా? కుటుంబంలో ఎక్కువమంది పట్టాలు పొందారా? అనే కోణంలో అధికారులు వివరాలు సేకరించనున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో సుమారు 22.80 లక్షల మందికి ఇంటి స్థలాలు మంజూరు చేయగా.. సుమారు 7 లక్షల మంది అనర్హులు ఉన్నట్లు సమాచారం. అధికారుల విచారణ ప్రక్రియ పూర్తయితే కానీ పట్టాల పంపిణీలో అనర్హులకు చోటు దక్కిందా? లేదా? అన్నది తేలే అవకాశం లేదు. మొత్తం మీద వైసిపి హయాంలో కీలకమైన ఇళ్లపట్టాల పథకంపై కూటమి ప్రభుత్వం ఫుల్ ఫోకస్ చేయడం విశేషం.

================

# ప్రతి గ్రామంలోనూ...తండేల్ కథే

శ్రీకాకుళం, ఫిబ్రవరి 10

శ్రీకాకుళం జిల్లా పేరు మార్మోగిపోతోంది. నాగచైతన్య హీరోగా నటించిన తండేల్ చిత్రం విడుదలైంది. సాయి పల్లవి హీరోయిన్ గా.. చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా హిట్ టాక్ అందుకుంది. శ్రీకాకుళం జిల్లా మత్స్యకారుల సమస్యలను ఇతివృత్తంగా చేసుకుని రూపొందించిన ఈ సినిమా ఆలోచింపజేసింది. ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారుల వెతలను తెలియజెప్పింది. 2018లో పాక్ బందీలుగా మారిన శ్రీకాకుళం మత్స్యకారుల జీవిత గాథను సినిమాగా తెరకెక్కించారు. అయితే శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారులు స్థానికంగా ఉపాధి దొరకక.. వేట గిట్టుబాటు కాక సుదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న వైనాన్ని చాటి చెప్పింది ఈ చిత్రం.193 కిలోమీటర్ల తీర ప్రాంతం సిక్కోలు సొంతం. ఏపీవ్యాప్తంగా 1000 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉండగా.. అందులో ఎక్కువ భాగం శ్రీకాకుళం జిల్లాలోనే ఉంది. రణస్థలం మండలం ధోని పేట నుంచి ఇచ్చాపురం మండలం డుంకూరు వరకు తీరం విస్తరించి ఉంది. దాదాపు 11 మండలాల్లో తీర ప్రాంతం ఉండగా.. తీరంలో 104 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. 2 లక్షల మంది మత్స్యకార జనాభా ఉన్నారు. కానీ స్థానికంగా వేట సాగించలేని మత్స్యకారులు వలస బాట పడుతున్నారు. కేవలం 50 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే స్థానికంగా వేట సాగిస్తున్నారు. అది కూడా అతి కష్టం మీద.అయితే తీర ప్రాంతంలోఉన్న ప్రతి గ్రామంలో మత్స్యకార యువత ఉపాధి బాట పడుతుంటారు. గుజరాత్ లోని వీరావల్ ప్రాంతం తో పాటు ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. ప్రతి సంవత్సరం ఆగస్టులో ఊరి నుంచి బయలుదేరుతారు. తిరిగి మార్చి నెలలో స్వగ్రామాలకు చేరుకుంటారు. ఇతర ప్రాంతాల్లో కాంట్రాక్టర్ల వద్ద పనికి కుదురుతారు. ప్రమాదకరస్థాయిలో వేట సాగిస్తుంటారు. ప్రమాదాల్లో మృత్యువాత కూడా పొందుతుంటారు. ఒక్కోసారి సరిహద్దు జలాల్లో ప్రవేశించి విదేశీ బందీలుగా మారుతుంటారు.వాస్తవానికి శ్రీకాకుళంజిల్లా మత్స్యకారులు బంగాళాఖాతం తో పాటు హిందూ మహాసముద్రం, అరేబియా మహాసముద్రం లో చేపల వేటకు వెళుతుంటారు. జిల్లాలో సుదూర తీర ప్రాంతం ఉన్న సరైన హార్బర్ కానీ.. పోర్టు కానీ.. జెట్టి కానీ లేదు. ఇతర ప్రాంతాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక జెట్టి ఉంటుంది. కానీ శ్రీకాకుళం జిల్లాలో మాత్రం ఆ పరిస్థితి లేదు. అందుకే ఇక్కడ మత్స్యకార యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్తుంటారు. ఈ లెక్కన ప్రతి గ్రామంలో తండేల్ కథ రిపీట్ అవుతూనే ఉంటుంది.

# కుల గణనలో మున్నూరు కాపులకు అన్యాయం

హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని చెబుతున్న కులగనలలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్, తెలంగాణ విట్టల్, మంగళారపు లక్ష్మణ్ పటేల్, పద్మావతి లు మాట్లాడారు.

రాష్ట్రవ్యాప్తంగా కేవలం 13 లక్షలు మాత్రమే ఉన్నారని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇద్దరు రెడ్డి మంత్రులు ఓ బీసీ మంత్రి కలిసి కుట్రపూరితంగా ఈ చర్యకు పాల్పడ్డారన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. రేవంత్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తక్షణమే రీ సర్వే నిర్వహించి తమ సామాజిక వర్గ లెక్కలను పక్కాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యను ప్రభుత్వానికి విన్నవించేందుకు ఈనెల 15న అన్ని జిల్లా కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పిస్తామని చెప్పారు. అప్పటికి ప్రభుత్వ స్పందించకుంటే భవిష్యత్ కార్యక్రమం ప్రకటిస్తామని చెప్పారు.

=====================

# ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ వేసిన పూల రవీందర్

వరంగల్ ఫిబ్రవరి 10,

వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్థి పూల రవీందర్ గా నామినేషన్ దాఖలు చేసారు.

# హైదరాబాద్ చేరుకున్న ఛత్తీస్ గడ్ ఇంచార్జ్ సచిన్ పైలెట్

హైదరాబాద్ ఫిబ్రవరి 10,

ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జం? సచిన్ పైలట్ సోమవారం ఉదయం హైదరాబాద్ కు వచ్చారు. అయనకు పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఓ ప్రైవేటు కార్యక్రమం లో పాల్గొనేందుకు అయన హైదరాబాద్ వచ్చారు.

# రంగరాజన్ ను పరామర్శించిన కేటీఆర్

రంగారెడ్డి ఫిబ్రవరి 10,

చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ను కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి మరియు ఇతర నేతలు పరామర్శించారు. కేటీఆర్ మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ గారిపై దాడి చేయడం అత్యంత దుర్మార్గం. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధోగతి పాలయ్యింది.. ఇది ఎవరు చేసినా, ఏ పేరిట చేసినా ఉపేక్షించకూడదు. దైవ సేవలో నిమగ్నమయ్యే రంగరాజన్ గారి కుటుంబ పరిస్థితే ఈ విధంగా ఉందంటే, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఈ దాడి చేసిన వారిని చట్టపరంగా, కఠినంగా శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# జీహెచ్ఎంసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అల్లు అర్జున్ మామ చంద్ర శేఖర్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 10,

అల్లు అర్జున్ మామ చంద్ర శేఖర్ రెడ్డి సోమ వారం నాడు హెచ్ఎంసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. కేబీఆర్ పార్కు వద్ద రోడ్డు విస్తరణలో తన ఇంటి స్థలం సేకరణ పై పునరాలోచన చేయాలని అయన కోరారు. రోడ్డు విస్తరణలో తన ఇంటి లో ఒకవైపు 20 అడుగులు మరోవైపు 30 అడుగుల భూమి సేకరించే అంశంపై వివరణ ఇవ్వాలంటూ అధికారులను కోరారు. ఇప్పటికే కేబీఆర్ పార్కు చుట్టూ 1100 కోట్ల రూపాయలతో జంక్షన్ల అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూ సేకరణ సమస్య కారణంగా ఇక్కడ రోడ్డు పనులు మరింత ఆలస్యం అయ్యే అవకాశం వుంది.

# జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ లో జే ఎస్ కే ఎస్ విద్యార్థిని విద్యార్థుల హవా

## బ్లాక్ బెల్ట్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ విజేత ఎం ముక్తిశ్రీ

రామగుండం: ఫిబ్రవరి 10,

నర్సంపేట లోని ఎం. ఏ. ఆర్ గార్డెన్స్ లో షటోకాన్ జపాన్ కరాటే డు ఇండియా హంబ్ నేషనల్ ఇన్విటేషన్ కరాటే 2024 -25 ఈ టోర్నమెంట్ లో పలు రాష్ట్రాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేకమైన ప్రతిభ కనబరిచి కటాస్ మరియు కుమితి విభాగం లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు.బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగం లోహేమలత మహజి బంగారు పతకంస్నేహ సుల్తానా బంగారు పతకంఎం ముక్తిశ్రీ బంగారు పతకంబ్లాక్ బెల్ట్ కుమితి విభాగంలోహేమలత మహజి, బంగారు పతకంఎం ముక్తిశ్రీ బంగారు పతకంసునీహసుల్తానా వెండి పతకంకలర్ బెల్స్ కటాస్ విభాగంలోపి రోహన్ వెండి పతకడి అక్షిత్ రెడ్డి వెండి పతకంఐ శివాన్ష్ బంగారు పతకంకే కార్తిక వెండి పతకండి శ్రీ వర్షిని వెండి బతకంఎం కార్తికేయన్ బంగారు పతకంపి మోహిత్. బంగారు పతకంకీర్తి మహాజీ వెండి పతకంసిహెచ్ అశ్విన్ వెండి పతకంఏ మనస్విని వెండి పతకంసంయుక్త వెండి పతకంటి పవన్ కుమార్. వెండి పతకంరిషి వరుణ్ కె వెండి పతకంఎండి సుహాన్ వెండి పతకంపి శ్రీ రాజ్ వెండి పతకంకలర్ బెల్స్ కుమితి విభాగములోపి రోహన్ వెండి పతకంకీర్తి మహజి బంగారు పతకంఎం కార్తికేయన్ వెండి పతకంసంయుక్త బంగారు పతకంఏ మనస్విని బంగారు పతకంఈ ఇన్విటేషన్ నేషనల్ కరాటే టోర్నమెంట్ లో పతకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు కోచ్ కరాటే శ్రీనివాస్ ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రెటరీ ఎం రమేష్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ,స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, స్పందన క్లబ్ సెక్రటరీ వీరవిహార్ మరియు చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

భారత శక్తి



# తెలుగువారికి తరిగిపోని మధురామృతం అందించిన గానగంధర్వుడు ఘంటసాల

–నేడు ఘంటసాల వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని ) బబిసీతీఎ 1

ఘంటసాల గానం వినగానే తెలుగువారి మది ఆనందసాగరంలో మునకలు వేస్తుంది. ఈ నాటికీ ఘంటసాల పాటతోనే తెలుగునాట ఎన్నో కోవెలలు మేలుకొలుపు పాడుతూ ఉన్నాయి. మాస్టారు గానం చేసిన భక్తిగీతాలు, భగవద్గీత శ్లోకాలు తెలుగువారికి సుపరిచితాలు. ఆ గళంలో జాలువారిన ప్రతీపదం అమృతమయం అవుతుందని తెలుగువారి విశ్వాసం. ఘంటసాల గాత్రం వెలువరించిన గీతాలు ఈ నాటికీ పరవశింప చేస్తూనే ఉన్నాయి... ముఖ్యంగా ఆయన పాడిన భక్తి గీతాలు ఎందరిలోనో ఆధ్యాత్మిక భావం నెలకొల్పుతున్నాయి.

ఘంటశాల వెంకటేశ్వరరావు 1922 డిశంబర్ 4న గుడివాడ మండలం చౌటపల్లిలో ఘంటశాల సూర్యనారాయణ, రత్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుండే భజనలు, కీర్తనలు తండ్రి వెంట పాడుతూ ఉండేవారు. తండ్రి ఆశయం నెరవేర్చాలనే లక్ష్యంతో సంగీత గురుకులంలో చేరారు. అక్కడి కట్టుబాట్లను తట్టుకోలేక తిరిగి సొంత ఊరికి వచ్చేశారు. తెలిసిన కొందరు సంగీత విద్వాంసుల ఇళ్ళలో పని చేస్తూ సంగీతం అభ్యసించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పని ఒత్తిడి పెరగడంతో ఆయన



సంగీత కళాశాలలో చేరాలని అనుకున్నారు. 40 రూపాయలు విలువ చేసే ఉంగరాన్ని కేవలం రూ. 8రూపాయలకు అమ్మి ఆంధ్రలో ఏకైక సంగీత కళాశాలలో చేరారు. అక్కడ ఉంటూ రోజుకు ఒక్కపూట భోజనం చేస్తూ అద్దె కట్టేందుకు డబ్బు లేక ఆ ఊళ్ళో ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో తలదాచుకునేవారు. తరచూ ఆ గుడికి వచ్చే పట్రాయని సీతారామశాస్త్రి ఘంటశాల గురించి తెలుసుకుని తన ఇంట ఉచితంగా సంగీత శిక్షణనివ్వడానికి అంగీకరించారు. శాస్త్రి చాలా పేదవారు కావడంతో భోజన వసతి కల్పించడానికి చాలా ఇబ్బందులు పడేవారు.

1942లో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రెండు సంవత్సరాలు అలీపూర్ జైల్లో జైలు శిక్ష అనుభవించారు. 1944 మార్చి4న సావిత్రమ్మతో పెళ్ళి జరిగింది. తన పెళ్ళిలో తనే కచేరి చేసి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు ఘంటసాల. ఘంటశాలలోని గాన సామర్థ్యాన్ని గుర్తించిన సముద్రాల నాటి మద్రాసులోని రేణుకా ఫిలింస్‌కు తీసుకువెళ్ళి చిత్తూరు నాగయ్య, బి.ఎన్ రెడ్డిలకు ఎదుట పాటకచ్చేరీ చేయించారు. తరువాత ఘంటశాల తన మకాంను పానగల్ పార్కు వాచ్‌మెన్‌కు నెలకు రూ. 2/–లు ఇచ్చే ఒప్పందం చేసుకుని అక్కడకు మార్చారు. పగలంతా అవకాశాల కోసం వెతికి రాత్రికి పార్కులో నిద్రించేవారు. చివరికి సముద్రాల అప్పటి మద్రాసు రేడియో కేంద్రంలో లలిత గీతాల గాయకుడి అవకాశాన్ని ఇప్పించారు. పాటలు పాడుతూ సినీరంగంలో చిన్న చిన్న వేషాలు వేసేవారు.

1947లో లక్ష్మమ్మ చిత్రానికి సంగీత దర్శకునిగా మారారు. 100 సినిమాలకు పైగా సంగీత దర్శకత్వం వహించారు. కొన్ని చిత్రాలకు నిర్మాతగా కూడా వ్యవహించారు. 1969–72 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన గాయకునిగా కొనసాగారు. 1970లో ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించింది. 1969 నుంచి తరచూ ఘంటశాల అనారోగ్యానికి గురయ్యేవారు. 1971లో ఐరోపా, ఆమెరికాలో ప్రదర్శనలు ఇస్తున్న సమయంలో ఘంటశాలకు గుండెనొప్పి వచ్చింది. హుటాహుటీన అక్కడి ఆసుపత్రికి తరలించారు. అప్పుడే ఆయనకు భగవద్గీత పాడాలనే కోరిక కలిగింది. భగవద్గీత పూర్తి చేసి సినిమా పాటలు పాడుకూడదని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత 1972లో భక్త తుకారాం, జీవన తరంగాలు, దేవుడు చేసిన మనుషులు వంటి హిట్ చిత్రాలకు పాటలు పాడారు. ఘంటశాల గొంతు నుండి జాలువారిన భగవద్గీత శ్లోకాలు నేడు పార్థివ దేహాల వద్ద ఆలపించే పాటలుగా మారాయి. 1974 నాటికి అతని ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. చివరికి 1974 ఫిబ్రవరి 11న ఆస్పత్రిలో కన్నుమూసాడు.

# బద్వేల్ లో రాష్ట్ర మంత్రులు సబిత ఫరూక్

బద్వేలు బద్వేల్ లో రాష్ట్ర మంత్రులు సబితా ఫరూక్ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్నారు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగే ఒక్క కార్యక్రమానికి వెళుతూ మార్గమధ్యంలో బద్వేల్ లో మంత్రులు కాసేపు ఉన్నారు వారిని కూటమి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితేష్ రెడ్డితో వారు స్థానిక తెలుగుదేశం పార్టీ రాజకీయాల గురించి సమస్యల గురించి మాట్లాడడం జరిగింది మంత్రులు పార్టీ కార్యాలయానికి వస్తున్న విషయం తెలిసి కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు పార్టీ కార్యాలయంలో నాయకులు అధికారుల తో కలిసి మంత్రులు అల్పాహారం తీసుకున్నారు కూటమి నాయకుడు బిజెపి అభ్యర్థి బొజ్జ రోశన్న బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగళరెడ్డి పార్టీ నాయకులు బిగ్ బాస్ నాగభూషణం పలువురు నాయకులు మంత్రుల ను కలిసిన వారిలో ఉన్నారు మంత్రులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు

# రాజధాని పై వైసీపీ వాదనేంటీ

విజయవాడ,ఫిబ్రవరి 10,

ఎనిమిది నెలల కిందటి వరకు అదో ముగిసిన కథ. ఇప్పుడది తిరిగి నిలబడుతున్న 8 కోట్ల మంది ఆంధ్రుల ఆత్మగౌరవ ఎజెండా. తుడిపేద్దామనుకున్న చరిత్రను తిరిగి రాస్తున్న సమయంలో.. చావు దెబ్బ తిని కూడా మళ్లీ పాత రాగమే వినిపిస్తోంది వైసీపీ. అసలు ఏపీ కంటూ ఓ రాజధాని లేదని గత ఐదేళ్లు అభాసుపాలు చేసి.. మీ రాజధాని ఏంటని అడిగితే సగటు ఆంధ్రుడు సమాధానం చెప్పుకోలేని పరిస్థితిని క్రియేట్ చేసి ఇప్పుడు మళ్లీ.. కొత్త బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ప్లే చేస్తోంది వైసీపీ. 2015లో ఏపీ రాజధాని అమరావతిగా డిసైడ్ చేసింది అప్పటి టీడీపీ ప్రభుత్వం. అప్పుడు అపోజిషన్ లో ఉన్న వైసీపీ కూడా ఓకే చెప్పింది. కట్ చేస్తే 2019లో పవర్ లోకి రాగానే అపరిచితుడు బయటికి వచ్చాడు. మూడు రాజధానులు అంటూ రోజుకో కథ చెప్పారు. తీరా అటు ప్రజలను ..ఇటు తమ పార్టీని నవ్వుల పాలు చేసిన ఆ నేత.. ఘోరంగా ఓడినా తీరు మార్చుకోవడం లేదు.వైసీపీ పవర్ లో ఉన్నప్పుడు తెరమీదకు వచ్చిందే మూడు రాజధానుల ముచ్చట. లెజిస్లేటివ్ క్యాపిటల్ గా అమరావతి, ఫైనాన్షియల్ క్యాపిటల్ గా విశాఖ, జ్యుడిషియల్ క్యాపిటల్ గా కర్నూల్ అని కొత్త స్టోరీ చెప్పి..లాస్ట్ కు బొక్కబోర్లా పడింది వైసీపీ. చెప్పినట్లుగా విశాఖ నుంచి పాలన ప్రారంభించ లేదు. పోనీ కర్నూలులో హైకోర్టు బెంచ్ ను కూడా ఏర్పాటు చేయలేకపోయింది. అలా ఏపీ రాజధాని ఏంటో క్లారిటీ లేకుండానే ఐదేళ్లు గడిచిపోయాయివైసీపీ హయాంలో రాజధాని అంటే ఓ జోక్ గా చెప్పుకునే పరిస్థితి. సోషల్ మీడియాలో ట్రోల్స్ ను గుర్తు చేసుకుంటే బాధ పడటం తప్ప ఇంకోటి ఉండదు. అదంతా ఒక ఎత్తు అయితే ఎన్నికల్లో వైసీపీ మూడు రాజధానుల స్లోగన్ కు ప్రజలు మూతోడ్ జవాబ్ ఇచ్చారు. విశాఖ క్యాపిటల్ అని గొప్పగా చెప్తే.. ఉత్తరాంధ్ర ప్రజలు ఇచ్చిన తీర్పు చూస్తే దిమ్మతిరిగి బొమ్మ కనిపించింది.కర్నూలు జ్యుడిషియల్ క్యాపిటల్ అంటే కంచుకోట బీటలు వారింది. ఇక అమరావతి చుట్టు పక్కల ప్రజలు కొడితే ముఖం పగిలిపోయింది. ఇంత జరిగి..పబ్లిక్ పల్స్ ఏంటో తెల్సినా కూడా మళ్లీ మూడు రాజధానులపై తమ స్టాండ్ ఏంటో చెప్తామంటోంది వైసీపీ.ఓ రాజకీయ పార్టీకి ప్రజల నిర్ణయమే ముఖ్యం. పబ్లిక్ పల్స్ ను పట్టుకుని డెసిషన్స్ తీసుకుంటేనే మనుగడ ఉంటుంది. కానీ ఇగోకు పోయి..చంద్రబాబు తెచ్చిన అమరావతిని కాదని..అక్కడేదో స్కామ్ జరిగిందని..కొండంత పాట పాడి ఏదో రాగం తీసింది వైసీపీ. సరే అంత చేసినా మూడు రాజధానులను ఇంప్లిమెంట్ చేశారా అంటే అదీ లేదు. పలుసార్లు కోర్టు మొట్టికాయలు వేయడంతో అధికారంలో ఉన్నప్పుడు త్రీ క్యాపిటల్స్ డెసిషన్ ను ఇంప్లిమెంట్ చేయలేకపోయారు.ఇప్పుడు కాకపోతే ఇంకో 40 ఏళ్లకు రాజధాని నిర్మాణం జరిగినా.. అమరావతే క్యాపిటల్..అలా అని ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేదు. ఇప్పుడు అపోజిషన్ లోకి వచ్చాక కూడా తీరు మారకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు ఏపీ ప్రజలు.రాష్ట్రం విడిపోయి పదేళ్లు అయినా రాజధాని లేని రాష్ట్రంగా ఆగం చేసి.. ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్న అమరావతి పనులపై అక్కసు ఎందుకని క్వశ్చన్ చేస్తున్నారు పబ్లిక్. ఇప్పుడు కాకపోతే ఇంకో 40 ఏళ్లకు రాజధాని నిర్మాణం జరిగినా.. అమరావతే క్యాపిటల్.. ఇదే ఫైనల్..మేము ఫిక్స్ అయ్యాం..మీరు డిసైడ్ అయిపోండంటూ వైసీపీకి సూచిస్తున్నారుఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం ముగిసిన అధ్యాయమనుకున్న దాన్ని తెరిచింది. కేంద్రాన్ని బతిమాలో..రిక్వెస్ట్ చేసో..సిచ్యువేషన్స్ వివరించో ఫండ్స్ తెస్తున్నారు సీఎం చంద్రబాబు. నవ్యాంధ్ర రాజధానికి వేల కోట్ల నిధులను తెస్తూ అమరావతిని ఒక రూపునకు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు.ఏపీ ప్రజలు కూడా అమరావతే రాజధాని అని కూడా డిసైడ్ అయిపోయారు. ఈ విషయంలో ఇప్పుడు ఎవరేమి చెప్పినా కొత్త నినాదం తీసుకున్నా అది బూమరాంగ్ అవుతుంది. వైసీపీకి ఈ విషయాలన్నీ తెలియకుండా ఉంటాయా అని అంటున్నారు పబ్లిక్.పైగా రాజధాని అన్నది పబ్లిక్ ఎమోషన్, సెంటిమెంట్ కు సంబంధించిన ఇష్యూ. అలాంటి మ్యాటర్ లో ఆలోచించి మాట్లాడకుండా పిక్చర్ అబీ బాకీ హై అన్నట్లు ప్రగల్బాలు పలికితే మిమ్మల్ని ఎవరూ బాగు చేయలేడంటున్నారు పబ్లిక్. అయితే మూడు రాజధానుల విషయంలో వైసీపీ తన స్టాండ్ మార్చుకోబోతుందన్న చర్చ సాగుతోంది.అందరూ కోరుకునే అమరావతికే జై కొడుతూనే ఇతర ప్రాంతాల అభివృద్ధి అనే నినాదాన్ని ఎత్తుకుంటుందన్న టాక్ వినిపిస్తోంది. త్వరలో తమ స్టాండ్ ఏంటో చెప్తామన్నారు కాబట్టి చూడాలి మరి వైసీపీ వైఖరి ఎలా ఉంటుందో.

# వైసీపీ... ఫ్రమ్... బెంగళూరు..

కడప, ఫిబ్రవరి 10

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఉండరు. ఈ సామెతను నేతలు పదేపదే గుర్తు చేస్తున్నారు. మారిన రాజకీయాలకు ఈ సామెత అతికినట్టు సరిపోతోంది. ఏపీలో మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన తర్వాత ఆ పార్టీ పనైపోయిందని భావించారు. నేతలు సైతం వలసపోవడంతో ఆ పార్టీ మనుగడ కష్టమనన్న వాదన ఆ పార్టీల నేతల్లో బలంగా వినిపిస్తోందివెళ్లిపోతున్న నేతలకు విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ లేదని మూడురోజుల కిందట మీడియా ముఖంగా చెప్పేశారు జగన్. ఆ తర్వాత కొందరు నేతలు రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ లొల్లి కొనసాగుతుండగానే వైసీపీ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపినట్టు ఆ పార్టీ వర్గాల నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది.బెంగుళూరు వేదికగా ఏపీలో కొందరు హార్డ్‌కోర్ కాంగ్రెస్ నేతలతో చర్చలు జరుపు తున్నారట జగన్. ఏపీ విభజన తర్వాత కొందరు కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. మరొకొందరు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం రాజకీయ పరిణామాలను గమనిస్తున్న జగన్, వైఎస్ఆర్‌ను ఆరాధించే నేతలపై వల వేసినట్టు సమాచారం. వారితో ఆయన జరుపుతున్న మంతనాలు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది.కాంగ్రెస్ నుంచి వచ్చే నేతలంతా టీడీపీతోపాటు బీజేపీకి బద్ధ శత్రువులు కూడా. వారిలో ఒకరు సాకే శైలజానాథ్. ఇటీవల వైసీపీ కండువాను కప్పుకున్నారు. తాజాగా మాజీ ఎంపీ, మాటల మాంత్రికుడు ఉండవల్లి అరుణ్ కుమార్ ఫ్యాన్ వైపు అడుగులు చూస్తున్నట్లు తెలుస్తోంది. బెంగుళూరు కేంద్రంగా ఆయనతో జగన్ జరిపిన చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్టు సమాచారం. ఉగాదిలోపు ఆయన వైసీపీలో జాయిన్ కావడం ఖాయమని అంటున్నారు.జగన్ తన ఆలోచనతో వన్ షార్ట్ టూ బర్డ్స్ ఫార్ములాను అమలు చేసినట్టు కనిపిస్తోంది. ఓ వైపు ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలను దెబ్బకొట్టడం. మరోవైపు టీడీపీ బద్ధ వ్యతిరేకులను కూడదీయడంలో ఒక్కో అడుగు ముందుకేస్తున్నారు. తొలుత సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టాలని జగన్ భావించారు.నేతలు వలస పోవడంతో ఆలోచన పడ్డారు జగన్. ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ హార్డ్ కోర్ నేతలు వచ్చారు. ఈ క్రమంలో ఉగాది నుంచి జిల్లాల బాట పట్టాలన్నది జగన్ ఆలోచనగా వైసీపీ నేతల మాట. ఉండవల్లి వస్తే పార్టీ వాయిస్ ప్రజల్లోకి బలంగా వెళ్తుందని భావిస్తోంది ఆ పార్టీ. గతంలో మాదిరిగా ఉండవల్లి బ్యాలెన్స్‌గా మాట్లాడుతారా? అన్నదే అసలు పాయింట్. కొన్నాళ్లుగా మీడియా ముందుకొచ్చిన ప్రతీసారీ ఆయన వైసీపీతోపాటు టీడీపీని దుమ్మెత్తి పోసిన విషయం తెల్సిందే.

=====================

# చిలుకూరు బాలజీ ప్రధానార్చకులు రంగరాజన్ పై విచక్షణారహిత దాడి..

హైదరాబాద్ , ఫిబ్రవరి 11,

తెలంగాణలో ప్రముఖ ఆలయమైన చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు, టెంపుల్ ప్రొటెక్షన్ మూమెంట్ ఫౌండర్ రంగరాజన్ అతని తండ్రి సౌందర్య రాజన్ లపై దాడి జరిగింది. శుక్రవారం జరిగిన దాడి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హిందూ ధర్మం, ఆలయాల వ్యవస్థపై జరుగే దాడులను నిత్యం ప్రశ్నిస్తూ.. రంగరాజన్ ప్రజల్లో అవగాహన కల్పిస్తుంటారు. విదేశాల్లో ఉన్నత ఉద్యోగం మారేసి.. తరాలుగా వారి ఆధీనంలోని చిలుకూరు ఆలయంలో ప్రధానార్చకులుగా పూజాక్రతువులు నిర్వహిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రంగరాజన్ సుపరిచితులు.. అలాంటి వ్యక్తిపై దాడి జరగడం సంచలనంగా మారింది. వివిధ వర్గాలు, సంఘాలు.. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఆలయ ప్రాంగణంలోని రంగరాజన్ ఇంట్లోకి రాత్రివేళ చొరబడిన దుండగులు.. ఆయన, వృద్ధులైన ఆయన తండ్రి పై విచక్షణారహితంగా దాడి చేసి, గాయపరిచారు. ఈ ఘటనకు సంబంధించి.. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ రంగరాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో.. ఈ దాడి ఘటన వెలుగులోకి వచ్చింది. ఇ?ద ఘటనకు సంబంధించిన ఓ వీడియో సైతం బయటకు వచ్చింది. దాంతో.. అన్ని వర్గాల ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి.దేశ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన రంగరాజన్ గారిపై దాడిని రెండు రోజులు అవుతున్న బయటకు రాకుండా గోప్యంగా ఉంచడంపైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రంగరాజన్ సైతం ఈ విషయంపై పూర్తి వివరాలు తెలిపేందుకు నిరాకరించారు. తమపై దాడి జరిగిందని, పోలీసులకు ఫిర్యాదు చేశామని మాత్రమే వెల్లడించారు. అంతకు మించి తాను ఇంకేమి మాట్లాడను అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై విచారణ చేపట్టిన పోలీసులు దాడి కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు తెలిసింది. దాడికి పాల్పడిన వారిలో వీరరాఘవ రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసినట్టు తెలిపారు. మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. త్వరలోనే ఈ ఘటనకు సంబంధించిన వివరాలు తెలుపుతామని, నిందితులను అదుపులోకి తీసుకుంటామని ప్రకటించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు బాలాజీ ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి వచ్చిన కొందరు.. రామ రాజ్యాం స్థాపనకు మద్ధతివ్వాలని కోరారు. అందుకు ఆయన నిరాకరించడంతో వారు వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడ్డారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆయన కుమారుడిపైనా దాడికి పాల్పడ్డారు అని తెలిపారు.రంగరాజన్, సౌందర్య రాజన్ లపై దాడి విషయమై హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా?యి. దాడికి? పాల్పడిన వాళ్లు, అందుకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. సున్నితమైన వ్యవహారం కావడం, హిందూ సంఘాలు, కార్యకర్తలు.. నిరసనలకు దిగే అవకాశం ఉండడంతో పోలీసులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. దాడులకు కారణమైన వాళ్లను పట్టుకునే పనిలో ఉన్నారు.హిందూ సమాజాన్ని భక్తి మార్గం వైపు నడిపించడంలో, వివిధ సమస్యలపై తనదైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంలో చిలుకూరు ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ ముందుంటారు. రాష్ట్రంలో ఎక్కడ సనాతన ధర్మానికి ఇబ్బంది కలిగినా తాను ముందుంటానని చెబుతుంటారు. అలాంటి వ్యక్తిపై దాడితో.. ఆయా వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

# కాంగ్రెస్ లో ఏం జరుగుతోంది...

హైదరాబాద్, ఫిబ్రవరి 11,

తెలంగాణ ఇచ్చిన పార్టీగా పదేళ్ల తర్వాత రాకరాక అధికారం వచ్చింది. మరి దాన్ని నిలుపుకోవాలంటే ఏం చేయాలి.. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలన్నారు. మరి కాంగ్రెస్ వచ్చింది.. కానీ పార్టీలో ఏం జరుగుతోంది? ఏడాదికే జనంలో పలచన అయిపోయేంతగా లుకలుకలు బయటపడాలా? బలహీనంగా ఉన్నా.. బలంగా ఉన్నామనే చెప్పుకోవాలి.. లోపాలుంటే అంతర్గతంగా సరిదిద్దుకోవాలి.. కానీ బహిరంగ విమర్శలు దేనికి? అందరికీ నచ్చే.. అందరూ మెచ్చే నిర్ణయాలే కదా ఇప్పుడు జరుగుతున్నాయి. అంతిమంగా ప్రజలకు మేలు జరిగేవే చేస్తున్నారు కదా.. ఒక్క లైన్ పై ఉండాల్సిన పరిస్థితుల్లో లైన్ దాటితే ఏమవుతుంది అనుకోవచ్చు. కానీ జరిగేది జరుగుతుంది. అందుకే అందరినీ ఒక్కతాటిపైకి తెచ్చేందుకు నిర్వహించిన సీఎల్పీ సమావేశం చాలా ప్రశ్నలకు సమాధానమిచ్చింది. ప్రజాప్రతినిధుల మధ్య సఖ్యత పెరిగేలా వాతావరణం కల్పించింది.రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా సలహాలు, సూచనలు ఇస్తే తప్పకుండా తీసుకోవాలి. ఎదుటివారు చెప్పేది సీఎం సావధానంగా వింటున్నారు. అందరికీ అందుబాటులో ఉన్నారు. ఎవరు వచ్చినా కాదనకుండా కలుస్తున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి లేదు కదా. తమ నియోజకవర్గానికి ఇది కావాలి అని వెళ్తే కాదనకుండా చేస్తున్న పరిస్థితి చూడడం లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ లో సిచ్యువేషన్ ఎలా ఉందంటే చాలా మంది రిలాక్స్ మోడ్ లో కనిపిస్తున్నారు. అందుకే లేటెస్ట్ గా పెట్టిన సీఎల్పీ మీటింగ్ ఒక అలర్ట్ అయితే ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21 వేల కోట్ల రుణమాఫీ చేసినా.. 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినా దాన్ని అందిపుచ్చుకోవడం లేదన్న చర్చ అయితే నడుస్తోంది. పైరవీలు, పరేషాన్లు ఎందుకన్న టాక్ కూడా నడుస్తోంది.జనంలో ఉండకుండా.. చేసింది గొప్పగా ప్రచారం చేసుకోకుండా తిప్పలెందుకన్న టాక్ కూడా వచ్చింది. పార్టీ లీడర్ షిప్ లైన్ లో పని చేయాల్సిన బాధ్యత లేదా? పార్టీ ఫస్ట్ పర్సన్ సెకండ్ అని పీసీసీ చీఫ్ ఎందుకు అనాల్సి వస్తోందన్నది హస్తం పార్టీలో ఇప్పుడు అందరూ ఆలోచించుకోవాల్సిన టైమ్. నాకేమిస్తారు.. నాకేం కావాలి.. బదులు పార్టీకి ఏం కావాలి.. జనంలో ఇంకా బలం పెంచుకోవడం ఎలా అన్న యాంగిల్ లో ఆలోచిస్తే పదవులు వాటంతటవే వస్తాయన్న చిన్న లాజిక్ మిస్ అయితే ఎలా? అందుకే ఇంట్రాస్పెక్షన్ చేసుకోవాల్సిన టైం వచ్చేసిందన్నది ఇప్పుడు వస్తున్న మాట. సమస్య ఉంది.. పరిష్కారం కావాలి.. అంత మాత్రానికే సీక్రెట్ మీటింగ్స్ డిన్నర్ మీటింగ్స్ ఎందుకన్నది పార్టీ మాట.తెలివితో పాటు నిజాయితీ, నమ్మకం కూడా ముఖ్యమే.. లోపల ఒకలా.. బయట ఒకలా ఉంటే కుదురుతుందా? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ వైపు ఎడ్జ్ పెరిగినా.. రేవంత్ రెడ్డి దూకుడుతో అంతా కాంగ్రెస్ వైపు టర్న్ అయింది. అప్పుడున్న టీమ్ వర్క్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కంటిన్యూ అయితే ఇంకా బలం పుంజుకుంటారని తెలియదా..? ఇది పోటీ యుగం. కళ్లు మూసి తెరిచేలోపు చాలా జరిగిపోతుంటాయి. సహజంగానే అధికారంలో ఉన్న వారిపై అన్ని వైపుల నుంచి ఫోకస్ ఉంటుంది. విమర్శలు వచ్చి పడుతూనే ఉంటాయి. వాటిని ఎదుర్కోకుండా.. విమర్శలు పెరిగేలా వాతావరణం సృష్టిస్తే నష్టం జరిగేదెవరికన్నది చర్చకు పెట్టిన మ్యాటర్.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తూనే ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ఫోకస్ పెట్టింది. మహిళలకు ఫ్రీ బస్సు వచ్చింది. 200 యూనిట్ల దాకా ఫ్రీ కరెంట్ వస్తోంది. 500 రూపాయలకే సిలిండర్లు ఇస్తున్నారు. తాలు తప్ప తేమ ఇలా కొర్రీలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి రైతుల అకౌంట్లలో వేశారు. గత పదేళ్లతో పోలిస్తే వచ్చిన మార్పు ఇది కాదా.. రోజుల తరబడి కల్లాల్లో ధాన్యం అమ్మేందుకు ఎదురు చూసిన ఇదే రైతులు త్వరత్వరగా ఇప్పుడు అమ్మేయలేదా.. అంతెందుకు సన్నాలు పండించిన వాళ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా?25 లక్షల రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది వాస్తవం కాదా? అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31 వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు ఇవ్వడం, ఏడాది తిరగక ముందే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇవే కాదు.. గత పదేళు తొక్కిపెట్టిన రేషన్ కార్డులకు మోక్షం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. రైతు భరోసా ఎకరానికి 6 వేలు వరుసగా అందుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం షురువైంది. ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెరిగింది. ఇంత జరుగుతున్నా.. ఇంత చేసినా చెప్పుకోవడంలో వెనుకబడుతున్నది ఎవరు? ఈ పథకాలన్నీ అర్హులకు ఇప్పించుకోవడం ఎమ్మెల్యేల బాధ్యత కాదా? అక్రమార్కులు చెరబట్టిన చెరువులకు హైడ్రాతో విముక్తి కల్పిస్తున్నారు. జనంతో పాటు పర్యావరణం కూడా ముఖ్యమే కదా. మంచిని జనం ఆహ్వానిస్తారు. దాన్నే చెప్పుకోవడం ముఖ్యం.ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి పంపడం, అలాగే కులగణన చేసి బీసీలకు మేలు చేయాలన్న ఆలోచనతో దాన్ని పట్టాలెక్కించడాన్ని ఆహ్వానించాల్సిన బాధ్యత కాంగ్రెస్ సభ్యులదే. మరి జనానికి వాటిని వివరించడం కష్టమవుతోందా.. ఓవైపు లక్ష మంది ఎన్యుమరేటర్లను పెట్టి.. వారిలో ఒక్కొక్కరికి 150 ఇండ్లు ఇచ్చి 60 రోజుల్లో పకడ్బందీగా సర్వే చేయిస్తే దాన్ని రాంగ్ డైవర్షన్ లో తీసుకెళ్లడం కరెక్టేనా? అసలు ఇన్నాళ్లు బీసీలకు మేలు జరగాలన్న ఆలోచనే జరగలేదు. కనీసం ఇప్పుడైనా ఓ ముందడుగు పడిందని గుర్తించలేకపోతున్నారెందుకు? అది కూడా లేకపోతే ఏదీ రాదు అన్నది గ్రహించలేకపోతున్నారా.. విపక్షాల లైన్ లో కాంగ్రెస్ చేసిన గొప్పపనిని తక్కువ చేసి చూపించుకుంటే నష్టపోయేది ఎవరు? ఆలోచించుకోవాలి.మరో ముఖ్యమైన సమస్య. మంత్రులు, ఎమ్మెల్యేలకు గ్యాప్ ఎందుకు వస్తోంది.. ఎమ్మెల్యేలు కార్యకర్తలకు మధ్య గ్యాప్ ఇలాగే ఉంటే కష్టం కాదా.. అన్నది ఇంకో పాయింట్. ఇదే విషయంపై మున్షి ఘాటుగా వార్నింగ్ ఇచ్చారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. విపక్షంలో ఉన్నప్పుడే కార్యకర్తలను గుర్తు పెట్టుకోవడం కాదు.. అధికారంలో ఉన్నప్పుడు కూడా వారి సాదకబాధకాలు వినాలన్న పాయింట్ తెరపైకి వస్తోంది. ఇవన్నీ వదిలేసి పైరవీలు, పదవులు అంటూ తిరిగితే ఐదేళ్ల తర్వాత ఏం జరుగుతుందో గ్రహించలేరా? అన్నది సమీక్షించుకోవాల్సిన టైమ్ వచ్చేసింది.గ్రామీణ రోడ్లన్నీ బాగు చేస్తున్నారు. ఆపకుండా నిధులు ఇస్తున్నారు. ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దగ్గరుండి నియోజకవర్గం బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తోంది నాయకత్వం. గతంలో ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే ప్రయారిటీ ఇచ్చి మిగితా ప్రాజెక్టులను అడ్డంగా బుక్ చేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక అన్ని ప్రాంతాలకూ బెనిఫిట్ జరగాలన్న ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రయారిటీ ఇస్తున్నారు. ఇవన్నీ చెప్పుకోకపోతే ఎలా.. దగ్గరుండి చూసుకోకపోతే ఎలా.. అన్నది చర్చకు వస్తోంది.

# బరిలో ఉంటామన్న కడియం శ్రీహరి

వరంగల్ , ఫిబ్రవరి 11, (న్యూస్ పల్స్)

పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు.కొద్దిరోజులుగా తమ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని భారత రాష్ట్ర సమితి హైకోర్టు, సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతోంది. కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని.. ఆ ఎమ్మెల్యేలపై వేటు పడుతుందని చెబుతోంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహ అధ్యక్షుడు కేటీఆర్ పట్టుదలని విక్రమార్కుడి లాగా న్యాయస్థానాలలో పోరాటాలు చేస్తున్నారు.కానీ అదే తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితిలోకి రెండు పర్యాయాలు ఎందుకు ఆహ్వానించారో మాత్రం కేటీఆర్ చెప్పడు. పైగా దానిని ప్రజాస్వామ్య విజయంగా చెబుతుంటాడు. 36 మంది ఎమ్మెల్యేలను తన పార్టీలోకి చేర్చుకోవడానికి నాడు భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ రాజకీయ పునరేకీకరణగా అభివర్ణించారు. అంతేకాదు అది రాజకీయాలలో గుణాత్మకమైన మార్పుకు నాంది పలికిందని జబ్బలు చేర్చుకున్నారు. పైగా ఎమ్మెల్యేలను ఆయా పార్టీలు కాపాడుకోవాలని.. మా విధానాలు నచ్చి వారు మా పార్టీలో చేరితే మేము ఎందుకు వద్దంటామని కెసిఆర్ సుభాషితాలు చెప్పారు. కానీ ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతున్నారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టి కోర్టులలో కేసులు వేసి.. ప్రజాస్వామ్య సూత్రాల గురించి వల్లిస్తున్నారు. అదేంటో అధికారం కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి పూర్తిగా ప్రజాస్వామ్య ధోరణిలో వెళు ్తంది. అదే అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించిందో ఆ పార్టీ పెద్దలు మర్చిపోయారు కాబోలు. ఇటీవల కేటీఆర్ ఢిల్లీ వెళ్ళినప్పుడు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటువేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశం పెట్టి మరీ విమర్శలు చేశారు..పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఉప ఎన్నికలు వచ్చిన ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. పారిపోయే పరిస్థితి అసలే లేదని తేల్చి చెప్పారు. ఫిరాయింపులపై మాట్లాడే అవకాశం భారత రాష్ట్ర సమితి పార్టీకి ఎక్కడిదని ఆయన అన్నారు.. గడచిన పది సంవత్సరాలలో 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితి లోకి చేర్చుకొని.. మంత్రులను చేసిన ఘనత ఎవరిదని ప్రశ్నించారు.." ప్రజాస్వామ్య విలువల గురించి భారత రాష్ట్ర సమితి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుంది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ భయపడేది లేదు. నేను ప్రజల మనిషిని. ప్రజల్లో ఉన్న మనిషిని. ఎన్నికలను కచ్చితంగా ఎదుర్కొంటాను. కచ్చితంగా ప్రజల మెప్పు మరోసారి పొందుతాను. అందులో అనుమానం లేదు. నేను ప్రజలలో నుంచి వచ్చిన నాయకుడిని. రబ్బర్ స్టాంప్ నాయకుడిని కాదు.. నాకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఎన్నో పదవులు అనుభవించాను. అన్నింటికీ న్యాయం చేశాను. ఇప్పుడు కూడా నన్ను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేస్తూనే ఉన్నాను. ఇలాంటి ప్రతి ఘటనలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటానని" కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు.. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు భారత రాష్ట్రపతి వరంగల్ పార్లమెంటు స్థానాన్ని కేటాయించింది. అయితే దానిని తప్పుపడుతూ కడియం కావ్య.. తాను భారత రాష్ట్ర సమితి నుంచి పోటీ చేయలేనని.. ఆ పార్టీలో ఉండలేనని.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పార్టీలో తాను కొనసాగలేనని కేసీఆర్ కు లేఖ రాసింది. అంతేకాదు వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి విజయం సాధించింది..

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు:

సిద్దిపేట సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (జీ )నుండి (ట ) మరియు 22 (2) (జీ) ఢ ( ఎ), ఢ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఔనీ ఎచీ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం. 12-02-2025 ఉదయం 6:00 నుండి 27-02-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు 12-02-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 27-02-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 టఎ (ం), 45టఎ (ం), 65టఎ (ం), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ ఢ కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు.

# ఢిల్లీ సీఎం ఎవరు...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

నెంబర్ వన్ పర్వేష్ సింగ్ వర్మ. ఢిల్లీ సీఎం రేసులో ఈయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మ. ఆయన వరుసగా రెండు సార్లు పశ్చిమ ఢిల్లీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఆయన 5.78 లక్షల ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఇది ఢిల్లీ చరిత్రలో అతిపెద్ద విజయం. ఈసారి న్యూఢిల్లీ అసెంబ్లీ సీటులో మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను 4,099 ఓట్ల తేడాతో ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు పర్వేష్ వర్మ. ఇక పర్వేష్‌కు బాల్యం నుంచి ఖీూతో అనుబంధం ఉంది. ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. జాట్ సామాజిక వర్గానికి చెందిన పర్వేష్ వర్మను ముఖ్యమంత్రిని చేయడం ద్వారా రైతు ఉద్యమాన్ని నీరుగార్చేందుకు బీజేపీ ప్రయత్నించవచ్చనే వాదన వినిపిస్తోంది. ఇక పశ్చిమ యూపీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అత్యంత బలమైన జాట్ సామాజిక వర్గానికి చెందిన నేత పర్వేష్. ఈయనను సీఎం చేస్తే?ఆయా రాష్ట్రాల్లోని జాట్ సామాజిక వర్గాన్ని బీజేపీ తనవైపునకు తిప్పుకునే చాన్స్ ఉంటుంది. ఇక గెలిచిన వెంటనే అమిత్ షాను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు పర్వేష్. ఇది కూడా ఆయనకు కలిసివచ్చే అంశమే.ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న రెండో పేరు సతీష్ ఉపాధ్యాయ్. ఢిల్లీ బీజేపీ ప్రెసిడెంట్‌గా చేసిన అనుభవం ఈయనకు ఉంది. ఈయన బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన నేత. ప్రస్తుతం ఎన్డీఎంసి వైస్ చైర్మన్‌గా ఉన్నారు. పరిపాలనా అనుభవం కూడా ఉంది. పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్‌తో బలమైన అనుబంధం ఉంది. ఢిల్లీలో 12 నుంచి 14 శాతం బ్రాహ్మణులు ఉంటారు కాబట్టి?ఈయన పేరు కూడా అధిష్టానం పరిశీలనలో ఉంది.ఇక ఈ రేసులో వినిపిస్తున్న మూడో పేరు ఆశీష్ సూద్. ప్రస్తుతం ఢిల్లీలో బీజేపీకి పంజాబీ ఫేస్ ఈయన. పార్టీలో పంజాబీలకు ఈయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. ప్రస్తుతం గోవా ఇన్‌చార్జ్, జమ్మూ కాశ్మీర్ సహ-ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. కేంద్ర నాయకులతో సన్నిహిత సంబంధాలున్నాయి. ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కూడా పనిచేశారురేసులో నెంబర్ 4?జితేంద్ర మహాజన్. వైశ్య సామాజికవర్గానికి చెందిన నేత. ఈయనకు ఖీూతో సత్సంబంధాలున్నాయి.ఇక ఈ రేసులో వినిపిస్తున్న ఐదో పేరు విజేందర్ గుప్తాది. వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఈయన, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ హవా ఉన్నప్పటికీ, ఈయన గెలిచారు.ఇక ఢిల్లీ సీఎం రేసులో మంజీందర్ సింగ్ సిర్సా పేరు కూడా వినిపిస్తోంది. 2013, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో శిరోమణి అకాలీదళ్ టికెట్‌పై విజయం సాధించారు. తర్వాత రాజౌరి గార్డెన్ నుండి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన 2021లో శిరోమణి అకాలీదళ్‌ను వీడి బీజేపీలో చేరారు. ఢిల్లీలోని సిక్కు సమాజానికి అండగా నిలిచారు. మంజీందర్ సింగ్ సిర్సాకు సీఎంగా అవకాశం ఇస్తే?పంజాబ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు బీజేపీకి అవకాశం దక్కుతుంది. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి.

=======================


# మణిపూర్ లో ఏం జరుగుతోంది...

ఇంపాల్, ఫిబ్రవరి 10, (

కొంతకాలంగా ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ లో దారుణమైన అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి.. అక్కడ ఉన్న రెండు తెగలు ఒకరిపై ఒకరు దాడు లు చేసుకుంటున్నారు. పరస్పరం దాడి చేసి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ అల్లర్లు అంతకంతకు పెరగడంతో అంతర్జాతీయ సమస్యగా మారిపోయింది. ఈ అలర్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని తీవ్రంగా ఇరకాటంలో పెట్టాయి. ఈ విషయంపై చర్చకు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టు పట్టింది. పార్లమెంట్, రాజ్యసభను స్తంభింపజేసింది. రోజుల తరబడి ఈ విషయంపై పార్లమెంటులో రచ్చ జరగడంతో భారతీయ జనతా పార్టీకి సమాధానం చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయింది. అక్కడ అల్లర్లను తగ్గించడానికి భారతీయ జనతా పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరికి ఇంటర్నెట్ సేవలను కూడా స్తంభింపజేసింది. గత ఏడాది మణిపూర్ ప్రాంతంలో చోటు చేసుకున్న అల్లర్లలో దారుణం జరిగింది. ఓ వివాహితను వివస్త్రను చేసి ఊరేగించిన తీరు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అయితే ఈ ఘటనను ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర పార్టీలు తీవ్రంగా ఖండించాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించాయి. అయితే ఈ ప్రభావం 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించింది. బిజెపి తక్కువ సీట్లు గెలుచుకోవడానికి ఈ ఘటన కూడా ఒక కారణమైంది. అయితే మణిపూర్ మరకను తుడిచి వేయడానికి బిజెపి అధినాయకత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. అయితే మణిపూర్ ప్రాంతంలో ఇప్పటికీ అల్లర్లు జరుగుతున్న నేపథ్యంలో.. బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఇదే అదునుగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సరికొత్త ఎత్తు వేసింది. మరి ముఖ్యమంత్రిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటిస్తామని శనివారం వెల్లడించింది.అవిశ్వాసం ప్రకటిస్తామని కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రకటించిన నేపథ్యంలో.. ఆదివారం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం ఈ నిర్ణయం తీసుకున్నారు.. మణిపూర్ ప్రాంతంలో జరుగుతున్న అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసినట్టు ఆయన ప్రకటించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిసిన తర్వాత బీరెన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. తన రాజీనామా లేఖను గవర్నర్ అజయ్ భల్లాకు పంపించారు. కాగా, ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఒక్కరోజులోనే బిజెపి ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయడం విశేషం. ఇది నైతికంగా కాంగ్రెస్ పార్టీకి కాస్త ఉపశమనం కలిగించింది. అయితే బీరెన్ సింగ్ రాజీనామా చేసినంతమాత్రాన మణిపూర్ విషయాన్ని అంత సులువుగా వదిలిపెట్టబోమని.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీపై ఉ ందని.. అప్పటిదాకా ప్రభుత్వాన్ని తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.." సోమవారం మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని ప్రకటించిన తర్వాత.. మణిపూర్ ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఇది నైతికంగా మేము సాధించిన విజయం. కాకపోతే ఇందులో రాజకీయాలు చూసుకోవడం లేదు. మణిపూర్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని మేము కోరుకుంటున్నాం. బిజెపి అధినాయకత్వం ఆదేశాగా అడుగులు వేయకపోతే ప్రతిపక్ష పార్టీగా మా బాధ్యతను మేము నిర్వర్తిస్తాం. కచ్చితంగా ఉద్యమాలు చేస్తామని" కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# పాపం...బండ్లగణేష్..

హైదరాబాద్ ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)



బండ్ల గణేష్ ఈ పేరుతో పరిచయం అక్కర్లేదు. ఆయన స్పీచులు, మాటలు, పంచ్‌లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిన విషయమే. తను స్టేజ్ ఎక్కితే చాలు పూనకాలు వచ్చేస్తాయి. తన చేతికి మైక్ దొరికితే పంచుల వర్షం కురిపిస్తుంటారు. ఇక సోషల్ మీడియాలో అప్పుడప్పుడు కౌంటర్లు వేస్తుంటారు. ఆడియో కాల్ లీక్‌లతో కాంట్రవర్సీల్లో ఇరుకుతుంటారు. ఇక కొన్ని సార్లు ట్విట్టర్లో తన బాధను, ఆవేదనను వ్యక్తం చేస్తుంటారు. ఒక్కోసారి బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు, పెట్టిన ట్వీట్లు సంచలనంగా మారిపోయి.. వివాదాలకు కారణం అవుతుంటాయి. అయినా ఆయన తగ్గేదేలే అంటారు. ముఖ్యంగా అప్పట్లో ఎన్నికల సమయంలో చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల్లో ఎంతటి చర్చనీయాంశంగా మారిపోయాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇదే విషయాన్ని ఆయన సరిలేరు మీకెవ్వరు సినిమాలో సందర్భానుసారం వచ్చే డైలాగులో కూడా చెప్పుకొచ్చారుటైం బాలేకపోతే తాడే పామై కరొవచ్చు అనే సామెత బండ్ల గణేష్ కు కరెక్టుగా సరిపోతుంది. మన టైం నడిచినప్పుడు శత్రువు కూడా శభాష్ అని పొగుడుతుంటారు. అదే టైం బ్యాడ్ అయితే నిక్కరు వేసుకోవడం రానోడు కూడా సూటూ బూటూ ఎలా వేసుకోవాలో క్లాసులు పీకుతుంటారు. ఆ మధ్య 'గేమ్ ఛేంజర్' సినిమా సంక్రాంతికి రిలీజ్ అయి డిజాస్టర్ కావడంతో డైరెక్టర్ శంకర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి.. కీ ప్యాడ్ ఫోన్ నుంచి యాపిల్ 16వ వెర్షన్‌లోకి వచ్చేశామన్నారు.. ఫోన్ అప్డేట్ కాకపోతేనే అప్ డేట్ కాలేదని తెగ ఫీల్ అయిపోతాం. మనిషి అప్డేట్ కాకపోతే ఎట్టా.. 20 సంవత్సరాల ముందు నోకియా వాడాను.. నాకు అదే సెంటిమెంట్.. అది బ్లాక్ బస్టర్ ఫోన్ అంటే కుదరదు. ప్రతి మనిషి.. ప్రతి హీరో.. ప్రతి డైరెక్టర్.. ప్రతి నిర్మాత అప్డేట్ కావాల్సిందే అంటూ కామెంట్ చేశారు. అవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయిమరో సందర్భంలో జీవితంలో ఎవరిని నమ్మొద్దు మిమ్మలను మీరే నమ్ముకోవాలని సూచించారు. ఎవరి దగ్గర నుంచైనా సాయం ఆశిస్తే బిచ్చగాల్లలా చూస్తారంటూ సూక్తి వాక్యాలు కూడా చెప్పారు. కొన్నాళ్లుగా బండ్ల గణేష్ అయితే ఇకపై పూర్తిగా సినిమాల మీదే తన ఫోకస్ పెట్టాలని భావిస్తున్నారు. రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. తాజాగా ఆయనకు సంబంధించిన ఓ వీడియో తెగ వైరల్ అవుతుంది. అందులో తాను ఇన్నేళ్ల తర్వాత ఏదో వైరాగ్యం తెచ్చుకున్నట్లు అనిపిస్తున్నారు. నా తలరాత నేను ఏం మాట్లాడినా అలా జరుగుతుందంటూ చెప్పుకొచ్చారు. ఇంత వైరాగ్యం ఎందుకొచ్చింది బండ్లన్న అంటూ ఆయన అభిమానులు కామెంట్స్ చేశారు. గబ్బర్ సింగ్ రీ రిలీజ్ హంగామాలో బండ్లన్న మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి ఇంతలోనే ఇలా వైరాగ్యంలో మాట్లాడడం కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

# కొత్త రేషన్ కార్డులపై గందరగోళం..

హైదరాబాద్ , ఫిబ్రవరి 11, (న్యూస్ పల్స్)

తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి ముందుకు వచ్చింది. ఈమేరకు అర్హులను గుర్తించేందుకు గ్రామ/వార్డు సభలు నిర్వహించింది. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి అనుమతి ఇచ్చింది. ఇప్పటికే మండలానికి ఒక గ్రామంలో ఎంపిక చేసిన అర్హులకు కార్డులు జారీ చేశారు. మిగతావారు మీ సేవ కేంద్రాల్లో దరకాస్తు చేసుకోవచ్చని ఆప్షన్ ఇచ్చింది. అయితే దీనిపై గందరగోళం నెలకొంది. అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ డైరెక్టర్ సివిల్ సప్లయ్ అధికారులకు లేఖ రాశారు. 24 గంటలు గడవక ముందే తన నిర్ణయం మార్చుకుంది. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ సమయంలో లిఖిత పూర్వకం దరఖాస్తులు పరిశీలనకే ప్రస్తుతం పరిమితం కావాలని నిర్ణయించింది. దీంతో మీసేవ కేంద్రాలకు పరుగులు పెట్టిన ప్రజలు అయోమయానికి గురయ్యారు. ఉదయం సైట్ ఓపెన్ అయి.. ఆ వెంటనే క్లోజ్ కావడంతో గందరగోలం నెలకొందికాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన, ప్రజావాణి, ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తాజాగా పౌరసరఫరాల శాఖ ఈసేవ డైరెక్టర్‌కు కూడా లేఖ రాసింది. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చే దరఖాస్తులను తెలంగాణ వ్యాప్తంగా అన్ని మీసేవ కేంద్రాల్లో స్వీకరించాలని లేఖలో పేర్కొంది. ఈమేరకు అదే రోజు రాత్రి 8:30 గంటలకు మీ సేవ వెబ్‌సైట్‌లో ఆప్షన్ ఇచ్చింది. శనివారం ఉ దయం వరకు ఆప్షన్ ఉంది. శనివారం ఉదయం ఈ ఆప్షన్ మాయమైంది. అప్పటికే అర్హులు మీసేవ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. అయితే ఆప్షన్ తొలగించిన విషయం తెలియని మీసే వకేంద్రాల నిర్వాహకుల దరఖాస్తుల స్వీకరణకు ప్రయత్నించారు. తర్వాత ఆప్షన తొలగించిన విషయం గుర్తించి విషయం చెప్పడంతో అందరూ నిరాశగా వెనుదిరిగారు. దీనిపై సివిల్ సప్లయ్ అధికారులు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రజావాణి దరఖాస్తులను మాత్రమే ప్రాసెస్ చేస్తామని తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

హైదరాబాద్ , ఫిబ్రవరి 11

స్థానిక ఎన్నికల సమరానికి తెలంగాణ సిద్ధం కాబోతుంది..! ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఎన్నికల సంఘం నుంచి అధికారికంగా ప్రకటన రానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. త్వరలోనే షెడ్యూల్ వెల్లడయ్యే సూచనలు ఉన్నాయి.స్థానిక ఎన్నికల విషయంలో ఎన్నికల సంఘం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. సిబ్బంది శిక్షణ, ఎన్నికల నిర్వహణ విషయంలో పక్కా ప్రణాళికలను సిద్ధం చేసే పనిలో పడింది. ఇదే విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు కూడా చేస్తోంది. ఇదిలా ఉంటే మరోవైపు షెడ్యూల్ రాకముందే ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టే పనిలో పడ్డాయి.రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ? ఈసారి పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది. క్షేత్రస్థాయిలో ఉన్న నేతలు కూడా?. పార్టీ గెలుపు కోసం కృషి చేసే దిశగా అడుగులు వేసే పనిలో ఉన్నారు. హస్తం జెండా ఎగరవేయటమే లక్ష్యంగా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పావులు కదిపేస్తున్నారు. షెడ్యూల్ వచ్చే నాటికే గ్రౌండ్ క్లియర్ గా ఉండాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. ఇక అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోని స్థానిక పోరులో సత్తా చాటాలని బీఆర్ఎస్ తో పాటు బీజేపీ చూస్తున్నాయి.రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని ఆశావాహులు పావులు కదిపేస్తున్నారు. రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రాగానే? మరింత దూసుకెళ్లాలని భావిస్తున్నారు. చాలా రోజులుగా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. గెలుపు కోసం అవసరమైన అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈసీ నుంచి ప్రకటన వెలువడితే? పల్లెల్లో పొలిటికల్ హీట్ మరింత పెరగనుంది.

స్థానిక ఎన్నికలు – ముఖ్యమైన అంశాలు:



రాష్ర్టంలోని గ్రామపంచాయతీల్లోని సర్పంచ్ లో పదవీ కాలం గతేడాది జనవరి 31వతో ముగిసింది. ఆ తర్వాత నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.

2024 జూన్ మాసంలోనే ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం కూడా ముగిసింది. ఈ స్థానాలకు కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది.

పదవీకాలం ముగిసిన తర్వాత వెంటనే నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ? ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత కుల గణన కార్యక్రమం చేపట్టడంతో ఆలస్యమైంది.

ఈ ఫిబ్రవరి నెలలోనే స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అకాశం ఉంది. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉ ంటాయా..? లేక పంచాయతీ ఎన్నికలు ఉంటాయా..? అనే దానిపై ప్రకటన వెలువడాల్సి ఉంటుంది.

బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందనుంది. దీనిపై చర్చించి? స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల కోటాను ప్రభుత్వం ఖరారు చేసే అవకాశం ఉంది.

రిజర్వేషన్ల కోటా ఖరారైన తర్వాత పాటు ఎన్నికల తేదీలపైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ప్రభుత్వం తన నిర్ణయాన్ని తెలియజేసే అవకాశం ఉంటుంది. సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే వెంటనే ఎన్నికల ప్రకటన ఉంటుంది.

పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం అధికారులు, సిబ్బందికి ఫిబ్రవరి 15లోగా శిక్షణ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లోని ఎన్నికల సిబ్బందికి వెంటనే శిక్షణ ప్రారంభించి పూర్తి చేయాలని సూచించింది.

ఇప్పటికే గ్రామ పంచాయతీల ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను ఈసీ గుర్తించింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సైతం సిద్ధం చేయాలని స్పష్టం చేసింది. ఆ దిశగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా ముసాయిదాలను కూడా దిశానిర్దేశం చేసింది.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీల గుర్తులపై ఎన్నికల సంఘం శుక్రవారం నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది.

ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించనుంది. ఈలోపు ఎన్నికల షెడ్యూల్ పై స్పష్టత వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## వైభవంగా ద్రాక్షారామ భీమేశ్వరుడి కళ్యాణోత్సవాలు

ఏలూరు ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

ప్రసిద్ధిగాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి రుద్రాభిషేకం పంచామృత లతో అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా స్వామివారి నగరోత్స వం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అలంకరించిన కళ్యాణమూర్తులకు సుముహూర్తంలో ఆలయ వేద పండితులు అర్చకులు సాంప్రదా య పద్ధతిలో శాస్త్రోక్తంగా కళ్యా ణం జరిపించారు. స్వామివారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం కుటుంబ సమేతంగా కళ్యాణోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణ మండపం లో భీమేశ్వర స్వామి వారికి మాణిక్యమ్మ అమ్మవారికి వివాహం జరిపించారు. పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు భక్తులు కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు.

## ఈ నెల 18 నుంచి యాదాద్రి లో మహా కుంభాభిషేకం

యాదాద్రి ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య క్షేత్రం విమాన రాజగోపురం బంగారు తాపడం, మహా కుంభాభిషేకం ఈనెల 18 నుండి 23వ తేదీన ఉదయం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారని , రాష్ట్ర నలుమూలలే కాకుండా దేశవ్యాప్తంగా ఉండే స్వామివారి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. బంగారు శిఖరం యొక్క ఆకృతులను కనుల పండగగా తిలకించవచ్చు. బంగారు తాపడాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహాగోపురానికి వాటిని బిగించడం జరిగింది..

## మహాకుంభమేళాలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ప్రయాగ్ రాజ్ ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళాలో పాల్గోన్నారు. ఉదయం గం. 5.10 నిమిషాలకు ప్రయాగరాజ్ లోని సంగం ఘాట్ లో పున్యస్నానం ఆచరించారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలని సంగం ఘాట్ లో ప్రత్యేక పూజలు చేసినట్లు మంత్రి తెలిపారు, × మంత్రికి వేదపండితులు వేదాశ్వీర్వచనం ఇచ్చారు. తరువాత శ్రీ బడే హనుమాన్ జీ దేవాలయాన్ని సందర్శించి హనుమంతుడికి మొుక్కులు సమర్పించారు.

## సమ్మెకు సిద్ధమయిన ఆర్టీసీ మజ్దూర్ యూనియన్

హైదరాబాద్ ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ సమస్యపై ఎన్ని మార్లు వినతి పత్రాలు సమర్పించిన కూడా ఎటువంటి సమాధానం రాకపోవడంతో సమ్మె కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరుగుతుందని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ థామస్ రెడ్డి పిలుపునిచ్చారు. గత 15 రోజులు క్రితం ఆర్టిసి ఎండి సజ్జనార్ కు వినతి పత్రాలు సమర్పించడంతో మంత్రి, ఉన్నతాధికారులతో సమీక్షించి వివరిస్తాననీ చెప్పి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ధ్వజమెత్తారు. 2 వేల 7 కోట్ల ఆర్టిసి కార్మికుల డబ్బులను ప్రభుత్వం తీసుకొని మొండి చేయి చూపిస్తుందని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించుకుంటే సమ్మె బాట పడతామని హెచ్చరించారు.

## కిరణ్ రాయల్ పై పోలీసులకు పిర్యాదు

తిరుపతి కిరణ్ రాయల్ వ్యవహారం పై బాధితురాలు లక్ష్మి సోమవారం నాడు ఎస్పీ ను కలిసి గ్రీవెన్స్ లో పిర్యాదు చేసారు. న్యాయం చేయాలని, కిరణ్ రాయల్ చేసిన అన్యాయం మొత్తం ఆధారాలు తో సహా అందజేసారు. డబ్బులు ఉన్నంత వరకు కిరణ్ రాయల్ నన్ను వాడుకున్నాడు. నా పిల్లలు భవిష్యత్ కోసం పోరాటం చేస్తున్నా. కిలాడి లేడీ అంటూ నాపై అసత్య ప్రచారం చేస్తున్నాడు కిరణ్ రాయల్ అని అన్నారు. అతని మాయ మాటలకు మోసపోయాను,నా పై లక్ష రూపాయలకు చెక్ బౌన్స్ కేసు ఉంది. అతనికి, నాకు కేసులు ఉన్నాయి. నిజం ఎప్పటికైన బయట పడుతుంది. నా కుటుంబ సభ్యులు నన్ను దూరం పెట్టారు, నా బిడ్డకు సర్జరీ కు డబ్బులు అడిగితే , నాదగ్గర నుంచి ఖాళీ చెక్ తీసుకున్నాడు. నాపై నిందలు వేస్తున్నారు..నన్ను ఎంతో అవమానించాడు. నా వెనక పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ ఉన్నారు అంటూ భయపెట్టాడు. ఎన్నికలు అయిపోగానే మొత్తం నగదు తిరిగి ఇచ్చేస్తా అని చెప్పాడు, నేను నమ్మాను,మోస పోయాను. కిరణ్ రాయల్ కు అమ్మాయిలను మోసం చేయమని పవన్ కల్యాణ్ చెప్పారా . పార్టీకి దూరంగా ఉండాలి అని జనసేన ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. 2013 నుంచి కిరణ్ రాయల్ తో సంబంధాలు ఉన్నాయి 2015 తో ముగిశాయి అంటూ అసత్య ప్రచారం చేశాడు. మానస అనే అమ్మాయిని మోసం చేశాడు, అమ్మాయి జీవితం నాశనం చేశాడు. ఆ తర్వాత నేను వచ్చాను..నేను కాక వేరొక అమ్మాయి తో చనువుగా ఉన్నాడు, కిరణ్ రాయల్ మోసగాడు అని చెప్పాను. ఆ అమ్మాయి జీవితం ఇబ్బంది పెట్టవద్దు అనుకుని ఇన్నాళ్లు బయట పెట్టలేదు. నాకు ఏపార్టీ మద్దతు లేదు,

# ఎమ్మెల్సీ గా గెలిపించండి

కాకినాడ ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి అభ్యర్థిగా దిడ్ల వీరరాఘవులును కాకినాడ యూ.టి.ఎఫ్ భవనంలో జరిగిన వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల ఆత్మీయ సమావే శంలో ప్రస్తుత గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి ఇళ్ళ.వెంకటేశ్వరరావు ప్రక టించి, సభకు పరిచయం చేసారు. గత 18 సంవత్సరాల శాసనమం డలి చరిత్రలో ప్రజా సమస్యల పరి ష్కారంలో పి.డి.ఎఫ్ యమ్. యల్.సి లు నిరంతరం కృషి చేశారు అని ఐ.వి తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్ధి దిడ్ల వీరరాఘవులు మాట్లాడుతూ 41 సంవత్సరాల ఉపాధ్యాయుడుగా పనిచేసేనని, యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శి గా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జేఏసీ చైర్మన్ గా, ఫ్యాఫ్టో ఛైర్మన్ గా పనిచేసారు అని తెలిపారు. తాను గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి గా ప్రస్తుతం నిలబడుతున్న సమయంలో గ్రాడ్యుయేట్లు అందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే, శాసనమండలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, "ప్రశ్నించే గొంతికగా" ఉంటానని ముఖ్యంగా నిరుద్యోగులకు ఉ ద్యోగాలు కల్పించే విధంగా " ఉద్యోగ క్యాలెండర్" ప్రభుత్వంచే ప్రతీ సంవత్సరం రిలీజ్ చేసే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు.. ఈసమావేశంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూరిబాబు, నగేష్, రాష్ట్ర కార్యదర్శులు చక్రవర్తి, జ్యోతిబసు, యూటీఎఫ్ నాయకులు సాయిరాం, సీతారామయ్య, గోవిందరాజులు,ఐ.ప్రసాదరావు, గణేశ్వరావు, పి.వి.వి.సత్యనారాయణ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సత్తిరాజు, ప్రజా సంఘాల నాయకులు వీరబాబు, రాజా, నాగేశ్వరరావు,

పాల్గొన్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి అభ్యర్థిగా దిడ్ల వీరరాఘవులును కాకినాడ యూ.టి.ఎఫ్ భవనంలో జరిగిన వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల ఆత్మీయ సమావే శంలో ప్రస్తుత గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి ఇళ్ళ.వెంకటేశ్వరరావు ప్రక టించి, సభకు పరిచయం చేసారు. గత 18 సంవత్సరాల శాసనమం డలి చరిత్రలో ప్రజా సమస్యల పరి ష్కారంలో పి.డి.ఎఫ్ యమ్. యల్.సి లు నిరంతరం కృషి చేశారు అని ఐ.వి తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్ధి దిడ్ల వీరరాఘవులు మాట్లాడుతూ 41 సంవత్సరాల ఉపాధ్యాయుడుగా పనిచేసేనని, యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శి గా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జేఏసీ చైర్మన్ గా, ఫ్యాఫ్టో ఛైర్మన్ గా పనిచేసారు అని తెలిపారు. తాను గ్రాడ్యుయేట్ యమ్ ఎల్ సి గా ప్రస్తుతం నిలబడుతున్న సమయంలో గ్రాడ్యుయేట్లు అందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే, శాసనమండలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, "ప్రశ్నించే గొంతికగా" ఉంటానని ముఖ్యంగా నిరుద్యోగులకు ఉ ద్యోగాలు కల్పించే విధంగా " ఉద్యోగ క్యాలెండర్" ప్రభుత్వంచే ప్రతీ సంవత్సరం రిలీజ్ చేసే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు.. ఈసమావేశంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూరిబాబు, నగేష్, రాష్ట్ర కార్యదర్శులు చక్రవర్తి, జ్యోతిబసు, యూటీఎఫ్ నాయకులు సాయిరాం, సీతారామయ్య, గోవిందరాజులు,ఐ.ప్రసాదరావు, గణేశ్వరావు, పి.వి.వి.సత్యనారాయణ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సత్తిరాజు, ప్రజా సంఘాల నాయకులు వీరబాబు, రాజా, నాగేశ్వరరావు,
పాల్గొన్నారు.

# కేసీఆర్ మౌన వ్యూహం ఏమిటో...

హైదరాబాద్, ఫిబ్రవరి 11, (న్యూస్ పల్స్)

పదిహేనేళ్లుగా అక్కడ గులాబీ గుబాళింపు ఓ రేంజ్ అన్నట్టు..! ఏ ఎన్నిక జరిగినా కారే దూసుకుపోయేది. కట్ చేస్తే ఇప్పుడు సీన్ మొత్తం రివర్స్ అయ్యింది. ఒక ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలో తర్జన భర్జన పడుతోంది ఉద్యమ పార్టీ. ఇంతకీ ఆ ఎన్నికేంటి? పింక్ పార్టీ సైలెన్స్‌కు కారణమేంటి..? అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది.గులాబీ బాస్ కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే కొట్టేంత కోపం మీద ఉన్నారని తనదైన శైలిలో విమర్శలు చేశారు. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ కార్యకర్తలను ఉత్తేజపరిచే ప్రయత్నమూ చేశారు. ఆ నేపథ్యంలోనే పార్టీకి



పట్టుకొమ్మలాంటి ఉత్తర తెలంగాణలో జరుగతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకునే అవకాశాన్ని మాత్రం వదిలేస్తున్నారట.మరోవైపు బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడి త్వరలోనే ఎన్నికలు వస్తాయని శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ విషయం పట్టించుకోకుండా అసెంబ్లీ ఉప ఎన్నికలకు రెడీగా ఉండండి. స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా ఉండండి అంటూ చెబుతున్నారట చిన్న బాస్. ప్రత్యర్థులతో కలబడి నిలబడాల్సిన సమయంలో కాడెత్తేసే విధంగా మాటలు చెప్పడం వెనక దాగిఉన్న మర్మమేంటి అనేది హాట్ టాపిక్ అయింది.

పార్టీ పెద్దలు వేదికల మీద చెబుతున్న దానికి గ్రౌండ్‌లో ఉ న్న రియాల్టీకి సరిపోవడం లేదట. లేకపోతే పార్టీకి గుండెకాయ లాంటి చోట జరుగుతున్న ఎన్నికలను గులాబీ పార్టీ ఎందుకు నెగ్లెక్ట్ చేస్తుంది..? టైట్ ఫైట్ ఇవ్వాల్సిన చోట పెద్ద లీడర్లు లైట్ అన్నట్టుగా ఎందుకు ఉంటున్నారు అనేది అర్థంగాక క్యాడర్ బుర్రలు హీటెక్కుతున్నాయట..ఎన్నికలు వచ్చాయంటే కారు పార్టీ టికెట్ కోసం ఓ రేంజ్‌లో పోటీ ఉండేది. ఆ పార్టీకి స్ట్రాంగ్ జోన్‌గా పరిగణించే ఉత్తర తెలంగాణలో అయితే టికెట్ వస్తే అదే పదివేలు అన్నట్టుగా ఉండేది. దానికి తగ్గట్టుగానే ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకి ఇతర పార్టీలకు మధ్యే పోటీ అన్నట్టుగా ఉండేది. కానీ ప్రస్తుతం సీన్ రివర్స్ అయింది. గత రెండు దశాబ్దాలుగా చాంపియన్ గా ఉ న్న గులాబీ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేయాలంటే గుబులు మొదలయిందట.ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ బరిలోకి దిగకపోవడంపై పలు రకాల చర్చలు జోరందుకున్నాయి. నాలుగు ఉమ్మడి జిల్లాలు, 42 అసెంబ్లీ స్థానాలు, ఆరు పార్లమెంట్ స్థానాల్లో ప్రభావం చూపించే ప్రతిష్టాత్మక ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ పోటీ చేయకపోవడం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ అగ్రనేత కేసీఆర్ సహా హరీష్, కేటీఆర్, కవితలు ఈ స్థానం పరిధిలోనే ప్రాతినిధ్యం వహిస్తుండటం విశేషం.సమకాలీన రాజకీయాల్లో సమర్ధవంతమైన స్ట్రాటజీ ఉన్న నేతగా కేసీఆర్‌కు పేరుంది. సర్వేలు, ఒపినీయన్స్ ఆధారంగా పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగుతాడనే పేరున్న వ్యూహకర్త, ఎన్నికల్లో పోటీకి వెనుకంజ ఎందుకు వేస్తున్నారనేదీ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. వరుస ఓటముల ప్రభావం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పట్టభద్రుల స్థానం ఎన్నికలపై పడిందట. అదీగాక పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఓడిపోవడం కూడా అధినేత అనాసక్తిగా ఉండటానికి ఓ కారణమంటున్నారు నేతలు.గత మూడు నెలల నుంచే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకుంటున్నారు అన్ని పార్టీల అభ్యర్థులు. బీఆర్ఎస్ తరపున కూడా పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకున్నారు.. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ గులాబీ పార్టీ నుంచి పోటీ విషయంలో ఎటువంటి సంకేతాలు లేకపోవడంతో పోటీ చేద్దాం అనుకున్నవారు సైలెంట్ అయ్యారు. కాంగ్రెస్ తన ఆనవాయితికి భిన్నంగా ఈసారి నామినేషన్ల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించడంతో ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన వారిని బరిలో దింపేందుకు ఉ మ్మడి కరీంనగర్ జిల్లా గులాబీ నేతలు ప్రయత్నాలు చేశారట.అభ్యర్థి సొంత బలానికి పార్టీ మద్దతు తోడైతే విజయం సాధించే అవకాశాలున్నాయని పార్టీ పెద్దలు కేటీఆర్, హరీష్‌లను కన్వీన్స్ చేసే ప్రయత్నాలు చేశారట. ఇదే విషయాన్ని అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారట. పోటీ గురించి ఆయనకు వివరించే ప్రయత్నం చేయగా ఆయన మౌనమే ఆయన సమాధానం కావడంతో మిన్నకుండిపోయారట ఆ ఇద్దరు నేతలు. దీంతో చేసేదేమీ లేక ఆశలు వదులుకోవాలని ఉమ్మడి కరీంనగర్ నేతలకు సంకేతాలిచ్చేశారట.ఇదిలావుంటే, మరి కొద్దిసేపట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించబోతుందని సోషల్ మీడియాలో హల్చల్ చేసిన గులాబీ దళం ఒక్కసారిగా సైలెంట్ అయ్యింది. మరోవైపు నియోకవర్గ స్థాయిలో పట్టించుకోవాల్సిన ఇంచార్జీలు నేతలు తమకేం పట్టనట్టు ఉండటం? ఇప్పుడు పార్టీ కీలకమైన ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో నవ్వే వారి ముందు బొక్కా బోర్లా పడ్డట్టుగా మారిందట గులాబీ పార్టీ చోటా మోటా నేతల పరిస్థితి. పైగా అన్ని పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడిలో ఉంటే తమను మాత్రం స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని లీడర్లు పిలుపు నివ్వడంతో పుండు మీద కారం చల్లినట్టుగా మారిందట.అయితే పట్టభద్రుల ఎన్నికల్లో పోటీకి వెనుకంజ వేయడం వెనక వేరే వ్యూహాలు ఉన్నాయట ఆ పార్టీకి. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలంటే వ్యయప్రయాసలతో కూడి వ్యవహారం కావడం.. నాలుగు ఉమ్మడి జిల్లాలకు తెలిసిన నేత దొరక్కపోవడం ఓ కారణమంటున్నారు. అదీగాక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో కొన్ని ఉద్యోగాలు ఇవ్వడంతో గ్రాడ్యుయేట్స్ ఆ పార్టీ పట్ల సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నారనే నిర్ధారణకు వచ్చారట గులాబీ బాస్. మూడు నెలల క్రితం నిర్వహించిన ఓ సర్వే రిజల్ట్ ఏమంత ఆశాజనకంగా లేకపోవడంతో బరిలోకి దిగడం లేదనే ప్రచారం సాగుతుంది. మరోవైపు, బీఆర్ఎస్ టికెట్ ఆశించిన నేతలు ఇప్పుడు ఇండిపెండెంట్ గా బరిలోకి దిగనున్నారు. ఫిబ్రవరి పది వరకు నామినేషన్స్ గడువు ఉంది. చూడాలి మరీ చివరి క్షణంలో ఏ నిర్ణయం వస్తుందో..!

## మేడారం తర్వాత లింగమంతులస్వామి జాతరే

నల్గొండ, ఫిబ్రవరి 11, (

యాదవుల కుల దైవంగా ప్రసిద్ధి చెందిన పెద్దగట్టు లింగమంతులస్వామి జాతర ఈ నెల 16 నుంచి ప్రారంభం కానుంది. మేడారం తర్వాత తెలంగాణలో అతిపెద్దదిగా పిలువబడే గొల్లగట్టు జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. పెద్దగట్టు జాతరను విజయంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.యాదవుల కుల దైవంగా ప్రసిద్ధి చెందిన పెద్దగట్టు లింగమంతులస్వామి జాతర ఈ నెల 16 నుంచి ప్రారంభం కానుంది. మేడారం తర్వాత తెలంగాణలో అతిపెద్దదిగా పిలువబడే గొల్లగట్టు జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. పెద్దగట్టు జాతరను విజయంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.ఈ నెల 16న జాతర ప్రారంభమై ఫిబ్రవరి 20వ తేదీతో ముగియనుంది.జాతర ఏర్పాట్ల నిమిత్తం ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయిస్తూ ఇటీవలే ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఒక్క తెలంగాణ నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు అధికారులు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట జిల్లా కేంద్రానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హైదరాబాద్?విజయవాడ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న దురాజ్ పల్లి గ్రామం ప్రక్కనే 'పాలశేర్లయ్యగట్టు' అని పిలుచుకునే గొల్లగట్టుపైన ఈ జాతర జరుగుతుంది. సుమారు 1000ఏళు ్లగా ఈ జాతర జరగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. శివుడినే లింగమంతుల స్వామిగా, శక్తి స్వరూపిణిగా చౌడమ్మను భక్తులు కొలుస్తారు.వాస్తవానికి ఎదురుగా ఉన్న ఉండ్రుకొండ పైన రెండు గుడులను కట్టి శివునికి నైవేద్యంతోను, చౌడమ్మకు జంతు బలులతోను ఈ జాతరను నిర్వహిస్తారు. ఇప్పటికీ పెద్దగట్టు గిరిదుర్గంపై ఈ గుడులున్నాయి. అందుకే దీనిని 'పెద్దగట్టు జాతర అని కూడా అంటారు. అయితే కొన్ని కారణాల వల్ల ప్రస్తుతం జాతరను నేటి పాలశేర్లయ్య గట్టుకు మార్చారు. సూర్యాపేట జిల్లా పెద్దగట్టు జాతరలో లింగమంతుల స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తారు.శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జాతర గురించి స్థానికంగా అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. స్థానిక పురాణాల ప్రకారం, రాష్ట్రకూట రాజవంశానికి చెందిన ధ్రువుడు తన పేరు మీద ఇక్కడ ఒక గ్రామాన్ని నిర్మించాడని, అది తరువాత దురాజ్‌పల్లిగా మారిందని చెబుతారు. కాకతీయుల కాలంలో ఉండ్రు కొండపై శివకేశవ ఆలయాలు ఉండేవి. ఇక్కడ వార్షిక ఉత్సవాలు చాలా ఘనంగా జరిగేవి. ఈ ఉత్సవాల సమయంలో తన పూజ కోసం కొండపైకి వచ్చిన ఒక గర్భిణీ స్త్రీ జారిపడి మరణించింది. ఈ సంఘటనతో చలించిన ప్రభువు భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి పాలశేర్లయ్య గట్టు పై లింగమంతులస్వామిగా కనిపించాడని స్థానిక ప్రజలు చెబుతారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే లింగమంతుల జాతర ప్రారంభానికి 15 రోజుల ముందు దిష్టిపూజ ఉత్సవం జరుగుతుంది. మాఘశుద్ధ పాడ్యమి తర్వాత రెండవ ఆదివారం నాడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చీకటిపాలెం నుండి దిష్టిపూజ కుంభాన్ని దేవరపేటకు తీసుకువస్తారు. మకరతోరణం, ఇతర ఆభరణాలను సూర్యాపేట నుండి పెద్దగట్టుకు తీసుకువచ్చి అలంకరిస్తారు. ప్రతి ఆదివారం, సోమవారం పూజలు జరుగుతాయి. ఈ జాతర ఐదు రోజుల పాటు కొనసాగుతుంది.యాదవుల వంశ దేవత అయిన చౌడమ్మ ఆలయాలు సూర్యాపేట, దురాజ్‌పల్లి, పెన్‌పహాడ్ గ్రామాలలో తప్ప మరెక్కడా కనిపించకపోవడం గమనార్హం. పండుగలో భాగంగా ఒక పొట్టేలును తీసుకువచ్చి, పువ్వులు, పసుపు, కుంకుమలతో పూలమాలలు వేసి దేవుడు దిక్కువైపు వదిలేస్తారు. గొర్రె జల్తి ఇవ్వగానే మొక్కు తీర్చుకుంటారు.లింగమంతు స్వామి శాఖాహారి కాబట్టి తనకు నైవేద్యాలు సమర్పిస్తారు. ఇతర దేవతలకు జంతుబలులు ఇస్తారు. భక్తులు పండుగకు ఒక రోజు ముందు వస్తారు. పురుషులు ఎర్రటి బట్టలు ధరిస్తారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకుంటారు. దిలేం బల్లెం శబ్దాల మధ్య నడుస్తారు. "ఓ లింగా.. ఓ లింగా" అని అరుస్తారు. మహిళలు తడి బట్టలు ధరించి, పసుపు, కుంకుమ, పూల దండలు, ధూపం కర్రలతో అలంకరించబడిన మండ గంపను తలపై వేసుకుని నడుస్తారు. పిల్లలు లేని స్త్రీలు బోనం కుండను తీసుకువెళతారు. పిల్లలు లేనివారు స్నానం చేసి తడి దుస్తులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తే, భగవంతుని దయతో వారికి పిల్లలు కలుగుతారని నమ్ముతారు.

# తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగింది

మొగుళ్లపల్లి,

తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందని, కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన,



ఎస్సీ వర్గీకరణ అవగాహన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అంతకు ముందు మొగుళ్లపల్లి ఎంట్రన్స్ లోని రావి చెట్టు నుండి బస్టాండు సెంటర్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించగా, ఆ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని అన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని ఎమ్మెల్యే అన్నారు. 2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని, ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలు సేకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస – బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పనిచేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే అన్నారు.

## ఎంఎల్ఎస్ పాయింట్ ఎదుట రేషన్ డీలర్ల నిరసన

నస్పూర్, ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ నస్పూర్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్ ఎదుట రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు డీలర్లు నిరసన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని గోదాం ఇన్‌చార్జి శంకర్‌కు వినతిపత్రం అందించారు. రేషన్ డీలర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ ద్వారా దుకాణాలకు పంపించే బస్తాల్లో తూకం తక్కువ వస్తుందన్నారు. 50కిలోల బస్తాలో 45 నుంచి 48 కిలోల బియ్యం వస్తోందన్నారు.



నాసిరకం రంగు మారిన బియ్యం వస్తోందని ఆరోపించారు. ప్రజల నుంచి ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందన్నారు. సరైన తూకం లేకుండానే బియ్యం పంపిణీ చేయడంతో ప్రతీ నెల క్వింటాలు నుంచి రెండు క్వింటాళ్ళ వరకు నష్టం వస్తోందన్నారు. తమకు తగిన న్యాయం చేయాలని రేషన్ డీలర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా చౌకధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుదమల్ల కృష్ణ, నస్పూర్, మంచిర్యాల, జైపూర్, మందమర్రి, హాజీపూర్ డీలర్ల సంఘం అ?ధ్యక్షులు రవి, మహేందర్, ప్రసాద్, అనిల్, శంకర్‌లతోపాటు నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్, మందమర్రి, జైపూర్ మండలాలకు చెందిన పలువురు డీలర్లు పాల్గొన్నారు.

## స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

కాసిపేట, ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్) దేవాపూర్‌లోని ఓరియంట్ సిమెంట్ కంపెనీలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభావిత గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని కంపెనీ పర్మినెంటు వర్కర్స్ లోకల్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. మంగళవారం కంపెనీ ప్రధాన గేటు ఎదుట ఒక్కరోజు దీక్ష చేపట్టారు. ఆయన మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాల క్రితం ఏర్పడ్డ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఓరియంట్ సిమెంట్ కంపెనీని సీకే బిర్లా యాజమాన్యం ఆదాని గ్రూపునకు అమ్మకం చేస్తున్న క్రమంలో స్థానిక ఉద్యోగులకు, నిరుద్యోగులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

నాలుగో ప్లాంటు విస్తరణలో భాగంగా 4 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీఇచ్చారని, ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి పురోగతి లేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి యువకులకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారని, కానీ ఆచరణకు నోచుకోలేదన్నారు. పరిసర గ్రామాలతో పాటు దేవాపూర్‌లో సీసీ రోడ్లు, విద్య, వైద్యం, తాగునీటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కంపెనీ ఏర్పాటు చేసిన పవర్‌ప్లాంట్ ద్వారా దేవాపూర్‌లోని ప్రతీ ఇంటికి ఉచితంగా కరెంటు ఇవ్వాలన్నారు. ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. నాయకులు తత్ర భీంరావు, వై. శ్రీనివాస్, సార రాజయ్య, సామ సనత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మడావి గంగారాం, సీపీఐకార్యదర్శి గట్టు సర్వేశం, భీమన్న, శంకర్, గోపాల్, సత్యనారాయణ, రాజిరెడ్డి, విలాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎగుమతి సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలి: కలెక్టర్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

: జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతుల సామర్థ్యాన్ని పెంచే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి ఎగు మతుల సామర్థ్యం పెంపు అంశంపై అధి కారులు, పారిశ్రామికవేత్తలు, ఎస్పీఎం ప్రతి నిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిర్పూర్‌పేపరు మిల్లునుంచి సుమారు 1200టన్నుల కాగితం(రూ.7కోట్ల విలువ) ఉత్పత్తులు దుబాయి, ఒమన్ లాంటి దేశాలకు ఎగుమతిచేశామన్నారు. ఈ ప్రాంతంలో లభించే నాణ్యమైనపత్తి అధికంగా బంగ్లాదే శ్‌కి ఎగుమతి అవుతోందన్నారు. నాణ్యమైన బియ్యాన్ని పండించడం ద్వారా బంగ్లాదేశ్, ఉగాండ, మలేషియా, సింగపూర్ దేశాలలో మనదేశం ధాన్యానికి మంచిడిమాండ్ ఉంద న్నారు. తద్వారా రైతులకు ఎంతో లబ్ధి చేకూ రుతోందన్నారు. ఈక్రమంలో పంటసాగుకు రైతులను ప్రోత్సహిస్తూ అధికదిగుబడి సాదిం చే విధంగా సన్నద్ధం చేయాలన్నారు. వెదు రుతో తయారు చేసిన అలంకరణ వస్తువులు, చిరుధాన్యాలు, తేనేలాంటి ఉత్పత్తులకు జిల్లా అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యం లో నాణ్యమైన ఉత్పత్తుల ఉత్పాదకతను పెంచి ఎగుమతి సామర్థ్యాన్ని పెంపొందించవచ్చన్నారు. సమావేశంలో పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ ఎం అశోక్, డీఆర్‌డీవో దత్తరాం, ఏపీడీ రామకృష్ణ, మత్స్యశాఖ ఏడీ సాంబశివరావు, ఉద్యానవన అదికారి నదీం, సిర్పూర్‌పేపరు మిల్లు ప్రతినిధులు, రైసుమి ల్లుల, జిన్నింగ్ మిల్లుల యాజమానులు పాల్గొన్నారు.

# సన్న ధాన్యం పక్కదారి

మంచిర్యాల, ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేయాలనే ప్రభుత్వ నిర్ణయం ఆచరణ సాధ్యమ య్యేలా కనిపించడం లేదు. కొనుగోలు కేంద్రాలకు ఆశించిన మేర సన్నరకం ధాన్యం రాకపోవడమే ఈ పరిస్థితికి కారణమవుతోంది. చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో ఈసారి రైతులు పెద్ద మొత్తంలో సన్న వడ్లు సాగు చేశారు. జిల్లాలో వరి సాధారణ సాగు విస్తీర్ణం 1.60 లక్షల ఎకరాలకుగాను దాదాపు 80 శాతం అంటే 1.28 లక్షల ఎకరాల్లో సన్న రకాలు వేశారు. మిగతా 20 శాతం 32వేల ఎకరాల్లో మాత్రమే దొడ్డు వడ్లు పండించారు.



తద్వారా 3.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. జిల్లాలో 3.26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ సన్నాలు ఆశించిన స్థాయిలో సెంటర్లకు రావడం లేదని అధికారులు పేర్కొంటున్నారు.

సెంటర్లకు చేరింది 23 శాతమే...

జిల్లాలో ఇప్పటివరకు 317 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటి వరకు 41,307 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగా, ఇందులో సన్నాలు 9,799 మెట్రిక్ టన్నులు మాత్రమే.

సన్నాలలో అత్యధికంగా జైశ్రీరాం సాగైనట్టు అధికా రులు చెప్తున్నారు. ప్రభుత్వం 33 రకాలను సన్నాలుగా గుర్తించి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించింది. అయినప్పటికీ సన్న వడ్లు సెంటర్లకు రావడం లేదు. సాగు విస్తీర్ణాన్ని బట్టి చూస్తే దాదాపు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు దిగుబడి రావాలి. జిల్లాలో 80 శాతం సన్నాలు సాగు చేస్తే, ఇప్పటి వరకు 23 శాతం ధాన్యం సెంటర్లకు రావడం గమనార్హం. మిగిలిన ధాన్యం రైస్‌మిల్లులు, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది.

ప్రైవేటులో అమ్మేందుకే మొగ్గు....

సన్నరకం ధాన్యం పండించిన రైతులు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కాకుండా రైస్‌మిల్లులు, వ్యాపారులకు అమ్ముకునేందుకే మొగ్గు చూపుతున్నారు. ప్రైవేట్‌లో మాయిశ్చర్, క్వాలిటీ వంటివి పట్టించుకోకుండా రైతుల దగ్గరికే వెళ్లి కాంటా వేస్తున్నారు. డబ్బులు కూడా వెంటనే చెల్లిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలంటే ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. 17 శాతం తేమతోపాటు తప్ప, తాలు, మట్టి లేకుండా వడ్లను శుభ్రం చేయాలి. సెంటర్లలో ధాన్యం కుప్పలు పోసి కాంటా కోసం రోజుల తరబడి పడిగాపులు కాయాలి. ఆ తర్వాత మిల్లుకు తరలించే వరకు రైతులదే బాధ్యత. మిల్లుల్లో బస్తాకు ఒకటి రెండు కిలోలు కోతలు తప్పవు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీ చార్జీలు రైతులే భరించాల్సి ఉంటుంది. ఇన్ని ఇబ్బందులు పడి సెంటర్లలో అమ్ముకోవడం కంటే.. పంట కోసిన వెంటనే వ్యాపారులకు విక్రయించడమే మేలనే భావనలో రైతులు ఉన్నారు. పైగా ప్రభుత్వ మద్దతు ధరతో పోల్చితే ప్రైవేట్‌లో అంతకంటే ఎక్కువే గిట్టుబాటు అవుతుందని రైతులు చెబుతున్నారు.

ప్రభుత్వ మద్దతు ధర ఏ- గ్రేడ్ రకానికి రూ.2,320, బోనస్ రూ.500తో కలిపి రూ. 2,820 వస్తుంది. మిల్లర్లు, వ్యాపారులు జైశ్రీరాం, తదితర రకాలకు క్వింటాలుకు రూ. 3వేల పైనే చెల్లిస్తున్నారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో సన్న రకాలను గ్రేన్ క్యాలిపర్ పరికరంతో బియ్యంగా మార్చి పరిశీలిస్తున్నారు. బియ్యం గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, మందం 2.5 మిల్లీమీటర్లు ఉంటేనే సన్నాలుగా పరిగణిస్తున్నారు. జిల్లాలో పండించిన చాలా వెరైటీలు వారు సూచించిన విధంగా లేకపోవడంతో సన్నాలుగా గుర్తించడం లేదు. దీంతో రూ.500 బోనస్ కోల్పోవలసి వస్తోంది. ఈ కారణంగా కూడా రైతులు ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు సన్నరకం రాకపోవడంతో రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఎలా పంపిణీ చేయాలనే సమస్య ఉత్పన్నమవుతోంది.

## ప్రారంభమైన జాతీయస్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

: బెల్లంపల్లి పట్టణంలో జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని తిలక్



క్రీడా మైదానంలో 9వ సాఫ్ట్ బేస్‌బాల్ సబ్ జూనియర్ యూత్ అండ్ గర్ల్స్ నేషనల్ చాంపియన్ పోటీలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోటీలను ఇక్కడ నిర్వహించడం సంతోషకరమన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. క్రీడలు శారీరక ఉల్లాసంతోపాటు ఉద్యోగ సాధనకు దోహదపడతాయన్నారు. క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం తెలంగాణ సాఫ్ట్ బేస్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో జాతీయ స్థాయి సాఫ్ట్‌బేస్ పోటీలు నిర్వహణకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. పోటీలు ఈ నెల 27న ముగుస్తాయన్నారు. తిలక్ మైదానం అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలని పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మైదానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడను ఆడారు. పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. సాఫ్ట్ బేస్‌బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువేందర్, ట్రెజరర్ దినాకర్, జిల్లా త్రోబాల్ సెక్రెటరీ యాదండ్ల బలరాం, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఐలయ్య, రాజం, శ్రావణ్, పీఈటీలు రాజ్ మహ్మద్, పీడీలు పద్మ, శిరీష సీనియర్‌క్రీడాకారులు యాదండ్ల నర్సయ్య, గోలేటి రాజేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణహిత-చేవెళ్లపై చిగురిస్తున్న ఆశలు

మంచిర్యాల, ఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్): కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కంటే తుమ్మిడిహెట్టి బ్యారేజీ ద్వారానే తక్కువ ఖర్చుతో గోదావరి జలాలను ఎత్తిపోయవచ్చని ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ పేర్కొంటుంది. అందుకు అనుగుణంగా ఆ ప్రాజెక్టును నిర్మించేందుకు అడుగులు వేస్తోంది. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిపై బ్యారేజీ నిర్మించేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మించడం ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయనున్నట్లు ఇటీవల పెద్దపల్లిలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. దీంతో తుమ్మిడిహెట్టిపై ఆశలు చిగురిస్తున్నాయి. తుమ్మిడిహెట్టిపై కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ గతంలో చేసిన సర్వే ఫలితాలను పునః పరిశీలన చేయించే పనిలో రాష్ట్ర ప్రభుత్వం పడింది. ఆ ఫలితాల ఆధారంగా డీపీఆర్‌కు తుదిరూపు ఇచ్చి, అను మతుల కోసం కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ)లో దాఖలు చేయనుంది. గతంలో తుమ్మిడి హెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించాలని ప్రతిపా దించగా తాజాగా గ్రావిటీతో సుందిళ్ల బ్యారేజీకి నీటిని తరలించాలనే కొత్త ప్రతిపాదనను ప్రభుత్వం తెరమీదకి తెచ్చింది.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ ప్రతిపాదిత ప్రాంతం నుంచి 71.5 కిలోమీటర్ల వరకు కాలువల నిర్మాణం కూడా గతంలోనే పూర్తయింది. ఇక బ్యారేజీ నిర్మాణమే తరు వాయి అనే పరిస్థితిలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హఠాత్తుగా ప్రాజెక్టును రద్దు చేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్లు బ్యారేజీ నిర్మాణం జరిగితే తుమ్మిడిహెట్టి నుంచి నెన్నెల మండలం మైలారం గ్రామం వరకు 71.5 కిలోమీటర్ల దూరం మోటార్లు లేకుండా నీరు గ్రావిటీతో రానుంది. అక్కడ నుంచి తక్కువ సామర్థ్యం కలిగిన పంపుల ద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలించవచ్చని గతంలో ప్రతిపాదించారు.

మహారాష్ట్ర అభ్యంతరాలతో....

ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును 152 మీటర్ల ఎత్తుతో కట్టాలని ప్రతిపాదించగా ముంపు అధికంగా ఉంటుందనే మహారాష్ట్ర అభ్యంతరాలతో పక్కన పెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 148 టీఎంసీ సామర్థ్యంతో ప్రాజెక్టును కడతామని అప్పటి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పందం చేసుకున్నారు. దీనికి మహారాష్ట్ర అంగీకారం తెలుపుతూ సంతకాలు చేసింది. కాళేశ్వరంతో పాటే తుమ్మిడిహెట్టిని కడతామని కేసీఆర్ ప్రకటించారు. తర్వాత తుమ్మిడిహెట్టి కాలగర్భంలో కలిసిపోయింది. వన్యప్రాణుల అభయారణ్యం, సాంకేతిక అంశాలు, నీటి లభ్యత లేదనే కారణాలతో ప్రాజెక్టును పక్కనబెట్టారు. తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత ఉందని ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన సర్వేలో తేల్చారు. గోదావరి, కృష్ణ, తదితర అన్ని నదుల్లో సహజంగా జూన్ నుంచి నవంబరు వరకే వరద ఉంటుంది. ప్రాణహితలో మాత్రం ఫిబ్రవరిలో కూడా 10 వేల క్యూసెక్కుల దాకా ప్రవాహం ఉంటుంది. దీంతో తుమ్మిడిహెట్టి వైపే కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. ఇదిలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ తుది నివేదిక ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై నిర్ణయం తీసుకోవాలని యోచి స్తోంది. ఆయా బ్యారేజీల పునరుద్ధరణ, వాటిలో ఎంత నీటిని నిల్వ చేయాలి..? ప్రాజెక్టుల నిర్వహణ, తదితర అంశాల్లో ఎన్డీఎస్ఏ సూచనలను పాటించాలని భావిస్తోంది.తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీతో సుందిళ్ల బ్యారేజీలోకి నీటిని పంపించవచ్చని అధికారులు తాజాగా అభిప్రాయా నికి వచ్చారు. నెన్నెల మండలంలోని మైలారం వద్ద పంప్‌హౌస్ కట్టి ఎల్లంపల్లిలో నీటిని ఎత్తిపోయాలా..? లేక సుందిళ్లకు గ్రావిటీతో తరలించి, దాని పైనే ఉన్న ఎల్లంపల్లికి ఎత్తిపోయాలా..? అనే దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. మైలారం గ్రామం వద్ద తవ్విన కాల్వలు, పైప్‌లైన్ల ద్వారా నీటిని సహజ సిద్ధంగా ప్రవహించే జైపూర్‌లోని రసూల్‌పల్లె వాగులో కలపడం ద్వారా అక్కడి నుంచి గోదావరిలోకి గ్రావిటీ ద్వారా తరలించే సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు.



## కూలీలకు పెరిగిన డిమాండ్

మిర్యాలగూడఫిబ్రవరి 10, (న్యూస్ పల్స్)

వ్యవసాయ పనుల్లో కూలీల కొరత కారణంగా రైతులపై అదనపు భారం పడుతోంది. డీజిల్ రేట్లు, ఎరువు, పురుగు మందుల ధరలు పెరిగి అల్లా డుతున్న రైతులపై కూలీ రేట్ల పెంపు కూడా 'మూలి గే నక్కపై తాటి పండు పడినట్లు' అనే సామెతలా మారింది. యాసంగి సాగులో నాట్లన్నీ దాదాపు ఒకేసారి వేయాల్సి వస్తుండడంతో డిమాండ్‌కు తగ్గట్లుగా కూలీలు దొరక్కపోవడంతో విధిలేని పరిస్థితిలో అందుబాటులో ఉన్న కూలీలపై రైతులు ఒత్తిడి తెస్తున్నారు. డిమాండ్ ఉండటంతో కూలీలు రేట్లు పెంచేశారు. అదును దాటితే సాగు దిగుబడిపై ప్రమాదం ఉంటుందని రైతులు అదనపు భారం మోయడానికే సిద్ధపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నల్లగొండ జిల్లాలో వానాకాలంలో 5 లక్షల 20 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా రబీలో మరో 20 వే లు అదనంగా సాగు పెరిగే అవకాశం ఉన్న ట్లు అధికారులు అంచనా వేస్తుండగా ఒకేసారి పెరిగిన కూలీ రేట్లతో యాసంగి సాగుకు రైతులు యాతన పడుతున్నారు. అదనంగా పది రోజుల్లోనే 30-40 శాతం రేట్లు పెరగడంతో సాగు చేయలేక చతికిల బడుతున్నారు. నాటు కూలీకి రూ.750, పార కూలీకి రూ.1000కు పెంచారు. సాగర్ జలాశయంలోకి నీరు ఆలస్యంగా చేరడంతో వానాకాలం సాగు కొంత ఆలస్యమైంది. దాంతో రైతులు పంట కాలవ్యవధి తక్కువగా ఉన్న వరిని సాగు చేశారు. ప్రస్తుతం సాగర్ డ్యామ్‌లో సమృద్ధిగా నీరు ఉండటంతో అధికారులు యాసంగి పంటకు ఆనఅండ్ ఆఫ్ నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించారు. రైతులు నాట్లు వేసుకునేందుకు వీలుగా మొదటి విడతలో ఆగస్టు 15- జనవరి-11 వరకు 27 రోజులు నిరంతరాయంగా నీరు విడుదల చేస్తున్నారు. దీంతో రైతులందరూ వరినాట్ల పనులను పూర్తి చేసేందుకు పొలాలు దమ్ము చేసుకుని వరాల పనికి, నాట్ల కూలీలను సమకూర్చుకుంటుండంతో పని ఒత్తిడి పెరిగి రేట్లు పెంచుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎరువులు చల్లితే..

ఒక బస్తా ఎరువు చల్లితే రూ.130, దానిలో ఏదైన మిశ్రమం కలిపితే(గుళికలు, జింకు లాంటి) రూ.150కి పెంచారు. గతంలో ఈ కూలీ 100-130 గా వుండేది. నాట్లు వేసిన తురువాత నాట్ల మధ్య బాటలు తీసే కూలీ రేట్లను సైతం పెంచారు. ఎకరం పొలంలో బాటలు తీసినందుకు గాను రూ. 350 వుండగా ఈ సీజనలో దానిని 400కు పెంచారు.

వ్యవసాయ పనులపై కూలీల అనాసక్తి

రానురాను వ్యవసాయ పనులపై కూలీలకు అనాసక్తి పెరుగుతోంది. వ్యవసాయ కూలీలలో 80 శాతానికి పైగా ప్రస్తుతం 50 ఏళ్లకు పైబడినవారే కావడం గమనార్హం. వ్యవసాయ పనుల్లో శారీరక శ్రమ ఎక్కవ అవడంతో కొత్తతరం వ్యవసాయ పనులవైపు రావడం లేదని పరిశీలకుల అభిప్రాయం. నాట్లు వేయడం తెలియక పోవడం కూడా కూలీల కొరతకు కొంత కారణంగా భావిస్తున్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ సంపాదనకు యువత పట్టణాలవైపు చూస్తుండటంతో వ్యవసాయ పనుల్లో మానవ వనరులు తగ్గిపోతున్నాయని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో పని ఒత్తిడి పెరిగి కూలీల డిమాండ్ పెరగడంతో రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనలో కూలీ రేట్లు అమాంతం పెంచుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

30-40 శాతం పెరిగిన రేట్లు

నాటు కూలీ రేటు రూ.750కి చేరుకుంది. 10 రోజుల క్రితం వరకు ఒక్కరికి రూ. 400 కూలీ కాగా ఇంటి నుంచి పొలం వద్దకు చేర్చేందుకు రూ.50 ఆటో చార్జీతో కలిపి రైతులు 450 చెల్లించేవారు. దానిని మూడు రోజుల్లో 550 కి పెంచగా ప్రస్తుతం రూ. 750కి చేర్చారు. రోజుకు 8 మంది ఆడకూలీలు నారు పీకి ఎకరం నాటు వేస్తారు. నారు పంచి వేయడానికి ఒక మగ కూలీకి రూ.1000 కలిపి ఎకరం నాటుకు రూ.7,000 వ్యయం అవుతోంది. గతంలో నారు పీకడం, నారు పంచుకోవడం, నాటు వేయడం కలిపి గుత్తాగా ఎకరం రూ. 4,300కు చేసేవారు.

# ప్రొటోకాల్ రగడ..

పెద్దపల్లి) పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విషయంలో ప్రొటోకాల్ రగడ మొదలయ్యింది. 'అధికారిక కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం లేదని, శిలాఫలకాల్లో అధికారులు తన పేరు పెట్టడం లేదని, ఇలా ఎవరు చేయిస్తున్నారో, ఎందుకు చేయిస్తున్నారో కనుక్కోవాలి'.. అంటూ ఎంపీ వంశీకృష్ణ వ్యాఖ్యానించడం కలకలం రేపుతున్నది. ఈ వ్యాఖ్యలు అటు.. కాంగ్రెస్ పార్టీలో, ఇటు.. జిల్లా ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈనెల 4న పెద్దపల్లిలో జరిగిన సీఎం హాజరైన యువ వికాసం బహిరంగ సభలో కూడా తన విషయంలో ప్రొటోకాల్ పాటించడం లేదని వ్యాఖ్యానించారు. తాజాగా మంగళవారం పెద్దపల్లిలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మరోసారి ప్రొటోకాల్ అంశంతో పాటు ప్రభుత్వ జీవో ఉన్నా కూడా ఈనెల 22న పెద్దపల్లి కలెక్టరేట్‌లో 'కాకా' వెంకటస్వామి వర్ధంతిని అధికారికంగా నిర్వహించకుండా కాకా, తమతో పాటు దళితులను



అవమానించారని, కలెక్టర్ కుల పిచ్చితో పని చేస్తున్నారని ఎంపీ ఆరోపణలు చేయడం సంచలనం రేపింది. అంతేగాకుండా ధర్మపురి నియోజకవర్గంలో మంగళవారం జరిగే కార్యక్రమాలకు కూడా ఆహ్వానం లేదని ఆయన వ్యాఖ్యానించారు. అంటే పెద్దపల్లి పార్లమెంట్‌లో పరిధిలో జరిగే అధికారిక కార్యక్రమాలకు ఒక్క పెద్దపల్లి జిల్లాలోనే కాదు.. పార్లమెంట్ పరిధిలో ఉన్న జిల్లాల అధికారులు కూడా తన విషయంలో ప్రొటోకాల్ పాటించడం లేదనే విషయాన్ని ఎంపీ చెప్పకనే చెప్పారు. ఇది ఎవరు చేయిస్తున్నారు.. ఎందుకు చేయిస్తున్నారో.. అనే వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలను ఉద్దేశించి చేసినవా, మరెవరినైనా ఉద్దేశించినవా అనే విషయమై చర్చ జరుగుతున్నది. ఈ ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కేంద్ర మంత్రి, దివంగత గడ్డం వెంకటస్వామి మనుమడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై పోటీ చేసి గెలుపొందారు. అంతకు ముందు జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్‌లోని 7 స్థానాలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఇందులో ఎంపీ వంశీకృష్ణ తండ్రి వివేక్ వెంకటస్వామి చెన్నూరు నుంచి, పెద్దనాన్న గడ్డం వినోద్ కుమార్ బెల్లంపల్లి నుంచి గెలుపొందారు. మంథని నుంచి గెలుపొందిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఎంపీ వంశీకృష్ణ మంత్రి, ఎమ్మెల్యేల కంటే వయసులో చిన్న వాడైనప్పటికీ, అందరితో మంచి సంబంధాలే కలిగి ఉన్నారు. పార్టీ నిర్వహించే కార్యక్రమాలతో పాటు, పలు ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంపీ హాజరవుతున్నారు. అన్ని కార్యక్రమాల్లో కాకపోయినా కొన్ని కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ఎంపీ విషయంలో అధికారులు కావాలనే ప్రొటోకాల్ పాటించడం లేదా, ఇంకా ఎవరైనా వారిని ప్రొటోకాల్ పాటించకుండా నిలువరిస్తున్నారా అనే అంశం చర్చనీయాంశంగా మారింది.

జిల్లాలో జోరుగా చర్చ..

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించి, ఒకసారి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేయడంతో నష్టాల్లో ఉన్న సింగరేణిని గట్టెక్కించడంలో కీలక పాత్ర పోషించిన గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ జీవో ఉన్నా కూడా ఈనెల 22న పెద్దపల్లి కలెక్టరేట్‌లో నిర్వహించ లేదని, కలెక్టర్ వివక్ష చూపుతున్నారని, సహించేది లేదని మండిపడ్డారు. తన విషయంలో ప్రొటోకాల్ పాటించకపోవడం, తన తాత కాకా వర్ధంతిని అధికారికంగా నిర్వహించకపోవడంతో ఆయన మరింత ఆవేదనకు లోనైనట్లు కనబడుతున్నది. అలాగే పెద్దపల్లిలో జరిగిన సీఎం సభలో ఎంపీ వంశీకృష్ణ ప్రొటోకాల్ విషయమై మాట్లాడేందుకు అది వేదిక కాకపోయినా ఆ సభలో మాట్లాడాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలు నొచ్చుకున్నట్లు సమాచారం. అధికారుల తీరుపై పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేస్తాననడంతో ఈ ప్రొటోకాల్ రగడ ఎటువైపు దారి తీస్తుంది.. అసలు ఏం జరగనున్నదోననే అంశం రసవత్తరంగా మారింది. ఇదిలా ఉండగా కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) వర్ధంతి నిర్వహించకపోవడంపై 'ఆంధ్రజ్యోతి' జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి నాగలేశ్వర్‌ను ఫోన్‌లో వివరణ కోరగా ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని చెప్పారు.

## పది నెలల్లో ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తి..

కళ్యాణ్‌నగర్, ఫిబ్రవరి 10,

): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న 350 పడ కల ఐదు అంతస్థుల భవనాన్ని పది నెలల్లో పూర్తిచేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష కాంట్రాక్టర్ల కు సూచించారు. గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశా రు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తు న్న భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రభుత్వం నిర్దేశ లక్ష్యం ప్రకా రం పది నెలల్లో పూర్తిచేసి ఆసుపత్రి భవనాన్ని రోగులకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. రూ.140కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఐదు అంతస్థుల భవనంలో అన్ని హంగులతో వైద్య సేవలను అందించనున్నట్టు కలెక్టర్ చెప్పారు. పాత, కొత్త బిల్డింగ్‌ల్లో వార్డులకు వెళ్లి రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులతో మాట్లా డారు. ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ, డెంటల్, ఏఆర్‌టీ సెంటర్ బ్లాక్‌లను పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు, ఆర్ఎంఓలు అప్పారావు, చంద్రశేఖర్, అశోక్, ప్రొఫెసర్లు ఉన్నారు. గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ప్రిడియార్టిక్, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ ఓపీలను కలెక్టర్ శ్రీహర్ష తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, హెచ్ఓడీలు లేకపోవడంతో వివరాలను కలెక్టర్ తీసుకున్నారు. వైద్యులు లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో ఓపీ విభాగాల్లో వైద్యులు లేకపోవడంపై కలెక్టర్ శ్రీహర్ష సిమ్స్ ప్రిన్సిపాల్ హిమబిందుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిరోజులుగా ప్రభుత్వ జనర ల్ ఆసుపత్రిలో హెచ్‌వోడీలు, ప్రొసెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సక్రమంగా విధులు నిర్వహించడం లేదనే సమాచారంతోకలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

కెరమెరి, ఫిబ్రవరి 10,

: అడవులను సంరక్షిం చే బాధ్యత మనందరిపై ఉందని కెరమెరి ఎఫ్ఆర్వో సయ్యద్ మజారొద్దీన్ అన్నారు. ఝరి గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎఫ్ఆర్వో మాట్లాడు తూ ప్రకృతి పరిరక్షణ అడవులతోనే సాధ్యమ ని, వాటిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పులి సంచరిస్తుందనే బెదదతో అడవుల్లో నిప్పు పెట్టి వన్యప్రాణులకు హాని కలిగించవద్దని తెలిపారు.

కొంత మంది పంటల రక్షణ పేరిట విద్యుత్ వైర్లు అమర్చడం, వన్యప్రాణులను వేటాడడం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల కాపారులు, చేలకు వెళ్లే రైతులు తీసుకోవాల్సిన జాగ్రతలపై పోస్టర్లు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఎఫ్ఎస్ వో శ్రావంతి, ఎఫ్‌బీవోలు రామయ్య, నరసింహారెడ్డి, దేవిదాస్, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్‌రా వ్, సిబ్బంది షేక్‌గౌస్, కౌలాస్ పాల్గొన్నారు.

## రైతులకు అనుగుణంగా సింగిల్ విండోలను ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 10, జిల్లాలోని రైతుల సంఖ్యకు అనుగుణంగా వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు (సింగిల్ విండో) లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధింత అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో కేంద్ర ప్రభుత్వ పథకం 'సహకార్ సే సమృద్ధి'పై జిల్లా కమిటీ సభ్యులతో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డు డీడీఎం దిలీప్ సహకార్‌సే సమృద్ధి పథకంపై అవగాహన కల్పించడంతో పాటు జిల్లాలో మొత్తం 24 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సింగిల్‌విండోల ఏర్పాటును రైతుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి అన్ని సేవలు సింగిల్ విండోల్లో రైతులకు మరింత మెరుగ్గా అందించాలని అన్నారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, డీఆర్‌డీవో శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్‌బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి, మేనేజర్ రజిత, జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, కేంద్ర సహకార బ్యాంక్ సీఈవో సత్యనారాయణరావు, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అద్దె భవనాల్లో అరకొర వసతులు

భువనగిరి టౌన, ఫిబ్రవరి 10, స్థలం అందుబాటులో ఉ న్నప్పటికీ సొం త భవనాన్ని నిర్మించడంలో ప్రభుత్వం చూపుతున్న అలసత్వంతో విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారు. అరకొర అద్దె భవనాల వసతి గృహాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రం భువనగిరి ఖాజీ మహల్లాలో ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖకు సుమారు 1100 గజాల సొంత స్థలం ఉంది. ఆ స్థలంలో 1972లో సొంత భవనంలో ప్రారంభమైన ఎస్సీ బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరడంతో అధికారులు 2017లో హాస్టల్‌ను అద్దె భవనానికి తరలించారు. మరుసటి సంవత్సరం భువనగిరికి ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహం కూడా మంజూరు అయ్యింది. ఆ హాస్టల్‌కూడా అప్పటి నుంచి అద్దె భవనంలోనే కొనసాగుతోంది.

## నిజాంషుగర్స్ ఎదుట కార్మికుల నిరసన

బోధన్, ఫిబ్రవరి 10, నిజాంషుగర్స్ శక్కర్‌నగర్, మెదక్, మెట్‌పల్లి యూనిట్లకు ప్రైవేట్ యాజమాన్యం అక్రమంగా లేఆఫ్ ప్రకటించి నాటికి తొమ్మిదేండ్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌లోని నిజాంషుగర్ ఫ్యాక్టరీ మెయిన్‌గేట్ ఎదుట కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. 2015 డిసెంబర్ 23వ తేదీ అర్ధరాత్రి నిజాం షుగర్స్‌కు ప్రైవేట్ యాజమాన్యం లేఆఫ్ ప్రకటించింది.



అయితే లేఆఫ్ జరిగిన తొమ్మిదేండ్లకు చట్టప్రకారం చెల్లించాల్సిన వేతనాలను ప్రైవేట్ యాజమాన్యం ఇప్పటివరకు చెల్లించలేదు.

దీంతో తమ వేతన బకాయిలను చెల్లించాలని, నిజాం షుగర్స్‌ను వెంటనే తెరిపించాలని డిమాండ్‌చేస్తూ కార్మికులు నల్లబ్యాడ్జీలతో ఫ్యాక్టరీ మెయిన్ గేట్ ఎదుట నిరసన తెలిపారు. నిజాం షుగర్స్‌ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇంతవరకు ఫ్యాక్టరీని తెరిపించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తంచేశారు. లేఆఫ్ కాలానికి తమ వేతన బకాయిలను ప్రభుత్వం ఇప్పించాలని వారు కోరారు. నిరసన కార్యక్రమంలో కార్మిక నాయకులు ఉపేందర్, నాగుల రవిశంకర్‌గౌడ్, బాలకృష్ణ, శ్రీనివాస్, రాంబాబు, ఈరవేణి సత్యనారాయణ, శ్రీధర్, దాస్, భూమయ్య, శివరాములు, భిక్షపతి, మాజీ కౌన్సిలర్ మిద్దెల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'కస్తూర్బా'లో నిలిచిన బోధన!

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 10, : కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కొన్నిరోజులుగా బోధన తరగతులు కొనసాగడంలేదు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని కాంట్రాక్ట్ రెసిడెన్సియల్ ఉపాధ్యాయులు సమ్మెబాట పట్టడంతో.. కస్తూర్బా పాఠశాలల్లోని విద్యార్థులు చదువు చెప్పేవారు లేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో మొత్తం 95 కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఉండగా.. ఇందులో 5,576 మంది విద్యార్థినులు చదువుతున్నారు. జిల్లాలో సీఆర్‌టీలు 195 మంది ఉండగా.. ఇందులో 121 మంది ఈ నెల 10 నుంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నిరవధిక సమ్మెలో ఉన్నారు. దీంతో పాఠశాలల్లో సబ్జెక్ట్‌ల వారీగా పాఠ్యాంశాలు బోధించేవారు లేక తరగతులు కొనసాగడంలేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు పూర్తి చేసి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. కానీ కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థినులకు అసలు సబ్జెక్టుల వారీగా పాఠ్యాంశాలు పూర్తి కాలేదు. ప్రత్యేక తరగతులు కూడా ముందుకుసాగడంలేదు. దీంతో పదో తరగతి విద్యార్థినులు ఆందోళన చెందుతున్నారు. కలెక్టర్ స్పందించి ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి విద్యార్థులకు బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

పాఠాలు బోధించేవారు లేక ఇబ్బందులు

కాంట్రాక్ట్ టీచర్లు సమ్మెలో ఉండడంతో..చదువు ముందుకు సాగడం లేదు. పాఠాలు చెప్పేవారు లేక ఖాళీగా కూర్చొంటున్నాం. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయి. పాఠాలు మొత్తం పూర్తి కాలేదు. పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు పూర్తి చేసి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు వెంటనే పాఠాలు బోధించి, మాకు నష్టం జరగకుండా చూడాలి. ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో పాఠాలు బోధించేవారు లేరు. పరీక్షలు సమీపిస్తుండడంతో భయంగా ఉ ంది. 13 రోజులుగా పాఠాలు జరగడం లేదు. ఇలా ఐతే మేము ఎలా పాస్ అవుతామో అర్థం కావడం లేదు. అధికారులు స్పందించి పాఠ్యాంశాలు చెప్పేలా చర్యలు తీసుకోవాలి. లేదంటే ఇక్కడ ఉండి చదువుకోవడం చాలా కష్టంగా ఉంది. కస్తూర్బా పాఠశాలల్లో విధులు నిర్వర్తించే సీఆర్‌టీలు ఈనెల 10 నుంచి సమ్మెలో ఉన్నారు. దీంతో నలుగురు తాత్కాలిక ఉపాధ్యాయులతో బోధన కొనసాగుతున్నది. పాఠ్యాంశాలు ముందుకు సాగక విద్యార్థినులు ఆందోళన చెందుతున్నారు.

# వివేక్ సారూ.. ఇదిగో ఇసుక దందా!

మంచిర్యాల, ఫిబ్రవరి 10,

: "చెన్నూర్ నియోజకవర్గంలో ఎవ్వరు కూడా బియ్యం దందా.. భూ దందా.. ఇసుక దందాలు చేయవద్దు. ఈ విషయంలో పోలీసులకు, ప్రభుత్వ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఉంది.. నిజనిజాలు బయటపెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోండి. దందాలు చేసేటోళు ఎంత పెద్దవారైనా విడిచిపెట్టేది లేదు. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించవద్దు. ఇందారంలో ఇసుక తీసేటోళ్లు నా పేరు చెబుతున్నరంటున్నరు. నేను ఎవరికీ ఇసుక తీసుకెళ్లమని చెప్పలేదు.



వే బిల్లులు ఉన్న లారీలు మాత్రమే రోడ్ల మీదకు రావాలి. జీరో లారీలు కనిపిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలని పోలీసులను ఆదేశిస్తున్నా." అంటూ తెగ ప్రచారం చేసుకున్నారు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్.

ఆయన మాట్లాడిన వీడియోను పార్టీ లోగోతో సహా సోషల్ మీడియాలో జోరుగా వైరల్ చేశారు హస్తం లీడర్లు. ఎన్నికలకు ముందు నియోజకవర్గంలో జరిగే ఇసుక అక్రమ రవాణాకు అప్పుడున్న ఎమ్మెల్యే బాల్కసుమనే కారణమంటూ.. ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన గడ్డం వివేక్ తప్పుడు ప్రచారం చేశారు. మరి అప్పుడున్న ఎమ్మెల్యే ఇసుక దందా చేస్తే.. ఇప్పుడు జరుగుతున్న అక్రమ రవాణా వెనుక ఎమ్మెల్యే వివేక్ ఉన్నట్లేనా.. అనే చర్చ ప్రస్తుతం చెన్నూర్ నియోజకవర్గంలో జోరుగా సాగుతున్నది. ఎలాంటి దందాలు చేయనివ్వనని చెప్పిన ఎమ్మెల్యే సారు.. మరి ఇప్పుడు వేలాల కేంద్రంగా జరుగుతున్న అక్రమ ఇసుక దందాపై ఏమని సమాధానం చెబుతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఇరిగేషన్ అవసరాలకే ఇసుక తీయాలి..

చెన్నూర్ నియోజకవర్గంలోని జైపూర్ మండలం వేలాల, కిష్టాపూర్ శివారులోని క్వారీ ఇరిగేషన్ క్వారీ. కేవలం ఇరిగేషన్ అవసరాలకు మాత్రమే ఇక్కడి నుంచి ఇసుక తవ్వాలి. పైగా ఇసుక తరలించే వాహనాలపై ఇరిగేషన్ అనే ఫ్లెక్సీ ప్రదర్శించాలి. కానీ ప్రస్తుతం మైనింగ్ అధికారులు పర్మిషన్ ఇచ్చిన చోట కాకుండా ఇరిగేషన్ పేరు చెప్పి వేరే ప్రాంతాల్లో ఇసుక తీసి ప్రైవేటుగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మైనింగ్ నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక క్వారీ నడపాలి. కానీ అర్ధరాత్రుళ్లు, తెల్లవారుజామున సైతం లారీలు రోడ్లపైకి వస్తున్నాయి.

రాత్రీ.. పగలు అనే తేడా లేకుండా 24 గంటల పాటు ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని, అవి కూడా జీరోగా కొడుతున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయాల నష్టం జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందనే విమర్శలు సైతం వ్యక్తవుతున్నాయి. పర్మిషన్ ఉందని చెప్పుకుంటూ.. అనుమతి తీసుకున్న దగ్గర కాకుండా మరో చోట ఇసుక తీస్తున్నారని, వే బిల్లులు లేకుండా జీరో కొడుతున్నారని స్థానిక నాయకులు సైతం ఆరోపిస్తున్నారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో వేలాల మాజీ ఎంపీటీసీ జాడి యేసయ్య కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమవుతున్నది.

ఎమ్మెల్యే వేలాలకు వచ్చి చూడాలి

ఇందారం గోదావరిలో ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా చేసినప్పుడు.. దాని వెనుక నేను లేనని.. నియో జకవర్గంలో ఎలాంటి ఇసుక దందా చేయొద్దని ఎమ్మెల్యే వివేక్ చెప్పారు. మరి ఇప్పుడు ఇంత దర్జాగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే ఆయన ఎందుకు స్పందించడం లేదు. దందా సా గుతున్న తీరును ఎమ్మెల్యే వేలాలకు వచ్చి చూడా లి. ఎమ్మెల్యే ప్రమేయం లేకపోతే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలి. ఇసుక అక్రమ రవాణాతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న విషయాన్ని అధికారులు గుర్తించాలి. లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.

# దశాబ్దాలుగా మాటల్లోనే..

-నిజామాబాద్, ఫిబ్రవరి 10,

ఏడాది క్రితం వరకు కేసీఆర్ హయాంలో జక్రాన్‌పల్లి ఎయిర్ పోర్టుపై ఆశలు సజీవంగా ఉండేవి. ఢిల్లీ పర్యటనలో ప్రతిసారి ఉమ్మడి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్యేలంతా ఈ అంశాన్ని ప్రస్తావించారు. కేంద్ర పౌర విమానయాన శాఖతో ప్రతిసారి సంప్రదింపులు జరిపేది. కానిప్పుడు ఈ అంశం వరంగల్ ఎయిర్ పోర్టుకే పరిమితమైంది. కాంగ్రెస్ సర్కారు సైతం వరంగల్‌లోని మామూనూరు ఎయిర్ పోర్టుపైనే దృష్టిసారించింది. గడిచిన ఏడాది కాలంలో రేవంత్ రెడ్డి సర్కారు జక్రాన్‌పల్లి ఎయిర్ పోర్టు అంశంపై ఊసెత్తిన దాఖలాలులేవు. 2019 నుంచి రెండుసార్లు బీజేపీకి చెందిన ఎంపీ ధర్మపురి అర్వింద్ బాధ్యత వహిస్తున్నప్పటికీ%ౕ%ఎయిర్‌పోర్టు అంశంపై ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. ఎయిర్ పోర్టు అంశాన్ని మరుగన పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. వరంగల్ ఎయిర్ పోర్టుపైనే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించగా..కేంద్రం కూడా అందుకు సహకరిస్తోంది.

రియల్ వ్యాపారులకే మేలు..

జక్రాన్‌పల్లి ఎయిర్‌పోర్టు అంశం కేవలం మాటలకే పరిమితమవగా.. ఇప్పటివరకు స్థానికులకు పైసా ప్రయోజనం దక్కలేదు. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రం భారీగా లాభాలు వచ్చాయి. ఎయిర్ పోర్టు అంశాన్ని బూచీగా చూపి ఇష్టారీతిన వ్యవసాయ భూములను తెగనమ్మేశారు. భూములకు ధరలు పెంచేసి ఇష్టారీతిన చేతులు మార్చారు. సామాన్యులకు లేనిపోని ఆశలు కల్పించి వెంచర్లు చేసి ప్లాట్లు కట్టబెట్టారు. రియల్ వ్యాపారులకు ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా మిగిల్చింది. కానీ రియల్ ఎస్టేట్ బ్రోకర్ల మాటలు విని పెట్టుబడి పెట్టిన వారందరూ తీవ్ర నష్టమే చవి చూడాల్సి వచ్చింది. పెరగని గజం ధరలతో ఇక్కట్లు పడుతున్నారు. తీరా అమ్ముకుందామంటే కొనే వారు కరువయ్యారు. వ్యవసాయ భూములైతే ఇష్టారీతిన ధరలను చేర్చారు. రోడ్డుపై ఎకరా భూమి రూ.కోట్లలో చేరింది. ఎయిర్ పోర్టు ఏర్పాటు అంశాన్ని కారణంగా చూపి డిచ్‌పల్లి నుంచి మొదలు పెడితే ఆర్మూర్ వరకు 44వ నంబర్ జాతీయ రహదారికి ఇరువైపులా రియల్ వ్యాపారులు చేసిన దందా అనేక రీతుల్లో విస్తరించింది. పెట్టిన ధరకైనా పైసల్ వాపస్ వస్తే బాగుండును అనుకుని మదన పడుతున్నారు.

తెలంగాణ అభివృద్ధిపై సంపూర్ణ అవగాహన ఉన్న కేసీఆర్ గతంలో జక్రాన్‌పల్లి ఎయిర్ పోర్టు అభివృద్ధిపై దృష్టి సారించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రభావంతో కొన్ని ఇబ్బందులు తలెత్తినప్పటికీ వాటిని అధిగమించేందుకు తీవ్రంగా కృషి చేశారు.

# క్రికెట్‌ను వదిలేసి, పిల్లలను చూసుకోవాలన్నారు:

## ‘పెళ్లిచూపుల’ను గుర్తుచేసుకున్న మిథాలీ రాజ్



పెళ్లిచూపుల్లో తనను అడిగిన ప్రశ్నలను ప్రముఖ మహిళా క్రికెటర్ మిథాలీ రాజ్ గుర్తుచేసుకున్నారు. రెండు దశాబ్దాల పాటు తన ఆటతో మహిళా క్రికెట్‌కు సరికొత్త ఊపిరి పోసి.. ఎంతోమంది అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచింది స్టార్ క్రికెటర్ మిథాలీరాజ్. ఆటలో తన సుదీర్ఘ ప్రస్థానానికి రెండేళ్ల క్రితమే వీడ్కోలు పలికినా ఇంతవరకూ వివాహబంధంలోకి అడుగుపెట్టలేదు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న మిథాలీ తన వ్యక్తిగత జీవితం గురించి అనేక ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఈ సందర్భంగా పెళ్లిచూపుల్లో తనకు ఎదురైన ఇబ్బందికర అనుభవాలను గుర్తుచేసుకుంది.

%“క్రికెట్‌లో రాణిస్తున్న సమయంలో నాకు ఎన్నో పెళ్లి సంబంధాలు వచ్చాయి. మా అమ్మ తరఫు బంధువుల ఒత్తిడి మేరకు కొన్ని పెళ్లిచూపులకు సిద్ధమవ్వాల్సి వచ్చింది. ఆ సమయంలో కొంతమంది అబ్బాయిలతో మాట్లాడారు. పరిచయాలు అయిపోగానే వారు పెళ్లి తర్వాత పరిస్థితుల గురించి మాట్లాడేవారు. ఎంతమంది పిల్లలు కావాలి? అని అడిగేవారు. నేనెప్పుడూ క్రికెట్ గురించే ఆలోచించేదాన్ని. ఇలాంటి ప్రశ్నలు ఊహించలేదు. ఎవరితోనూ దీని గురించి చర్చించకపోవడంతో ఆ సందర్భంగా ఒకింత ఇబ్బందికి గురిచేసింది. అప్పటికి నేను భారత మహిళా జట్టు కెప్టెన్‌గా ఉన్నా. అలాంటి నన్ను పెళ్లిచూపులకు వచ్చిన ఓ వ్యక్తి వివాహం తర్వాత క్రికెట్ మానేసి పిల్లలను మాత్రమే చూసుకోవాలని చెప్పాడు. పెళ్లి తర్వాత అత్తగారికి సేవలు చేస్తావా? ఆడుతావా? ఈ రెండింటిలో ఏది నీకు ముఖ్యం అని అడిగినవాళ్లూ ఉన్నారు” అని మిథాలీ వివరించింది.

అలాంటి సంబంధాలకు తాను నో చెప్పానని మిథాలీ తెలిపింది. ఇలాంటి ఆలోచనాధోరణి మానుకోవాలని కొంతమంది స్నేహితులకు తనకు చెప్పినట్లు పేర్కొంది. “జీవితంలో కొంత సర్దుకోవడం నేర్చుకోవాలని నా క్రికెటర్ ఫ్రెండ్ ఒకరు చెప్పారు. ఇలాంటి లైఫ్‌స్టైల్ ఉంటే నాకు జీవిత భాగస్వావే దొరకరని ఆటపట్టించేవారు. నా కెరీర్ కోసం మా అమ్మానాన్న ఎన్నో త్యాగాలు చేశారు. నేనూ ఎన్నో వదులుకున్నా. ఇప్పుడు ఎవరో ఒక వ్యక్తి కోసం ఇంత మంది జీవితాన్ని పక్కనబెట్టాలా? అది నావల్ల కాదు అని గట్టిగా చెప్పేశా” అని ఈ మాజీ కెప్టెన్ గుర్తుచేసుకుంది.

# అడిలైడ్ చేరుకున్న టీమ్ఇండియా..

## టోపీల షాపింగ్.. ‘నో ఎంట్రీ’లో ఇరుక్కుపోయిన జైస్వాల్

ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్‌తో వార్మప్ మ్యాచ్‌లో విజయం సాధించిన టీమ్ఇండియా జట్టు ( కాన్‌బెరా నుంచి అడిలైడ్‌కు చేరుకుంది. ఈక్రమంలో భారత ఆటగాళ్లు సర్ఫరాజ్ ఖాన్, శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్ ( ఎయిర్‌పోర్ట్‌లో షాపింగ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోను బీసీసీఐ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తదితర ఆటగాళ్లు ఎయిర్‌పోర్ట్ ప్రవేశం ద్వారం నుంచి బయటికి రాగా.. యశస్వి జైస్వాల్ ( మాత్రం చూసుకోకుండా ‘నో ఎంట్రీ’ అని రాసి ఉన్న ఎరియాలోకి వెళ్లాడు. జైస్వాల్ అక్కడున్న గ్లాస్ డోర్ వెనక లాక్ అయిపోయి అందులోనే ఇరుక్కుపోయాడు. దీంతో భారత ఆటగాళ్లు నవ్వుకున్నారు. కాసేపటికే యశస్వి బయటివచ్చాడు.

ఎయిర్‌పోర్ట్‌లోనే కొంతమంది ప్లేయర్లు టోపీల షాపింగ్ చేస్తూ సరదాగా గడిపారు. సర్ఫరాజ్, వాషింగ్టన్ సుందర్ కొన్నిరకాల టోపీలను ధరించారు. సుందర్ బ్లాక్ కలర్ టోపీని పెట్టుకొని ఎలా ఉన్నాను? అని సర్ఫరాజ్‌ని అడగ్గా.. బాలీవుడ్ సినిమా మిస్టర్ ఇండియాలోని విలన్ ‘మొగాంబో’లా




ఉన్నావని (నవ్వుతూ) సర్ఫరాజ్ పేర్కొన్నాడు. చివరకు అశ్విన్ సూచన మేరకు సుందర్ గోధుమరంగు ఉన్న టోపీని కొనుగోలు చేశాడు. డిసెంబరు 6 నుంచి అడిలైడ్ వేదికగా ఆసీస్, భారత్ మధ్య డే/నైట్ (పింక్ బాల్ టెస్టు) ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. మరోవైపు.. వ్యక్తిగత కారణాలతో భారత్‌కు వచ్చిన కోచ్ గౌతమ్ గంభీర్.. అడిలైడ్ చేరుకొని భారత జట్టుతో కలిశాడు.

# అడిలైడ్ టెస్టు.. రోహిత్ స్థానం ఎక్కడ?

ఆస్ట్రేలియాతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తొలి టెస్టుకు కెప్టెన్ రోహిత్ శర్మ (ఆడలేకపోయాడు. తనయుడు జన్మించడంతో ఆలస్యంగా కంగారూ గడ్డపై అడుగుపెట్టిన అతడు ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్‌తో రెండు రోజుల మ్యాచ్‌లోనూ పాల్గొన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ మిడిలార్డర్‌లో బరిలో దిగాడు. అడిలైడ్‌లో డేనైట్‌గా జరిగే రెండో టెస్టు)లోనూ రోహిత్ మిడిలార్డర్‌లోనే ఆడతాడా? తన స్థానాన్ని రాహుల్‌కు త్యాగం చేస్తాడా? లేక ఎప్పటిలాగే ఇన్నింగ్స్‌ను ఆరంభిస్తాడా?



రోహిత్ స్థానం ఓపెనింగ్.. కానీ అతడు ఆలస్యంగా ఆస్ట్రేలియాకు రావడంతో తొలి టెస్టులో యశస్వి జైస్వాల్ తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ ఆరంభించాడు. ఈ జోడీ గొప్పగా క్లిక్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో రాణించలేకపోయినా రెండో ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ భాగస్వామ్యంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. విజయవంతమైన ఈ జోడీని రెండో టెస్టులో మేనేజ్‌మెంట్ మార్చే అవకాశం లేకపోవచ్చు. దీంతో ఆలస్యంగా జట్టును కలుసుకున్న రోహిత్ మూడో స్థానంలో రావాల్సి ఉంటుంది. లేకపోతే మిడిలార్డర్‌లో బరిలో దిగాల్సి రావొచ్చు. బొటను వేలి గాయంతో మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ తొలి టెస్టులో ఆడలేకపోయాడు. ఇప్పుడు అతడు కూడా అందుబాటులోకి వచ్చాడు. ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్‌తో మ్యాచ్‌లో బరిలో దిగిన అతడు అర్ధసెంచరీతో ఫామ్ చాటుకున్నాడు. గిల్ సాధారణంగా మూడో స్థానంలో ఆడతాడు. మరి రోహిత్ తుది జట్టులోకి వస్తే గిల్‌ను అదే స్థానంలో కొనసాగిస్తారా లేక రోహిత్‌ను ఆ స్థానంలో దించి శుభ్‌మన్‌ను మిడిలార్డర్‌లోకి పంపుతారా అన్నది ఆసక్తికరం.

అయితే గులాబి బంతితో.. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో జరిగే రెండో టెస్టు భారత బ్యాటర్లకు పరీక్ష పెట్టనుంది. ముఖ్యంగా టిల్ట్ అవర్‌లో క్రీజులో నిలవడం చాలా కీలకం. ఈ నేపథ్యంలో రోహిత్‌తో పోలిస్తే మంచి టెక్నిక్ ఉన్న శుభ్‌మన్‌నే మూడో స్థానంలో పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే చాన్నాళ్ల తర్వాత రోహిత్‌ను మిడిలార్డర్‌లో చూడొచ్చు. కెరీర్ ఆరంభంలో అతడు 5, 6 స్థానాల్లోనే బ్యాటింగ్‌కు వచ్చేవాడు. ఓపెనర్‌గా ప్రమోషన్ వచ్చిన తర్వాత విజయవంతమయ్యాడు. అతడు ఈ స్థానంలోనే ఎక్కువ పరుగులు సాధించాడు. అనుభవజ్ఞుడైన రోహిత్ లోయర్ ఆర్డర్‌లో దిగితే జట్టుకు మేలు చేస్తుందని క్రికెట్ పండితులు అంటున్నారు. మరి తన ఓపెనింగ్ స్లాట్‌ను అతడు త్యాగం చేస్తాడా అన్నదే ఆసక్తికరం.

రోహిత్ ఓపెనింగ్‌కు వస్తే.

మరి ఎప్పటిలాగే రోహిత్ కొత్త బంతిని ఎదుర్కోవాలని నిర్ణయించుకుంటే భారత జట్టు కూర్పు భిన్నంగా ఉండబోతోంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ ఆరంభించిన కేఎల్ రాహుల్ ఎప్పటిలాగే మిడిలార్డర్‌లో ఆడే అవకాశం ఉంది. పెర్త్ టెస్టులో మూడో స్థానంలో బరిలో దిగిన దేవ్‌దత్ పడిక్కల్ రాణించలేకపోయాడు. ఇప్పుడా స్థానాన్ని ఎప్పటిలాగే శుభ్‌మన్ గిల్ భర్తీ చేసే అవకాశాలున్నాయి. మరోవైపు గత కొంతకాలంగా రాహుల్ ఫామ్‌లో లేడు. పెర్త్ టెస్టుతోనే అతడు ఓపెనర్‌గా దిగి రాణించాడు. మళ్లీ మిడిలార్డర్‌కు వెళ్లే అదే ఫామ్‌ను కొనసాగించగలడా అన్నదే చూడాలి. పెర్త్ టెస్టులో ఆరో స్థానంలో వచ్చిన ధ్రువ్ జురెల్ రాణించలేకపోయాడు. రెండో టెస్టులో రోహిత్ లేదా రాహుల్ ఆ స్థానంలో బరిలో దిగాల్సి ఉంటుంది. రోహిత్ ఆడితే ఓపెనర్‌గా బరిలో దిగే అవకాశాలే ఎక్కువ. కానీ అంచనాలకు భిన్నంగా ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ మ్యాచ్‌లో రోహిత్ మిడిలార్డర్‌లో ఆడాడు. దీన్నిబట్టి చూస్తే రెండో టెస్టులోనూ డౌన్ ది ఆర్డర్‌లోనే బరిలో దిగే అవకాశాలున్నాయి. మరి ఈ కొత్త కూర్పు వల్ల భారత జట్టుకు ఎలాంటి మేలు కలుగుతుందో చూడాలి.

# నేను భారత మూలాలున్న వ్యక్తిని:

## పాక్ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్

పాకిస్థాన్ తరఫున ఆడిన అత్యుత్తమ వికెట్ కీపర్‌లలో రషీద్ లతీఫ్ ఒకరు. తరచూ క్రికెట్ విషయాలపై స్పందిస్తూ వార్తల్లో నిలుస్తుంటాడు. ముఖ్యంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకునే చెత్త నిర్ణయాలపై ఘాటుగా స్పందిస్తాడు. అయితే, రషీద్ లతీఫ్ భారత మూలాలున్న వ్యక్తి అని చాలామందికి తెలీదు. 1950లో రషీద్ తండ్రి ఉత్తరప్రదేశ్ నుంచి పాకిస్థాన్ కు వలస వెళ్లారు. తను భారత మూలాలున్న వ్యక్తినని రషీద్ లతీఫ్ స్వయంగా ఇటీవల ఓ కార్యక్రమంలో చెప్పాడు. తన సోదరుల్లో ఒకరు ఇప్పటికీ ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్‌లో నివసిస్తున్నట్లు పేర్కొన్నాడు.



“దేశం విడిచి వెళ్లినంత మాత్రాన అక్కడి ప్రజలను మర్చిపోయినట్లు భావించొద్దు. నేను భారత మూలాలున్న వ్యక్తినే. కాదంటారా? నా సోదరుల్లో ఒకరు సుల్తాన్‌పూర్‌లో నివసిస్తున్నారు. నా కుటుంబంలో 90 శాతం మంది కూడా అక్కడే నివసిస్తున్నారు.’ అని రషీద్ లతీఫ్ పేర్కొన్నాడు.

# ఐపీఎల్ వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలి.. టీ20 క్రికెట్‌లో

## ప్రపంచ రికార్డు సృష్టించిన ఉర్విల్ పటేల్

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ లో గుజరాత్ ఓపెనర్ ఉర్విల్ పటేల్ సత్తాచాటుతున్నాడు. ఆరు రోజుల వ్యవధిలోనే రెండో సెంచరీ బాదాడు. మంగళవారం ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉర్విల్ 36 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్నాడు. దీంతో 183 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 13.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ సెంచరీ ద్వారా ఉర్విల్ పటేల్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. టీ20 క్రికెట్‌లో 40 బంతులలోపే రెండు సెంచరీలు చేసిన తొలి ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఉర్విల్ గత వారం త్రిపురపై కేవలం 28 బంతుల్లోనే శతకం బాదిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే టీ20 క్రికెట్‌లో వేగవంతమైన సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. భారత్ తరఫున టీ20ల్లో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు ఇప్పుడు ఉర్విల్ పటేల్ పేరిటే ఉంది. ఉత్తరాఖండ్‌తో మ్యాచ్‌లో ఉర్విల్ 41 బంతుల్లో 115 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ 26 ఏళ్ల బ్యాటర్ 8 ఫోర్లు, 11 సిక్స్‌లు బాది ప్రత్యర్థి జట్టు బౌలర్లకు చుక్కలు చూపించాడు.



ఇటీవల ముగిసిన ఐపీఎల్ మెగా వేలంలో ఉర్విల్ అన్‌సోల్డ్‌గా మిగలడం గమనార్హం. కనీస ధర రూ.30 లక్షలతో వేలంలో బరిలో నిలిచిన ఈ క్రికెటర్‌ను కొనుగోలు చేయడానికి ఫ్రాంఛైజీలు ఆసక్తి చూపలేదు. అయితే, ఉర్విల్ పటేల్ ఐపీఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. బేస్ ధర రూ.20 లక్షలకు జట్టులో చేర్చుకుంది. కానీ, అతడికి ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. 2024 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడిన ఉర్విల్.. 94 సగటుతో 295 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఏకంగా 25 సిక్స్‌లు బాది టాప్‌లో ఉన్నాడు.

# బుమ్రా.. బుమ్రా

‘బుమ్రాను ఇప్పటికే చాలా సార్లు ఎదుర్కొన్నా. అయినా ఆడిన ప్రతిసారీ సవాలుగా అనిపిస్తుంది. అతడి బౌలింగ్ శైలి అంతుచిక్కదు”.. ప్రపంచ మేటి బ్యాటర్లలో ఒకడిగా పేరు తెచ్చుకున్న స్టీవ్ స్మిత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలివి. “బుమ్రా ప్రపంచ క్రికెట్ చరిత్రలోనే మేటి ఫాస్ట్‌బౌలర్లలో ఒకడిగా కెరీర్‌ను ముగిస్తాడు. నేను కెరీర్ ముగించాక బుమ్రాను ఎదుర్కొన్నానని నా మనవళ్లకు చెప్పుకుంటా”... ఈ వ్యాఖ్య ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్‌ది. వీళ్లిద్దరే కాదు.. ఆస్ట్రేలియా తాజా, మాజీ ఆటగాళ్లు చాలామంది బుమ్రాను ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. అతణ్ని ఎదుర్కోవడం ఆషామాషీ వ్యవహారం కాదంటున్నారు. ఇక భారత ఆటగాళ్లు, మాజీలు, అభిమానులు బుమ్రా ప్రదర్శనతో ఎంతగా పొంగిపోతుంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. భారత జట్టులో కోహ్లి, రోహిత్ శర్మ లాంటి స్టార్ బ్యాటర్లున్నా.. ప్రస్తుతం చర్చలన్నీ బుమ్రా చుట్టూనే తిరుగుతున్నాయి. అందుక్కారణం.. పెర్త్ టెస్టులో తన అద్భుత బౌలింగ్ విన్యాసాలతో మ్యాచ్‌ను మలుపు తిప్పిన తీరే! సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురై ఆత్మవిశ్వాసం లోపించిన టీమ్ఇండియా.. కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ లేకుండా బరిలోకి దిగి, బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాను 295 పరుగులతో చిత్తు చేసి సిరీస్‌లో ఆధిక్యం సంపాదిస్తుందని ఎవ్వరూ ఊహించి ఉండరు! ఈ గెలుపులో ప్రధాన ఘనత బుమ్రాదే. తొలి రోజు బ్యాటింగ్ వైఫల్యంతో వెనుకబడ్డ భారత్‌ను.. తన అద్భుత బౌలింగ్ నైపుణ్యాలతో పైచేయి సాధించేలా చేసిన ఘనత అతడిదే. పేస్, స్వింగ్ కలగలిపి అతను సంధించిన బంతులకు ఆస్ట్రేలియా బ్యాటర్ల దగ్గర సమాధానమే లేకపోయింది. ఊహించని ఈ దాడికి బిక్కచచ్చిపోయింది కమిన్స్ సేన. ఇక ఆ జట్టు మ్యాచ్‌లో పుంజుకోవడానికి అవకాశమే లేకపోయింది. ఈ మ్యాచ్‌కు కెప్టెన్ కూడా అయిన బుమ్రా.. తన ప్రదర్శనతో జట్టులో గొప్ప స్ఫూర్తినే నింపాడు. దీంతో బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్‌లో ఎంతో పట్టుదలతో ఆడి జట్టుకు భారీ స్కోరునందించారు. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనూ బుమ్రా కొట్టిన దెబ్బతో ఆసీస్ కోలుకోలేకపోయింది. దీంతో ఘనవిజయం భారత్ సొంతమైంది. సిరీస్ ఆరంభానికి ముందు కాగితం మీద ఆసీస్ బ్యాటింగ్ లైనప్ భీకరంగా కనిపించింది.

# బాద్‌షా - బిగ్ Bని వెనక్కినెట్టిన కెప్టెన్ కూల్.. ‘బ్రాండ్’లో ధోనీ జోరు

: మైదానంలో అతడు కనిపించేది కేవలం రెండు నెలలు. మిగతా కాలమంతా వ్యక్తిగత జీవితానికే కేటాయిస్తాడు. కానీ, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ విషయంలో మాత్రం బాలీవుడ్ స్టార్లను వెనక్కి నెట్టేసి రికార్డు సొంతం చేసుకున్నాడు. ఏడాది పొడవునా సినిమాలు, టీవీ కార్యక్రమాలతో బిజీగా గడిపే వారికంటే తన ‘బ్రాండ్’ ఏమాత్రం తగ్గలేదని నిరూపించాడీ టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ. క్రికెట్ అభిమానులు ముద్దుగా ‘తలా’ అని పిలుచుకునే ధోనీ 2024 సంవత్సరం తొలి అర్ధభాగంలో భారీ సంఖ్యలో యాడ్స్‌తో మెరిశాడు. ఐదేళ్ల కిందటే అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేసిన ధోనీ ప్రస్తుతం ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. టామ్ మీడియా రీసెర్చ్ ప్రకారం 42 బ్రాండ్లకు ప్రచారకర్తగా వ్యవహరించాడు.




అందులో ముఖ్యమైవని..

ఎంఎస్ ధోనీ వ్యాపారపరంగా లగ్జరీ కార్ల నుంచి అన్నిరకాల బ్రాండ్ల యాడ్స్‌లో నటించాడు. అదే సమయంలో ఓటు ఔచిత్యాన్ని తెలిపేలా ఎలక్షన్ కమిషన్‌తో కలిసి రఝూర?ండ్‌లో పనిచేశాడు. ధోనీ బ్రాండ్లలో కొన్ని.. సిట్రాన్, డ్రోన్ స్టార్టప్ గరుడ ఎయిరోస్పేస్, ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన క్లియర్‌ట్రిప్, పెప్సీ కో, ఈమోటోరాడ్, మాస్టర్ కార్డ్, గల్ఫ్‌ఆయిల్, ఓరియంట్ ఎలక్ట్రిక్ ఉన్నాయి. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో మరోసారి అభిమానులను అలరించేందుకు ధోనీ సిద్ధమవుతున్నాడు. దీంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదని బిజినెస్ వర్గాలు పేర్కొన్నాయి.

బాలీవుడ్ స్టార్లను మించి..

నటులపరంగా బాలీవుడ్ స్టార్లు అక్షయ్ కుమార్, షారుక్ ఖాన్, అమితాబ్ బచ్చన్ బ్రాండ్‌లకు ప్రచారం చేయడంలో ముందుంటారు. అక్షయ్ 22, షారుక్ 20, అమితాబ్ రోజుకు 16 గంటల చొప్పున స్క్రీన్ ప్రెజెన్స్ ఉంటుంది. వీరితో పోలిస్తే ధోనీ 14 గంటలు మాత్రమే. కానీ, బ్రాండ్ల విషయంలో అమితాబ్, షారుక్‌ను ధోనీ అధిగమించాడు. ధోనీ అత్యధికంగా 42 ఎంబార్స్‌మెంట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత బిగ్‌బి అమితాబ్ 41, షారుక్ ఖాన్ 34, అక్షయ్ కుమార్ 28, సౌరభ్ గంగూలీ 24, విరాట్ కోహ్లి 21, రణ్‌వీర్ సింగ్ 21 స్థానాల్లో నిలిచారు.

# పెర్త్ టెస్టులో నాతోనూ యశస్వి స్లెడ్జింగ్: నాథన్ లైయన్ రివీల్




ఆసీస్‌పై తొలి టెస్టులో భారత్ భారీ విజయం సాధించడంలో యశస్వి జైస్వాల్ సెంచరీ కూడా కారణం. టీమ్ఇండియా బౌలర్లే కాకుండా.. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు పరుగులు చేయడంతో అలవోకగా గెలిచింది. మరీ ముఖ్యంగా పెర్త్ పిచ్‌పై యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఆసీస్ బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఈ క్రమంలో మిచెల్ స్టార్క్‌ను మాటలతో కవ్వించాడు. ‘నీ బంతులు చాలా స్లోగా ఉంటున్నాయి’ అని చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, స్టార్క్‌ను కాకుండా నాథన్ లైయన్‌ను కూడా స్లెడ్జ్ చేశాడట. ఇదే విషయాన్ని లైయన్ వెల్లడించాడు.

“యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ చేసే సమయంలో నేను బౌలింగ్‌కు వచ్చా. అప్పుడు నాతో ‘నువ్వు లెజెండ్ బౌలర్‌వి. కాకపోతే పెద్దోడివి అయిపోయావు’ అని అన్నాడు. అప్పుడు యశస్వి 120 పరుగులపైన ఉన్నాడనుకుంటా. అయితే, అతడు అలా అనడం నాకు చాలా సరదాగా అనిపించింది. అదే మాటను యశస్వితో చెప్పా” అని నాథన్ తెలిపాడు.

కేవలం బుమ్రాపైనే ఆధారపడలేదు

“మాతో టెస్టు సిరీస్ బరిలోకి దిగిన భారత జట్టు చాలా బలంగా ఉంది. సీనియర్లు, యువకులతో సమతూకంగా ఉంది. కేవలం బుమ్రాపైనే ఆ జట్టు ఆధారపడలేదు. ప్రతి ఒక్కరూ విజయం కోసం ఆడేందుకు ప్రయత్నిస్తున్నారు. మేం కూడా భారత్ జట్టులోని ఏదో ఒక్క ప్లేయర్‌నే దృష్టిలో పెట్టుకుని పోరాడటం లేదు. శుక్రవారం నుంచి మొదలయ్యే రెండో టెస్టులో మా బ్రాండ్ క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తాం. నాణ్యమైన జట్టుతో ఆడేటప్పుడు ప్రతి విభాగంపై దృష్టిసారించాలి. ప్రపంచంలోనే అత్యుత్తమ జట్లలో భారత్ ఒకటి. అందులో ఎలాంటి అనుమానం లేదు. తొలి టెస్టు తుది జట్టులో సీనియర్ క్రికెటర్లు అశ్విన్, రవీంద్ర జడేజాను పక్కన పెట్టడంపై నన్ను ఆశ్చర్యపరిచింది. ఆ జట్టులో క్వాలిటీ ప్లేయర్లకు కొదవేం లేదని నిరూపితమైంది” అని ఆసీస్ టాప్ స్పిన్నర్ నాథన్ లైయన్ వ్యాఖ్యానించాడు.

# ధోనీపై షాకింగ్ కామెంట్స్.. హర్భజన్ మరో పోస్టు వైరల్

భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ గురించి మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ( చేసిన సంచలన వ్యాఖ్యలు షాకింగ్‌కు గురి చేశాయి. ధోనీకి తనకు చాలా ఏళ్లుగా మాటలు లేవని చెప్పడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే హర్భజన్ పెట్టిన మరో పోస్టు వైరల్‌గా మారింది.



“మంచి స్నేహితులు ఎంత సులువుగా అపరిచితులుగా ఎలా మారతారో.. అదేవిధంగా ఇద్దరు అపరిచితులు కూడా బెస్ట్ ఫ్రెండ్స్‌గా మారతారు” అని హర్భజన్ ‘ఎక్స్’ (ట్విటర్) వేదికగా పోస్టు చేశాడు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. కాగా.. ఎంఎస్ ధోనీకి, తనకు మధ్య మాటల్లేవని.. మేమిద్దరం స్నేహితులం కాదంటూ హర్భజన్ వెల్లడించాడు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం సంచనలంగా మారాయి.

ధోనీతో తాను మాట్లాడనని.. తమ మధ్య మాటలు లేక 10 ఏళ్లు దాటిందని పేర్కొన్నాడు. “నాకు, ధోనీతో ఏ సమస్య లేదు. అతనే నాతో మాట్లాడటం లేదు. దానికి గల కారణాలేంటో తెలీదు. నేను సీఎస్కే తరఫున ఆడుతున్నప్పుడు మేము మాట్లాడుకున్నాము. అది కూడా మైదానం వరకే పరిమితం. అతను నా గదిలోకి రాలేదు. నేను కూడా అతని గదిలోకి వెళ్లలేదు. అయితే.. ధోనీతో నాకేం విరోధం లేదు. అతను ఏదైనా చెప్పాలనుకుంటే నాకు చెప్పగలడు” అని హర్భజన్ తెలిపాడు.

# నాకు కష్టమైనా.. జట్టుకు అదే బెస్ట్: బ్యాటింగ్ ఆర్డర్‌పై రోహిత్ శర్మ క్లారిటీ

తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యంలో భారత్ విజయం సాధించింది. వ్యక్తిగత కారణాలతో మొదటి మ్యాచ్‌కు రెగ్యులర్ సారథి రోహిత్ అందుబాటులో లేని సంగతి తెలిసిందే. ఆ తర్వాత భారత జట్టుతో రోహిత్ ( చేరాడు. మొదటి టెస్టులో ఓపెనర్‌గా కేఎల్ రాహుల్ సక్సెస్ కావడంతో.. రోహిత్ బ్యాటింగ్ స్థానం ఎక్కడ? అనే ప్రశ్న తలెత్తింది. మాజీలు ఎవరికి తోచినవిధంగా వారు విశ్లేషణ చేశారు. అయితే, వాటికి ముగింపు చెబుతూ కెప్టెన్ రోహిత్ శర్మనే ( క్లారిటీ ఇచ్చేశాడు. అడిలైడ్ వేదికగా శుక్రవారం నుంచి పింక్‌బాల్ టెస్టు ప్రారంభం కానుంది. ఈ క్రమంలో రోహిత్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా వస్తాడని.. తాను మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేస్తానని వెల్లడించాడు.



“కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు. నేను మిడిల్ ఆర్డర్‌లో ఏదొక ప్లేస్‌లో ఆడతా. బ్యాటర్‌గా ఇది నాకు అంత ఈజీ కాదు. కానీ, జట్టుకు ఇదే బెస్ట్ ఆప్షన్. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా విజయం కోసం చేస్తాం. ఫలితం అనుకూలంగా రాబట్టేందుకు దేనికైనా సిద్ధమే. తొలి టెస్టులో యశస్వి - కేఎల్ అద్భుతంగా ఆడారు. ఆ సమయంలో నేను చిన్నారిని చేతుల్లో ఎత్తుకొని ఉన్నా. కేఎల్ రాహుల్ బ్యాటింగ్ చూశా. అతడి ఆటను చూడటం బాగుంది. అందుకే, బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయాల్సిన అవసరం లేదనిపించింది. భవిష్యత్తు గురించి ఇప్పుడే చెప్పలేం. పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయి.

కేఎల్ రాహుల్ విదేశీ గడ్డపై మెరుగైన ఆటతీరు ప్రదర్శిస్తాడు. ఇప్పుడు జట్టులో అతడు ఉండేందుకు పూర్తిగా అర్హుడు. తొలి టెస్టులో భారత్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. జైస్వాల్‌తోకలిసి ద్విశతక భాగస్వామ్యం నిర్మించాడు. పెర్త్ వంటి పిచ్‌పై నిలకడగా ఆడటం తేలికైన విషయం కాదు. ఇలాంటప్పుడు జట్టు కూర్పును మార్చాల్సిన అవసరం లేదనిపించింది. కెప్టెన్‌గా నేను ఏ నిర్ణయం తీసుకున్నా జట్టుకు ఉపయుక్తంగా ఉండాలి” అని రోహిత్ వెల్లడించాడు.

పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో (%ూఖూ జం ×చీణ%) భారత్ 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. ఓపెనర్‌గా వచ్చిన కేఎల్ తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప వ్యవధిలో వికెట్లు పడినా.. క్రీజ్‌లో పాతుకుపోయి మరీ 26 పరుగులు (74 బంతుల్లో) చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా 150 పరుగులకే ఆలౌటైన సంగతి తెలిసిందే. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ హాఫ్ సెంచరీ (77) చేయడంతోపాటు టీమ్ఇండియా భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.



# సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ.. టీ20ల్లో బరోడా రికార్డు స్కోరు

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో రికార్డుల పరంపర కొనసాగుతోంది. ఇటీవల ఉర్విల్ పటేల్ వరుసగా అత్యల్ప బంతుల్లో సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. తాజాగా బరోడా జట్టు టీ20ల్లోనే అత్యధిక పరుగులు చేసిన తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు అత్యధిక స్కోరు చేసిన జట్టుగా జింబాబ్వే పేరిట రికార్డు ఉండేది. ఈ ఏడాది అక్టోబర్‌లో గాంబియాపై 344/4 స్కోరు చేసింది. ఇప్పుడు ఆ రికార్డును అధిగమిస్తూ బరోడా ఐదు వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. ఇప్పటివరకు ప్రపంచ టీ20 క్రికెట్‌లో ఇదే టాప్ స్కోర్.

సిక్కింపై భారీ విజయం

సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బరోడా 349/5 స్కోరు చేసింది. బరోడా బ్యాటర్లు భాను పానియా (134నాటౌట్: 51 బంతుల్లో 5 ఫోర్లు, 15 సిక్స్‌లు), శివాలిక్ శర్మ (55:17 బంతుల్లో), అభిమన్యు సింగ్ (53: 17 బంతుల్లో) సోలాంకి (50: 16 బంతుల్లో), షష్వాత్ రావత్ (43: 16 బంతుల్లో) చెలరేగిపోయారు. బంతిని ఎడాపెడా బాదేసి పరుగులు రాబట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో సిక్కిం ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో సిక్కిం ఏడు వికెట్ల నష్టానికి 86 పరుగులే చేయగలిగింది. దీంతో 263 పరుగుల భారీ తేడాతో బరోడా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ ఆటగాడు హార్దిక్ పాండ్య ఆడలేదు. కెప్టెన్‌గా కృనాల్ పాండ్య వ్యవహరించాడు.

టీ20 క్రికెట్‌లో పరుగులపరంగా అత్యధిక వ్యత్యాసంతో గెలిచిన నాలుగో జట్టుగా బరోడా నిలిచింది. జింబాబ్వే 290 పరుగుల తేడాతో గాంబియాను ఓడించగా.. నేపాల్ (మంగోలియాపై 273 పరుగులు), నైజీరియా (ఐవరీ కోస్ట్‌పై 264 పరుగులు) ఈ ఘనతను సాధించాయి.

# కోహ్లి ఫిట్‌నెస్ సీక్రెట్ అదే.. వెల్లడించిన అనుష్క..

టీమ్ ఇండియాలో ఫిట్‌నెస్ ట్రెండ్ పాతుకుపోయేలా చేసిన ఘనత విరాట్ కోహ్లీదే ( కఠినమైన ట్రైనింగ్, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అతడు దీర్ఘకాలం క్రికెట్ ఆడే సామర్థ్యాన్ని ఇస్తున్నాయి. అంతేకాదు.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కోట్ల మంది యువతకు విరాట్ ఓ రోల్‌మోడల్. మూడు ఫార్మాట్లలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడుతున్నాడంటే దానికి ఫిట్‌నెస్ కారణమని అతడి సతీమణి, బాలీవుడ్ స్టార్ అనుష్క శర్మ ( వెల్లడించారు. విరాట్ తన అలవాట్లతో చుట్టుపక్కల వారిలో కూడా స్ఫూర్తి నింపుతాడని పేర్కొంది.



తాజాగా విరాట్ దేహదారుఢ్యంపై అనుష్క మాట్లాడుతున్న ఓ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. “నిజాయతీగా చెబుతున్నాను.. అతడు ఆరోగ్యం, ఫిట్‌నెస్ విషయంలో అత్యంత కఠినంగా ఉంటాడు. ప్రస్తుతం సినీపరిశ్రమలో కూడా ఇలానే చేస్తున్నారు. వేకువజామునే కచ్చితంగా నిద్ర లేస్తాడు. కార్డియో లేదా హిట్ ట్రైయినింగ్ చేస్తాడు. ఆ తర్వాత కొద్దిసేపు నాతో క్రికెట్ ఆడతాడు. అతడి డైట్ కూడా చాలా క్లీన్‌గా ఉంటుంది. జంక్‌ఫుడ్, చక్కెర పానీయాలు వాటిల్లో అస్సలు ఉండవు. అతడు బటర్ చికెన్ తిని 10 ఏళ్లు అవుతుందంటే మీరు నమ్ముతారా..?నిద్ర విషయంలో విరాట్ అసలు రాజీపడడు. తగినంత విశ్రాంతి ఉండేలా చూసుకొంటాడు. చురుగ్గా ఉండటానికి.. అత్యుత్తమ స్థాయిలో రాణించడానికి అది చాలా కీలకం. విశ్రాంతి అనేది పూర్తిగా మన చేతుల్లో ఉండే అంశమని విరాట్ తరచూ చెబుతుంటాడు.

# విశాల్ మెగామార్ట్ 8వేల కోట్ల ఐపీఓ.. 11 నుంచి ప్రారంభం




దిల్లీ: గురుగ్రామ్ ప్రధాన కార్యాలయంగా దేశవ్యాప్తంగా సూపర్‌మార్ట్‌లను నిర్వహిస్తున్న విశాల్ మెగామార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూకు రానుంది. మార్కెట్ నుంచి రూ.8 వేల కోట్లు సమీకరించేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓ ఉ యాంకర్ ఇన్వెస్టర్లకు డిసెంబర్ 10న బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. ధరల శ్రేణి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ఈ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సేల్ ( రూపంలో జరగనుంది. ప్రమోటర్ సంస్థ అయిన సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పీ.. ఇష్యూ ద్వారా తన వాటాలను విక్రయించనుంది. ప్రస్తుతం విశాల్ మెగామార్ట్‌లో ఆ సంస్థకు 96.55 శాతం వాటా ఉంది. తాజా షేర్లు జారీ చేయడం లేదు. అంటే మార్కెట్ నుంచి సమీకరించిన నిధులు మొత్తం వాటాదారులకే చేరనున్నాయి. పబ్లిక్ ఇష్యూ కోసం కాన్ఫిడెన్షియల్ మార్గంలో సెబీకి దరఖాస్తు చేసుకోగా.. సెప్టెంబర్ 25న గ్రీన్ సిగ్నల్ లభించింది.

హీరో విడా వీ2 వచ్చేసింది

మధ్య, దిగువ మధ్యతరగతి వినియోగదారులే లక్ష్యంగా విశాల్ మెగామార్ట్ వివిధ నగరాల్లో నెలకొల్పింది. 2024 జూన్ 30 నాటికి దేశవ్యాప్తంగా 626 స్టోర్లు ఉన్నాయి. మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారానూ విక్రయాలు జరుపుతోంది. తమ రిటైల్ స్టోర్లలో ఇన్‌-హౌస్‌తో పాటు థర్డ్ పార్టీ బ్రాండ్లనూ విక్రయిస్తోంది. దుస్తులు, జనరల్ ఉ త్పత్తులు, ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు ఈ స్టోర్లలో లభిస్తాయి. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్, జెఫ్రీస్ ఇండియా, జేపీ మోర్గాన్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా ఈ పబ్లిక్ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# టాప్-10 కార్లు: క్రెటా, పంచ్, బ్రెజా, బాలెనో.. నవంబర్ విన్నర్ ఎవరు?

దేశీయంగా కార్ల విక్రయాల్లో వృద్ధి నమోదవుతోంది. నవంబర్ నెలలో మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, టయోటా కంపెనీలు మెరుగైన విక్రయాలు నమోదు చేయగా.. హ్యుందాయ్ సేల్స్ కొంత తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా ఎస్‌యూవీలకు డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. దీంతో కొన్ని నెలలుగా ఈ సెగ్మెంట్ కార్లే టాప్ సెల్లర్లుగా నిలుస్తున్నాయి. నవంబర్‌లో మాత్రం మారుతీ సుజుకీకి చెందిన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనో వాటిని అధిగమించింది. అత్యధికంగా అమ్ముడైన కార్ల జాబితాలో తొలి స్థానంలో నిలిచింది.




మారుతీ సుజుకీ బాలెనో గతేడాది విక్రయాలతో పోలిస్తే 31 శాతం వృద్ధిని నమోదు చేసింది. నవంబర్ నెలలో మొత్తం 16,293 యూనిట్లు అమ్ముడయ్యాయి. గతేడాది ఈ సంఖ్య 12,961 యూనిట్లుగా ఉంది. బాలెనో తర్వాత హ్యుందాయ్ క్రెటా రెండో స్థానంలో నిలిచింది. ఇవి మొత్తం 15,452 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఆ తర్వాతి స్థానంలో టాటా పంచ్, టాటా నెక్సాన్ ఉన్నాయి. మారుతీ సుజుకీకి చెందిన ఎర్టిగా, బ్రెజా, ఫ్రాంక్స్, స్విఫ్ట్, వ్యాగన్‌ఆర్ ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మహీంద్రా స్కార్పియో పదో స్థానంలో ఉంది. టాప్-10 కార్లలో ఆరు ఎస్‌యూవీలు ఉండగా.. మూడు హ్యాచ్‌బ్యాక్‌లు, ఒక ఎంపీవీ ఉన్నాయి.

# 1,00,000 డాలర్లకు బిట్‌కాయిన్.



క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ ( విలువ నేడు ఏకంగా 1,00,000 (రూ.84 లక్షలకు పైగా) డాలర్లను దాటేసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడంతో కొన్నాళ్లుగా ఇది భారీగా ర్యాలీ చేస్తున్న విషయం తెలిసిందే. గత నాలుగు వారాల్లోనే దీని విలువ 45శాతం పెరిగిందంటే దీని దూకుడు అర్థం చేసుకోవచ్చు. క్రిప్టో కరెన్సీ విషయంలో నిబంధనలను నడలిస్తానని ట్రంప్ సంకేతాలు ఇచ్చిన కొన్ని గంటల్లోనే ఇది 1,00,000 డాలర్ల మార్కును దాటేసింది. ఒక దశలో అత్యధికంగా 1,00,512ను తాకింది.

మడ్‌రెక్స్ సీఈవో ఈ పరిణామాలపై స్పందిస్తూ..“బిట్‌కాయిన్ దూకుడు వెనక మస్క్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ సామర్థ్యం కట్టబెట్టడం వంటి కారణాలు ఉన్నాయి. దీంతోపాటు అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ కమిషన్(ఎస్ఈసీ) ఛైర్మన్‌గా పాల్ అట్కిన్‌కు ట్రంప్ బాధ్యతలు అప్పగించడం వంటివి కలిసొచ్చాయి. దీంతో క్రిప్టో అనుకూల పాలసీలు వస్తాయన్న అంచనాలు బలపడ్డాయి. భవిష్యత్తులో బిట్‌కాయిన్ 1,20,000 డాలర్లకు కూడా చేరే అవకాశం ఉంది” అని పేర్కొన్నారు.

గతంలో పాల్ అట్కిన్ గతంలో జార్జ్ డబ్ల్యూ బుష్ హయాంలో కూడా ఎస్ఈసీ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత పదవిని వీడాక అమెరికాలో మార్కెట్ నియంత్రణ చాలా తీవ్రంగా ఉందని న్యాయపోరాటం చేశారు. తాజాగా మళ్లీ ఆయనకే ట్రంప్ ఎస్ఈసీ పగ్గాలు అప్పజెప్పడం విశేషం. అమెరికా ఎన్నికల రోజున బిట్‌కాయిన్ విలువ 69,374 డాలర్లుగా ఉంది. రెండేళ్ల క్రితం 17,000 డాలర్ల దిగువకు జారిపోయిన ఈ క్రిప్టో కరెన్సీ ఇప్పుడు లక్ష డాలర్లను దాటేయడం విశేషం.

# దలాల్ స్ట్రీట్‌లో బుల్ రన్.. మళ్లీ 24,700 ఎగువకు నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. గురువారం కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ మదుపర్ల కొనుగోళ్లు లాభాలకు కారణమయ్యాయి. ఆరంభంలో సూచీలు కాస్త నష్టాల్లోకి ట్రేడయినా.. తర్వాత బలంగా పుంజుకొన్నాయి. ముఖ్యంగా ఐటీ షేర్లు రాణించాయి. ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సెన్సెక్స్ దాదాపు 1500 పాయింట్ల మేర లాభాల్లోకి వెళ్లగా.. నిఫ్టీ 24,700 ఎగువన ముగిసింది.




సెన్సెక్స్ ఉదయం 81,182.74 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,956.33) లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత కాసేపు నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,467.37 వద్ద కనిష్ఠాన్ని తాకింది. తర్వాత మళ్లీ పుంజుకొని దాదాపు 1300 పాయింట్లు మేర లాభపడి 82,317.74 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. చివరికి 809.53 పాయింట్ల లాభంతో 81,765.86 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 240.95 పాయింట్లు లాభంతో 24,708.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.72గా ఉ ంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్, ఏషియన్ పెయింట్స్, ఎన్టీపీసీ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా టీసీఎస్, ఇన్ఫోసిస్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.51 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2671 డాలర్ల వద్ద కొనసాగుతోంది.


కారణాలు ఇవే..

నిన్నటి అమెరికా మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. దీంతో ఆసియా సహా మన మార్కెట్లూ రాణించాయి. ఆసియాలో టోక్యో, షాంఘై మార్కెట్లు రాణించగా.. సియోల్, హాంకాంగ్ మార్కెట్లు నష్టాలు చవిచూశాయి. యూరప్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి.

నవంబర్ నెలలో అమ్మకాలతో హడలెత్తించిన విదేశీ మదుపర్లు.. మన మార్కెట్‌లో మెల్లగా కొనుగోళ్లకు దిగుతుండడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. బుధవారం రూ.1797 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# భారత్‌లో రూ.6 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న వన్‌ప్లస్



ప్రముఖ చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ వన్‌ప్లస్..భారత్‌లో తన వ్యాపారంలో వచ్చే మూడేళ్లలో రూ.6 వేల కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నట్లు ఈ రోజు(గురువారం) తెలిపింది. భారత్‌లో ఉ త్పత్తి ఆవిష్కరణలను, సేవలను మెరుగుపర్చడానికి వచ్చే మూడేళ్ల పాటు ఏటా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని కంపెనీ యోచిస్తోంది. భారత్‌లో బ్రాండ్‌కు సంబంధించిన భవిష్యత్తు పెట్టుబడి కోసం వ్యూహాత్మకంగా ‘ప్రాజెక్ట్ స్టార్‌లైట్’ పేరుతో ఈ పెట్టుబడి ప్రణాళిక ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రాజెక్ట్ స్టార్‌లైట్ పెట్టుబడి మూడు కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. మన్నికైన పరికారాలను తయారు చేయడం, మెరుగైన కస్టమర్ సేవలను అందించడం, నిర్దిష్ట ఫీచర్స్‌ను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని కంపెనీ భావిస్తున్నట్లు వన్‌ప్లస్ ఇండియా సీఈఓ రాబిన్ లియు తెలిపారు.


# హీరో విడా వీ2 వచ్చేసింది

దిల్లీ: అగ్రగామి ద్విచక్రవాహన సంస్థ హీరో మోటోకార్ప్, సరికొత్త విద్యుత్ స్కూటర్ ‘విడా వీ2’ను విపణిలోకి విడుదల చేసింది. ఈ స్కూటర్ మూడు వేరియంట్లలో లభించనుంది. దీని ప్రారంభ ధర రూ.96,000గా ఉండగా, హైఎండ్ మోడల్ ధర రూ.1,35,000 (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించారు. రిమూవబుల్ బ్యాటరీ సదుపాయం కలిగిన విడా వీ2 స్కూటర్ గరిష్ఠ వేగం గంటకు 90 కిలోమీటర్లు. ఒకసారి ఛార్జింగ్‌తో ఈ స్కూటర్‌పై 165 కి.మీ. వరకు ప్రయాణించొచ్చని కంపెనీ తెలిపింది. కీలెస్ ఎంట్రీ, క్రూయిజ్ కంట్రోల్, కస్టమ్ రైడింగ్ మోడ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ధర, బ్యాటరీ సామర్థ్యం పరంగా.. టీవీఎస్ ఐక్యూబ్ 2.2, బజాజ్ చేతక్ 2903 మోడళ్లతో హీరో విడా వీ2 పోటీపడే అవకాశం ఉంది. కంపెనీ విద్యుత్ వాహన ప్రయాణంలో విడా వీ2 కీలకమైన మైలురాయి అని హీరో మోటోకార్ప్ సీఈఓ నిరంజన్ గుప్తా తెలిపారు.



# కాళ్లకు రక్తం కొరత

నడుస్తున్నప్పుడు కాళ్లల్లో.. ముఖ్యంగా పిక్కల్లో ఒక మాదిరి నుంచి తీవ్రమైన నొప్పి. నడక ఆపేస్తే వెంటనే తగ్గిపోతుంది. మళ్లీ నడక మొదలెట్టగానే తిరిగి నొప్పి ఆరంభమవుతుంటుంది. కొన్నిసార్లు పాదం వేళ్లు రంగు మారి, నల్లగా అవ్వచ్చు. కాళ్ల వాపూ తలెత్తొచ్చు. పాదాల మీద పుండ్లూ పడుతుంటాయి. మలాములు, క్రీములు ఎన్ని రాసినా ఒక పట్టాన మానవు. నెలలు, ఏళ్ల కొద్దీ వేధిస్తూ వస్తుంటాయి. ఏమైందో తెలియక, చిట్కాలను, నాటు వైద్యాలను ఆశ్రయించేవారు ఎందరో. ఫలితం కనిపించక డాక్టర్లనూ మారుస్తుంటారు. ఇంతకీ ఈ సమస్యలకు కారణమేంటో తెలుసా? కాళ్లకు రక్త సరఫరా తగ్గటం. మనదేశంలో.. ముఖ్యంగా మధ్యవయసువారిలో తరచూ కనిపించే సమస్యే ఇది. కాబట్టి దీనిపై అవగాహన కలిగుండటం అవసరం.



మన శరీరం సజావుగా పనిచేయటానికి అన్ని అవయవాలకూ రక్తం సరిగా సరఫరా కావటం చాలా ముఖ్యం. రక్తనాళ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే ఇది సాధ్యం. ఒకవేళ పూడికలతో రక్తనాళాల లోపలి మార్గం కుంచించుకున్నా, పూర్తిగా మూసుకున్నా చిక్కులు తప్పవు. కాలి రక్తనాళాల్లో ఇలాంటివి తలెత్తితే రకరకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇందుకు పొగ తాగటం, మధుమేహం దగ్గరి నుంచి పాత పుండ్ల వరకూ రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి.

మధుమేహంతో మధుమేహం గలవారికి నాడులు, రక్తనాళాలు దెబ్బతినే ముప్పు ఎక్కువ. దీంతో పాదాలు తిమ్మిరెక్కినట్టు, సూదుల మీద నడుస్తున్నట్టు అనిపిస్తుంటుంది. వీటితో పాటు కొత్తగా నడుస్తున్నప్పుడు కాళ్లలో నొప్పి కూడా వస్తున్నట్టయితే రక్త సరఫరా గణనీయంగా తగ్గిపోయిందని అనుమానించాలి. మధుమేహం గల వారిలో రక్తనాళాల గోడల్లో నిరంతరం క్యాల్షియం, కొలెస్ట్రాల్ పోగుపడుతూ వస్తుంటుంది. ఇవి పూడికలుగా ఏర్పడటం వల్ల కాళ్లకు రక్త సరఫరా తగ్గుతుంది. కొన్నిసార్లు రక్తనాళం పూర్తిగా మూసుకుపోవచ్చు కూడా. ఇది తీవ్రమైన నొప్పికి దారితీస్తుంది.

కాళ్లు ఉబ్బినా సంకేతమే

సిరల ద్వారా చెడు రక్తం.. అంటే ఆక్సిజన్ మోతాదులు చాలా తక్కువగా ఉండే రక్తం గుండెకు చేరుకుంటుంది. అక్కడి నుంచి ఊపిరితిత్తులకు వెళ్లి, ఆక్సిజన్‌ను నింపుకొని తిరిగి గుండెకు వస్తుంది. ఇది ధమనుల ద్వారా అన్ని కణాలకు, అవయవాలకు సరఫరా అవుతుంది. ఇదో నిరంతర ప్రక్రియ. ఒకవేళ కాలి సిరల్లో అడ్డకుంలు ఏర్పడినా, కుంచించుకుపోయినా చెడు రక్తం పైకి చేరటం తగ్గుతుంది. దీంతో క్రమంగా ఉబ్బటం మొదలవుతుంది. తగిన చికిత్స తీసుకోకపోతే కాళ్లలో, పాదాల్లో నల్లటి మచ్చలు ఏర్పడతాయి. ఈ దశలో రక్త ప్రసరణను సరి చేయకపోతే పుండ్లకు దారితీస్తుంది.

నడుంనొప్పి వస్తోందా?

పొగ తాగేవారిలో, పొగాకు నమిలేవారిలో, మధుమేహం గలవారిలో కొందరు నడుస్తున్నప్పుడు వెన్నులో లేదా తొడలో నొప్పి పుడుతోందని చెబుతుంటారు. వీరిలో చాలా మందిలో కడుపు వద్ద బృహద్ధమని కుంచించు కోవటం లేదా మూసుకోవటం చూస్తుంటాం. ఈ ప్రధాన రక్తనాళం కుంచించుకున్నా, పూర్తిగా మూసుకున్నా వీపు కండరాలకు రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో నడుం నొప్పి తలెత్తుతుంది. వీపు కండరాలకు రక్త సరఫరా తగ్గితే పాదాలకూ తగ్గుతుందని గుర్తించటం ముఖ్యం. ఇలాంటి పరిస్థితుల్లో నడుస్తున్నప్పుడు నడుం నొప్పితో పాటు పాదాల్లోనూ నొప్పి పుడుతుంది. ఫలితంగా పనులు, ఉద్యోగాలు చేయటం కష్టమవుతుంది.

రక్తనాళ గోడల వాపుతోనూ..

కొందరికి రక్తనాళాల గోడల్లో వాపు తలెత్తొచ్చు. దీంతో లోపలి మార్గం సన్నబడుతుంది. ఫలితంగా రక్త ప్రసరణ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. దీన్నే వ్యాస్కులైటిస్ అంటారు. రక్త ప్రసరణ మెరుగవ్వటానికి సమయానికి తగు చర్యలు తీసుకోకపోతే పాదం వేళ్ల చర్మం రంగు మారుతుంది. చివరికి నల్లగా అవుతుంది. ఎందుకంటే రక్త సరఫరా కాకపోవటం వల్ల వేళ్లు కుళ్లిపోతాయి (గ్యాంగ్రీన్). ఇది ఆడవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీనికి సాధారణంగా మన రోగనిరోధక శక్తి పొరపాటున మన మీదే దాడి చేయటం వల్ల తలెత్తే స్క్లీరోడెర్మా జబ్బు కారణమవుతుంటుంది.

తీవ్రమైన కొద్దీ ఇబ్బందీ..

నడుస్తున్నప్పుడు పాదాలు జలదరించినట్టు అనిపిస్తోందా? సిగరెట్లు, బీడీలు కాల్చే అలవాటు కూడా ఉందా? లేదూ గుట్కా, జర్దా వంటివి నములుతుంటారా? అయితే పాదాలకు రక్త సరఫరా తగ్గటం మొదలైందనే అర్థం. నడుస్తున్నప్పుడు పిక్కల్లో నొప్పి వస్తోందంటే కాళ్లకు గణనీయంగా రక్త ప్రసరణ తగ్గిందనే అనుకోవాలి. కూర్చున్నప్పుడు లేదా పడుకున్నప్పుడు పాదాలు నొప్పి పుడుతున్నాయంటే సమస్య ప్రమాదకర స్థితికి చేరినట్టే. పాదాలకు 90% వరకూ రక్త ప్రసరణ తగ్గిందనే భావించాల్సి ఉంటుంది. పరిస్థితి అలాగే కొనసాగితే వేళ్లు, పాదాలకు రక్త సరఫరా నిలిచిపోయి, ఆ భాగాలు కుళ్లిపోయే (గ్యాంగ్రీన్) ప్రమాదముంది. దీనికి సరైన చికిత్స తీసుకోకపోతే ఆయా భాగాలను తొలగించాల్సి వస్తుంది కూడా.

పాత పుండూ

రోడ్డు ప్రమాదాల్లో కాళ్లు, పాదాలు విరగటం తరచూ చూస్తుంటాం. చికిత్స తీసుకున్నాక ఎముకలు బాగానే అతుక్కుంటాయి. కానీ ఎముకలకు పక్కనుండే రక్తనాళం అతుక్కునే క్రమంలో లోపలి మార్గం సన్నబడొచ్చు. కొన్నిసార్లు పూర్తిగానూ మూసుకోవచ్చు. దీంతో రక్తనాళంలో రక్త ప్రసరణ తగ్గిపోయి నొప్పి, జలదరించటం వంటి లక్షణాలు తలెత్తొచ్చు. రక్త సరఫరా పూర్తిగా నిలిచిపోతే వేళ్లు లేదా పాదం నల్లబడే ప్రమాదముంది. చర్మం నల్లబడిందంటే గ్యాంగ్రీన్‌కు సంకేతమనే భావించాల్సి ఉంటుంది.

ఎలా గుర్తిస్తారు?

కాళ్లకు రక్త సరఫరాను తెలుసుకోవటానికి డాప్లర్ పరీక్ష కీలకం. ఇందులో రెండు రకాలున్నాయి. 1. ఆర్టీరియల్ డాప్లర్ పరీక్ష. ఇది కాళ్లకు మంచి రక్తాన్ని సరఫరా చేసే ధమనులను పరిశీలిస్తుంది. 2. వీనస్ డాప్లర్ పరీక్ష. ఇది కాళ్ల నుంచి చెడు రక్తాన్ని పైకి చేరవేసే సిరల్లో రక్త సరఫరా తీరును తెలియజేస్తుంది. వీటితో రక్త సరఫరా తగ్గిందా? పూడికలు ఏర్పడ్డాయా? అనేవి తెలుస్తాయి. ఒకవేళ డాప్లర్ పరీక్షలో రక్తనాళం పూర్తిగా మూసుకున్నట్టు తేలితే కాళ్లకు సీటీ యాంజియోగ్రఫీ చేయాల్సి ఉంటుంది. ఇందులో పూడిక తీవ్రతతో పాటు రక్తనాళంలో ఎంత రక్తం సరఫరా అవుతుందో కూడా బయటపడుతుంది. అలాగే గుండె పనితీరును తెలుసుకోవటానికి, గుండె గదిలో రక్తం గడ్డలు లేవని తేల్చుకోవటానికి ఈసీజీ పరీక్ష కూడా చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే గుండె గదుల్లోని రక్తం గడ్డలు కాళ్లలోకి చేరుకునే ప్రమాదముంది.

చికిత్స ఏంటి?

కాలి రక్తనాళాలు సంకోచించినా, పూర్తిగా మూసుకున్నా వెంటనే వ్యాస్కులర్ సర్జన్‌ను సంప్రదించాలి. సమస్య తీవ్రతను బట్టి చికిత్సను నిర్ణయిస్తారు. రక్తాన్ని పలుచగా, రక్తనాళాలు విప్పారేలా చేసే మందులు.. కొలెస్ట్రాల్‌ను తగ్గించే మందులు, నొప్పి మందులు మేలు చేస్తాయి. వీటితో ఫలితం కనిపించకపోతే సర్జరీ అవసరమవుతుంది. రక్తనాళంలో కొద్దిభాగంలోనే పూడికలుంటే స్టెంటు వేయటం ద్వారా పాదాలకు తిరిగి సరఫరా పుంజుకుంటుంది. ఒకవేళ పూడిక పొడవుగా ఉంటే బైపాస్ సర్జరీ అవసరమవుతుంది. ఇందులో వేరే చోటు నుంచి రక్తనాళాన్ని తెచ్చి, పూడికకు అటూ ఇటూ అతికిస్తారు. దీంతో రక్త సరఫరా మెరుగవుతుంది. అయితే వయసు, సమస్య తీవ్రత, అప్పటికే ఉన్న ఇతరత్రా జబ్బులను పరిగణనలోకి తీసుకొని చికిత్సను నిర్ణయిస్తారని గుర్తించాలి. ఆసుపత్రికి వెళ్లే ముందే అక్కడ ఎల్లవేళలా వ్యాస్కులర్ సర్జన్ అందుబాటులో ఉన్నారో, లేదో చూసుకోవాలి. డాప్లర్, సీటీ పెరిఫెరల్, ఎంఆర్ యాంజియోగ్రఫీ పరీక్షలు అందుబాటులో ఉన్నవే ఎంచుకోవాలి. అన్నింటికన్నా ముఖ్యంగా స్టెంట్ వేయటానికి డీఎస్ఏ (డిజిటల్ సబ్‌ట్రాక్షన్ యాంజియోగ్రఫీ) ల్యాబ్.. సర్జరీకి అవసరమైన సాధనాలు, యంత్రాలు గల అధునాతన ఆపరేషన్ గది ఉందో లేదో చూసుకోవాలి.

# ఆఫీస్ పనే హాయి

కొవిడ్-19 అనంతరం ఇంటి నుంచి పనిచేసే విధానం ప్రాచుర్యం పొందింది. అయితే మానసిక ఆరోగ్యం విషయంలో ఆఫీస్‌కు వెళ్లి పనిచేయటమే మంచి మార్కులు కొట్టేస్తోంది. వ్యక్తిగత, ఆఫీసు వ్యవహారాల మధ్య సమతుల్యతకు.. ఒత్తిడి తగ్గటానికి ఇంటి నుంచి పని విధానం ఉపయోగపడుతుందని చాలామంది భావిస్తుంటారు. కానీ అమెరికాకు చెందిన సేపియన్స్ ల్యాబ్స్ నిర్వహించిన తాజా అధ్యయనంలో దీనికి విరుద్ధంగా ఫలితాలు వెలువడ్డాయి. ఆఫీసులో తోటి ఉద్యోగుల మధ్య మంచి సంబంధాలు ఏర్పరచుకోవటం, చేస్తున్న పని మీద గర్వపడటం కూడా మానసిక ఆరోగ్యానికి ముఖ్యమని



బయటపడింది. మొత్తం 65 దేశాలకు చెందిన 54,831 మంది ఉద్యోగుల నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఈ విషయాన్ని గుర్తించారు. మనదేశంలో ఆఫీసుల్లో అధిక పని భారం, మానసిక ఒత్తిడి, విష సంస్కృతి చర్చనీయాంశంగా మారిన తరుణంలో తాజా అధ్యయన ఫలితాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మానసిక ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఉద్యోగం చేస్తున్నారనేది కాదు.. సహోద్యోగులతో సంబంధాలు, గర్వభావన, పని ఉద్దేశం ప్రముఖ స్థానంలో నిలుస్తున్నాయని అధ్యయనం పేర్కొంటోంది. సహోద్యోగులతో సత్సంబంధాలు లేకపోవటం, చేస్తున్న పని పట్ల అంత గర్వభావన లేకపోవటం మూలంగా తీవ్రమైన వేదన, నిరాశ, నిరుత్సాహం, తాము దేనికీ పనికిరామని అనుకోవటం వంటి భావనలకు దారితీస్తున్నాయని వివరిస్తోంది. సహోద్యోగులతో మంచి సంబంధాలు లేకపోవటానికీ మానసిక వేదనకు మధ్య సంబంధం మనదేశంలో మరింత బలంగా ఉంటున్నట్టూ వెల్లడైంది. ప్రపంచ వ్యాప్తంగా ఒంటరి పనిచేయటం కన్నా బృందంతో కలిసి పనిచేస్తేనే మానసిక ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుండటం విశేషం.

# వారానికో ఇన్సులిన్ ఇంజెక్షన్

మధుమేహం గలవారిలో కొందరికి ఇన్సులిన్ ఇంజెక్షన్లు అవసరమవుతుంటాయి. వీటిని రోజూ కాకుండా వారానికోసారి తీసుకునే వీలుంటే? చాలా బాగుంటుంది కదా. ఇలా వారానికోసారి తీసుకునే ఎఫ్సిటోరా అనే కొత్తరకం ఇన్సులిన్ ఇంజెక్షన్ కూడా రోజూ తీసుకునే డెగ్లూడెక్ ఇన్సులిన్ ఇంజెక్షన్ మాదిరిగానే సురక్షితం, సమర్థమని మూడు ప్రయోగ పరీక్షల ఫలితాలు సూచిస్తున్నాయి. ఒక ప్రయోగపరీక్షలో టైప్2 మధుమేహం గలవారిలో ఎఫ్సిటోరా సురక్షత, సామర్థ్యాన్ని డెగ్లూడెక్‌తో పోల్చి చూశారు. మొత్తం



928 మందిని ఎంచుకొని 52 వారాల పాటు పరిశీలించారు. 3 నెలల గ్లూకోజు సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ మోతాదులు డెగ్లూడెక్‌తో 8.24% నుంచి 7.05 శాతానికి తగ్గగా.. ఎఫ్సిటోరాతో 8.21% నుంచి 6.97 శాతానికి తగ్గాయి. డెగ్లూడెక్ తీసుకున్నవారిలో ఆరు సార్లు గ్లూకోజు మోతాదు మరీ తక్కువకు పడిపోగా (హైపోగ్లైసీమియా), ఎఫ్సిటోరాతో అలాంటి సంఘటనలేవీ కనిపించలేదు. రోజూ ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకోవటంలో చాలామంది ఇబ్బందులు పడుతుంటారు. కొన్నిసార్లు మరచిపోతుంటారు కూడా. ఇలాంటివారికి ఎఫ్సిటోరా మంచి ప్రత్యామ్నాయం కాగలదని, క్రమం తప్పకుండా ఇన్సులిన్ తీసుకోవటానికి తోడ్పడగలదని భావిస్తున్నారు. మరో ప్రయోగ పరీక్షలో టైప్ 1 మధుమేహం గలవారి మీద ఈ రెండు ఇంజెక్షన్ల ప్రభావాలను విశ్లేషించారు. ఇవి రెండూ హెచ్‌బీఏ1సీని ఒకేలా తగ్గిస్తున్నప్పటికీ.. డెగ్లూడెక్‌తో పోలిస్తే ఎఫ్సిటోరాతో ఎక్కువసార్లు హైపోగ్లైసీమియా తలెత్తినట్టు తేలింది. ఈ పరిస్థితిని తగ్గించటానికి పరిశోధకులు ప్రయత్నిస్తున్నారు. ఇది సఫలమైతే టైప్1 మధుమేహులకూ వారానికోసారి తీసుకునే ఇన్సులిన్ ఇంజెక్షన్ అందుబాటులోకి రాగలదు.

# తీవ్ర పార్కిన్సన్స్‌కు కొత్త చికిత్స



బాగా ముదిరిన పార్కిన్సన్స్ జబ్బుకు కొత్త చికిత్స అందుబాటులోకి వచ్చింది. సంప్రదాయ మందులు, శస్త్రచికిత్సతో ఫలితం కనిపించనివారి కోసం రూపొందించిన దీనికి అమెరికా ఎఫ్‌డీఏ తాజాగా అనుమతించింది. పంపు మాదిరిగా ఉండే ఇది చర్మం కింది నుంచి నిరంతరం మందులను ఒంట్లోకి చేరవేస్తుంది. పార్కిన్సన్స్ ముదురుతున్నకొద్దీ మాత్రలు అంత సమర్థంగా పనిచేయవు. ఇలాంటివారికిది ఒక ప్రత్యామ్నాయం కాగలదని భావిస్తున్నారు. మెదడులో విడుదలయ్యే డొపమిన్ రసాయనం కదలికలు, జ్ఞాపకశక్తి, మూడ్ వంటి వాటిని నియంత్రించటానికి తోడ్పడుతుంది. ఇది తగినంతగా విడుదల కాకపోవటమే పార్కిన్సన్స్‌కు మూలం. ఇందులో తల, చేతుల వంటి భాగాలు వణకటం.. కదలికలు నెమ్మదించటం, కండరాల బిగువు, శరీరం తూలటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. ఇవి రోజులో వస్తూ పోతుంటాయి. అంటే కొంతసేపు అదుపులో ఉండొచ్చు, కొన్నిసార్లు మళ్లీ తిరిగి రావొచ్చు. పార్కిన్సన్స్ జబ్బు క్రమంగా ముదురుతూ వస్తుంటుంది. మరీ ముదిరితే లక్షణాలను నియంత్రించటం చాలా కష్టమవుతుంది. రోజువారీ పనులూ చేసుకోలేరు. ఇలాంటివారికి రెండు మందులతో కూడిన కొత్త చికిత్స బాగా ఉపయోగపడుతుంది. మెదడులో డొపమిన్ పెరగటానికి తోడ్పడే ఇది 24 గంటల వరకు లక్షణాలను అదుపులో ఉంచుతుంది. రోజంతా మాత్రలు మింగాల్సిన పనుండదు. సర్జరీ అవసరం లేకుండా రోజంతా లక్షణాలను అదుపులో ఉంచుకోవచ్చు.

# పిల్లల్లో హ్రస్వదృష్టి సునామీ

ప్రపంచవ్యాప్తంగా చిన్న పిల్లల్లో, యుక్తవయసువారిలో హ్రస్వదృష్టి (మయోపియా) సునామీలా విరుచుకుపడుతోంది. వీరిలో ప్రతి ముగ్గురిలో ఒకరు ఈ దృష్టి దోషం గలవారేనని, 2050 కల్లా వీరి సంఖ్య 74 కోట్లకు చేరుకోవచ్చని తాజా అధ్యయనం పేర్కొంటోంది. హ్రస్వదృష్టి గలవారికి దూరంగా ఉన్నవి స్పష్టంగా కనిపించవు. ఇది సాధారణంగా చిన్న వయసులోనే మొదలవుతుంది. వయసు పెరుగుతున్నకొద్దీ ఎక్కువవుతుంది. దీని తీవ్రతను గుర్తించటానికి చైనాలోని సున్ యట్-సెన్ యూనివర్సిటీ పరిశోధకులు 2023, జూన్ వరకు ప్రచురితమైన 276 అధ్యయనాలను పరిశీలించారు. వీటిల్లో పాల్గొన్న 5-19 ఏళ్లకు చెందిన 54 లక్షల మందిని పరిశీలించి, హ్రస్వదృష్టి గల 19 లక్షల మంది వివరాలను విశ్లేషించారు. 1990-2000 సంవత్సరాల మధ్యలో 24 శాతంగా ఉన్న హ్రస్వదృష్టి 2001-10కి వచ్చేసరికి 25 శాతానికి పెరిగింది. అదే 2011-19 మధ్యలో 30 శాతానికి, 2020-23లో 36 శాతానికి ఎగబాకింది. ఈ సమస్య 1990-2023 మధ్యకాలంలో మూడు రెట్ల కన్నా ఎక్కువగా పెరిగింది. సంపన్న దేశాలతో పోలిస్తే అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ఇది గణనీయంగా ఎక్కువ కావటం గమనార్హం. బాలికలు, తూర్పు ఆసియా వాసులు, పట్టణ ప్రాంతాల్లో నివసించేవారిలో ఇంకాస్త అధికంగా ఉంటోంది కూడా. మొత్తమ్మీద సుమారు మూడింట ఒక వంతు మంది పిల్లలు హ్రస్వదృష్టితో బాధపడుతున్నారని పరిశోధకులు చెబుతున్నారు. బాలుర కన్నా ముందుగా యుక్తవయసుకు చేరుకోవటం, ఆరుబయట ఎక్కువసేపు గడపకపోవటం వంటివి బాలికల్లో హ్రస్వదృష్టి పెరగటానికి దోహదం చేస్తుండొచ్చని భావిస్తున్నారు. దీన్ని తగ్గించటానికి పిల్లలను మరింత శారీరక శ్రమ చేసేలా ప్రోత్సహించాలని.. మొబైల్‌ఫోన్లు, ట్యాబ్‌ల వంటివి చూసే సమయాన్ని తగ్గించాలని సూచిస్తున్నారు.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy